

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-5-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 111 పేజీలు: 10+4 వెల: 6.50



ఒడిశాలో రానున్న బిజెపి సర్కార్: ప్రధాని మోడీ 5లో

అలిపిరి నడకదారిలో మళ్లీ జంట చిరుతలు 7లో


# సన్న వడ్లకే బోనస్

## వచ్చే సీజన్ నుంచి రూ. 500 ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం

సాఫీగా కొనుగోళ్లు జరిపే బాధ్యత కలెక్టర్లదే

నేటి నుంచి కొనుగోలు కేంద్రాల పరిశీలన

కాళేశ్వరంలో మరమ్మతులకు కేబినెట్ ఓకే

జియో ఫిజికల్, టెక్నికల్ పరీక్షల తర్వాతే

నకిలీ విత్తనాల విక్రయదారులపై కఠిన చర్యలు.. కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి



సోమవారం హైదరాబాద్‌లో కేబినెట్ నిర్ణయాలు వెల్లడిస్తున్న మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే20:** అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే సీజన్ నుంచి సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ భేటీలో సుమారు 4 గంటల పాటు పలు అంశాలపై మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా >>7

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలకు సోనియాగాంధీకి ఆహ్వానం

ఆ రోజు తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

ఆదర్శ పాఠశాల ఆధునీకరణకు రూ.600 కోట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే20:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఎఐసిసి అధినేత్రి సోనియా గాంధీని తెలంగాణకు పిలవాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. మరోవైపు విద్యకు పీట వేయాలని తెలంగాణ కేబినెట్ >>2



లక్నోలో ఓటు వేసిన రక్షణమంత్రి రాజ్‌నాథ్, ముంబయిలో ఓటు వేసిన అమితాబ్ దంపతులు

## ఐదో విడతలో 57.47% పోలింగ్

ఓటు వేసిన స్మృతి ఇరానీ, రాజ్‌నాథ్, రాహుల్, చిరాగ్ పాశ్వాన్, అమితాబ్, ధర్మేంద్ర తదితర ప్రముఖులు

**న్యూఢిల్లీ, మే 20:** సార్వత్రిక ఎన్నికల్లో ఐదోవిడతగా జరిగిన 49 నియోజకవర్గాల్లో సాయంత్రం పోలింగ్‌ముగిసే సమయానికి 57.47శాతం ఓటింగ్‌నమోదయిందని ఎన్నికల సంఘంప్రకటించింది. ఆరు రాష్ట్రాలు,రెండు కేంద్రపాలితప్రాంతాలపరిధిలోని 49 నియోజకవర్గాల్లో సగటు పోలింగ్ తక్కువగానేఉంది. పశ్చిమబెంగాల్‌లోమాత్రం అత్యధికంగా 73శాతంపోలింగ్ నమోదయింది. జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా నియోజకవర్గంలో 59శాతం నమోదయింది. గతంలో ఎప్పుడూ కూడా ఇంతభారీ పోలింగ్‌నమోదుకాలేదని జెకె సిఇఒ పికెపోల్ >>2

## ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడుగా మహ్మద్ మొఖ్బర్



ప్రమాదంలో అధ్యక్షుడితో పాటు మరణించిన మంత్రి, అధికారులు

**టెహ్రాన్, మే 20:** ఇరాన్ తాత్కాలికఅ ధ్యక్షుడుగా మహ్మద్‌మొఖ్బర్ నియమితులయ్యారు. సుప్రీం లీడర్ అయతొల్లా ఆలీ ఖొమైనా మొఖ్బర్ నియామకానికి ఆమోదముద్రవేసారు. అధ్యక్షుడిగా ఉన్న ఇబ్రహీం రైసీ తాజాగా హెలికాప్టర్‌ప్రమాదంలోమృతిచెందిన సంగతి తెలిసిందే. దీనితో మొదటి ఉపాధనయక్షుడు మొఖ్బర్‌ను తాత్కాలిక దేశ అధ్యక్షుడుగా నియమించారు. రైసీ సంతాప సందేశంలో ఆలీఖొమైనీ ఈ సందేశం వెల్లడించారు. అలాగే దేశంలో ఐదురోజులు సంతాపదినాలు ప్రకటించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ రాజ్యాంగం ప్రకారం ఇరాన్ అధ్యక్షుడు అకస్మాత్తుగా మరణిస్తే ఫస్ట్ వైస్‌ప్రెసిడెంట్ ఆపదవినిచేపడతారు. దీనికి దేశ సుప్రీం లీడర్ ఖొమైనీ ఆమోదముద్ర అవసరం. అనంతరం మొదటి వైస్‌ప్రెసిడెంట్ పార్లమెంటు స్పీకర్ న్యాయవిభాగాధిపతితో కూడిన ఓ కౌన్సిల్‌ను ఏర్పాటుచేస్తారు. ఈ క్రమంలోనే 50 రోజుల్లోపు కొత్త అధ్యక్షుడికోసం ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. 1955లో ఇరాన్‌లోని డెజ్‌ఫుల్‌లోజనిక్మంచిన మొఖ్బర్ ప్రస్తుతం దేశ ఫస్ట్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఉన్నారు. 1980ల్లో ఇరాన్ ఇరాక్ యుద్ధసమయంలో ఐఆర్‌జీసీ మెడికల్‌కోర్‌లో అధికారిగా ఉన్నారు. ఖుజెస్థాన్‌ప్రావిన్స్ డిప్యూటీ గవర్నర్‌గా పనిచేసారు. టెలికమ్యూనికేషన్స్, బ్యాంకింగ్‌రంగాల్లో అనుభవం ఉంది. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర సమయంలో మాస్కోకు డ్రోన్లు,క్షిపణుల సరఫరాఒప్పందం ఖరారు చేయడంలో కీలకంగావ్యవహరించారు. అణు, బాలిస్టిక్ >>2

# విత్తనంపై అక్రమ పెత్తనం

## లక్కీ డ్రా పేరుతో సీడ్ చీటింగ్

మంచి విత్తుల్లో నాసిరకం మిక్సింగ్

హైబ్రిడ్ పేరుతో సాధారణ రకాలు

రైతులను ముంచుతున్న విత్తన సంస్థలు



**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** మరో పది రోజుల్లో ఖరీఫ్ సీజను ప్రారంభమవుతున్న నేపథ్యంలో తెలంగాణలో కొన్ని విత్తన సంస్థలు రైతులను నిలువునా ముంచేస్తున్నాయి. అమాయకులైన రైతులకు ఎరవేసి నకిలీ, నాసి రకం విత్తనాలు అంటగడుతున్నాయి. ఏజెన్సీలే లక్ష్యంగా విత్తన కంపెనీలు మోసాలకు తెగిస్తున్నాయి. అమాయక రైతులను లక్కీ డ్రాల పేరుతో కొన్ని సంస్థలకు చెందిన ప్రతినిధులు వంచనకు గురి చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బుకింగ్ చేయడంతోపాటు, బహుమతులు అంటూ బురిడీ కొట్టిస్తున్నారు. అందమైన బ్రోచర్లు, ఆకట్టుకునే విధంగా కరపత్రాలు చూపించి నకిలీ, నాసిరకం విత్తనాలును అంటగడుతున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విత్తన కంపెనీల ప్రతినిధులు రైతులను నమ్మించి బుట్టలో వేసుకుంటున్నారు. ఆషామాషీ కాదంటూ బంపర్ ఆఫ్ ప్రకటిస్తూ బోల్తా కొట్టిస్తున్నారు. కేవం తమ కంపెనీల విత్తన ప్యాకెట్లు మూడు కొంటే చాలు ఎద్దులు జత లేదంటే నగదు, ఇంకా రకరకాల గిఫ్ట ప్యాక్‌లంటూ గ్రామాల్లో ఊదరగొడుతున్నారు. గతంలో కూడా కొన్ని కంపెనీలు అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడం, గిఫ్టుల పేరుతో దాదాపు 5 వేల మంది రైతుల వద్ద నుండి ఒక్కొక్కరి వద్ద 200 నుండి 400 రూపాయల వరకూ లక్కీ డ్రా పేరిట వసూలు చేశారు. గిఫ్ట్ మాత్రం ఎవరికి రాలేదు సరికదా, ఇచ్చిన మిరప, పత్తి తదితర విత్తనాలు సైతం కాత, పూత లేక పెట్టుబడి సైతం నష్టపోవాల్సి వచ్చింది. ఇప్పుడు కూడా అదే విధంగా మూడు విత్తన కంపెనీలకు చెందిన ప్రతినిధులు విత్తనాలు, గిఫ్ట్‌ల పేరుతో మళ్లీ వసూలు చేస్తున్నట్లు పలువురు బహిరంగంగా చెబుతున్నారు. కాగా తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వద్ద తక్కువ ధరలకు కొనుగోలు చేసి, వాటిలో నకిలీ, నాసి రకం విత్తనాలను కలుపుతున్నారు. బ్యాగ్‌లను కూడా మార్చి హైబ్రీడ్ సీడ్ పేరుతో అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ముఖ్యంగా వరికి సంబంధించి కిలో విత్తనాలు 100 రూపాయలకు కొనుగోలు చేసి నాసి రకం విత్తనాలను కలిపి వాటిని 450 రూపాయలకు అమ్ముతున్నారు. 30 కిలోల విత్తన బస్తాలను రైతుల పేర్లతో వివిధ సంస్థలు కొనుగోలు చేసి వాటిని 8 కిలోల బ్యాగ్‌లలో ప్యాకింగ్ చేసి ఇతర బ్రాండ్ల పేరు మీద హైబ్రీడ్ సీడ్ పేరుతో విక్రయిస్తున్నారు. 8 కిలోల బస్తాను 2,500 రూపాయలకు పైగా వీలును బట్టి అమ్ముతున్నారు. ఈ విధంగా బీపీటీ, ఆర్ఎస్ఆర్, 1001, 1010 రకాలతోపాటు, నోటిఫైడ్ వరి విత్తనాలను రైతులకు అమ్ముతున్నట్లు తెలుస్తోంది. మరికొన్ని సంస్థలు అనామక కంపెనీల పేరుతో లైసెన్సులు తీసుకుని గడువు తీరిన, నాసిరకం విత్తనాలు అమ్ముతున్నారు. సాధారణ పంటనే ప్రముఖ సంస్థల పేర్లతో ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నారు. మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుండి సాధారణ పంటలను తెచ్చి ఇక్కడ ప్యాకింగ్ చేసి అధిక రేట్లకు అమ్ముతున్నారు. వానాకాలంలో విత్తనాలు విక్రయించాలంటే వాటిని గత ఏడాది విత్తన పంటగా పండించాల్సి ఉంది. చాలా కంపెనీలు అసలు విత్తన పంటలు పండించకుండానే నేరుగా వ్యవసాయ మార్కెట్లలో పంటలను కొని విత్తనాల పేరుతో ప్యాక్ చేసి అమ్ముతున్నట్లు తెలుస్తోంది.



సోమవారం ఎపి డిజిపికి సిట్ నివేదిక అందజేస్తున్న దృశ్యం

## ఎపి అల్లర్లపై డిజిపికి సిట్ నివేదిక

పోలీసుల వైఫల్యమే కారణమని వెల్లడి

33 కేసుల్లో అదనపు సెక్షన్ల నమోదు

పలువురు నేతలు అరెస్టయ్యే అవకాశం

**విజయవాడ, మే20, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇటీవల చోటు చేరాజకీయ అల్లర్లు, హింసాత్మక ఘటనలపై సిట్ నిర్వహించిన దర్యాప్తు ప్రాథమిక నివేదిక సిద్దమైంది. ఎన్నికల పోలింగ్ అనంతర గొడవలకు పోలీసు అధికారుల వైఫ్యలం కారణమని సిట్ తన నివేదికలో స్పష్టం చేసింది. అల్లర్లపై నమోదైన 33 కేసుల్లో మరిన్ని కఠినమైన ఐపిఎస్ సెక్షన్లు చేర్చాలని ఆదేశించింది. అల్లర్లును ఊసిగొల్పిన నాయకులు తప్పించుకునేందుకు పోలీసు సహకరించిందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీల నేతలు స్వయంగా దాడుల్లో పాల్గొన్నట్లు గుర్తింపు. రాష్ట్రంలో ఈ నెల 13వ తేదిన ,మరుసటి రోజుల్లోరాజకీయ నేపథ్యంలో తలెత్తిన ఘర్షణలపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలపై ఏపీ డీజీపీ హరిష్‌కు మార్ గుప్తా ఏర్పాటు చేసిన >>2



సోమవారం బెంగళూరు శివారులోని ఫాంహౌస్ రేవ్‌పార్టీపై పోలీసు దాడి దృశ్యం

## హైదరాబాద్ 'ముఖ్యుల'తో బెంగళూరులో 'రేవ్' రచ్చ!

బర్త్‌డే పేరుతో విచ్చలవిడి పార్టీ

పోలీసుల మెరుపుదాడితో వెలుగులోకి

కొందరు ప్రముఖ నటులు, రాజకీయులు ఉన్నట్లు సమాచారం

పోలీసుల అదుపులో 70 మంది పురుషులు, 30 మంది స్త్రీలు

**బెంగళూరు / అనంతపురం, మే20,ప్రభాతవార్త ప్రతినిధి:** బెంగళూరు శివారులోని ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని సింగేనా అగ్రహార ప్రాంతంలోని ఒక ఫారం హౌస్‌లో జరిగిన రేవ్‌పార్టీ రచ్చరేపుతోంది. ఆదివారం రాత్రినుంచి సోమవారం ఉదయం వరకు జరిగిన ఈ రేవ్‌పార్టీలో పలువురు సెలబ్రెటీలు పాల్గొనడం విశేషం. మారకద్రవ్యాలు సేవించి రేవ్‌పార్టీ చేసుకుంటున్న పలువురు సెలబ్రిటీలపై పోలీసుల బృందాల దాడి కలకలం రేపుతోంది. హైదరాబాదుకు చెందిన వాసు అనే వ్యక్తి బర్త్‌డే పార్టీ పేరుతో నిర్వహించిన రేవ్‌పార్టీలో బెంగళూరు ప్రాంతానికి చెందనవారే కాకుండా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు సెలబ్రెటీలు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు,సినీతారలు, మహిళా యాక్టర్లు పలువురు మోడళ్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రేవ్‌పార్టీలో ఒక ప్రముఖ సినీ నటి ఉన్నట్లు సోషియల్ మీడియాలో ప్రచారం జరుగుతుండగా సంబంధిత నటి నేను ఆపార్టీలో లేను హైదరాబాదులోఉన్నానంటూ ఒకవీడియో కూడా వైరల్ కావడం చర్చనీయాంశంగా మారింది. రేవ్ పార్టీపై పోలీసులు దాడి చేసినప్పుడు ఆంధ్రాకు చెందిన ఒక ఎంఎల్‌ఎ >>2

## కవిత రిమాండు జూన్ 3 దాకా పొడిగింపు

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు



**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్‌స్కాం కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత జుడిషి యల్ రిమాండును సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) మరోమారు పొడిగించింది. కవిత రిమాండు గడువు ముగియడంతో సోమవారం జైలు అధికారులు కవితను సిబిఐ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి కావేరి బవేజ కవితకు మరో రెం డువారాల పాటు అంటే వచ్చే జూన్ నెల మూడవ తేదీ వరకు రిమాండు పొడిగించారు. కాగా లిక్కర్ స్కాంలో >>2



ఛత్తీస్‌గఢ్ కవార్ధాలో సోమవారం లోయలో పడిన బొలెరో

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం లోయలో పడిన బొలెరో

15 మంది గిరిజనులు మృతి

25 మందికి పైగా గాయాలు

**చర్ల, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లోని కవార్ధాలో సోమవారం మధ్యాహ్నం వేగంగా వెళ్తున్న బొలోరో పికప్ అదుపు తప్పి ఇరవై అడుగుల లోయలో పడి పల్టీ కొట్టింది. వాహనంలో ఉన్న 15 మంది అక్కడికక్కడే మృతిచెందగా.. మరో 25 మందికి పైగా గాయపడ్డారు. కుక్‌దూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని బహ్‌పానీ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరగింది. స్థానికలు తెలిపిన సమాచారం మేరకు .. ప్రజలంతా తునికాకులు తెంపుకుని తిరిగి వస్తున్నారు. ప్రమాద సమయంలో పికప్‌లో 40 మందికి పైగా ప్రయాణిస్తున్నారు. ప్రమాదాన్ని గమనించిన చుట్టుపక్కల వారు సమీప గ్రామాలకు సమాచారం అందించారు. ఘటనా విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు సహాయం చేశారు. బొలెరో >>2

## అధిక వడ్డీ 'స్కాం'

రూ. 200 కోట్ల మేర ఓ ప్రైవేటు సంస్థ టోకరా

హైదరాబాద్‌లో బాధితుల ఆందోళన 6లో



## ఆనకట్టల భద్రత గాలిలో దీపమేనా?

ఎస్సారెస్పీ 9 గేట్ల మరమ్మతు నత్తనడక

నిధుల విడుదలలో జాప్యమే కారణం

**హైదారబాద్, మే 20,ప్రభాతవార్త:** గోదావరి నదిపై మేడిగడ్డవైఫల్యం అనుభవం కళ్ళకు కట్టినట్లు కనపడుతున్నా ప్రభుత్వాలు ఆనకట్టల భద్రతను గాలిలో దీపంలా వదిలేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు త్వరలోనే తెలంగాణలో ఆవరించే అవకాశం ఉన్నా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు రుతుపవనాలముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు. 2023లో ఎస్సారెస్పీ గేట్లు మొరాయించడంతో అధికారులు ఎత్తడానికి ఇబ్బంది పడ్డారు. నైరుతి రుతుపవనకాలంలో గేట్లు మరమ్మతు చేయాలని డ్యాం సేఫ్టీ టీమ్ కూడా సిఫార్సు చేసినా ఉత్తర తెలంగాణకు వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు మరమ్మతు ఆలస్యంగా కొనసాగుతోన్నది. 2022లో ఎస్సారెస్పీ మరమ్మతు కోసం హైదరాబాద్‌కు చెందిన ఒక ఇంజనీరింగ్ సంస్థకు కాంట్రాక్టు ఇచ్చారు. కానీ ఆనాటి పెద్దలతో ఆకాంట్రాక్టు సంస్థకు అనుబంధం ఉండటంతో అధికారులు కూడా మరమ్మతు విషయంలో ఉదాసీనంగా వ్యవహరించారు. ఫలితంగా 2023లో గేట్లు మొరాయించాయి. రెండేళ్ళ క్రితం గేట్ల మరమ్మతు పనులు మొదలు పెట్టినా ఇప్పటికి మొత్తం గేట్లు మరమ్మతుకు నోచుకోలేదు. మరమ్మతు చేయడం ఆలస్యం అవుతుండటంతో ఏ ఏటికి ఆయేడు అంచనా వ్యయాలు కూడా పెరిగి పోతున్నాయి. గోదావరినదిపై బాల్కొండ మండలం పోచంపాడు వద్ద 1963లో శ్రీరామసాగర్ ప్రాజెక్టును నిర్మించారు. ఎగువన మహారాష్ట్రలో గతంలో కేవలం గైక్వార్డ్ ప్రాజెక్టు మాత్రమే ఉండేది. మహారాష్ట్రా ప్రభుత్వం గోదావరి నదిపై బాబ్లీ తరహాలో మీడియం, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు సుమారు 72 నిర్మించడంతో ఎస్సారెస్పీకి వరద రావడం అరుదుగా మారింది. సుప్రీం కోర్టు తీర్ప అనుసరించి బాబ్లీ ప్రాజెక్టు గేట్లు జూలై 1 నుంచి తెరిచి ఉంచడంతో కొద్దో గొప్పో వరద ఎస్సారెస్పీకి వచ్చి చేరుతుంది. పర్యావరణంలో వచ్చిన విపరీత కారణాలవల్ల గత ఐదేళ్ళుగా క్లౌడ్ బ్రస్ట్‌కారణంగా భారీ వర్షాలు >>2



ఒడిశాలోని పూరిలో సోమవారం ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రధాని మోదీ

# సోనియాగాంధీకి ఆహ్వానం

>> నిర్ణయించింది. సచివాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన కేబినెట్ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల నిర్వహణ చేపట్టేందుకు కేబినెట్ నిర్ణయించిందని మంత్రులు వెల్లడించారు. విద్యా వ్యవస్థపై సిఫార్సులు చేసేందుకు మంత్రి శ్రీధర్‌బాబు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీని నియమించ చేసినట్లు పొంగులేటి తెలిపారు. జూన్ 12న పాఠశాలలు ప్రారంభమయ్యే లోగా పాఠశాలల మరమ్మతులతో పాటు విద్యార్థులకు నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని కేబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు. పాఠశాలల కమిటీల ఏర్పాటులో స్వయం సహాయ సంఘాలను భాగస్వామ్యం చేయటంతో భారీగా మార్పు తీసుకురావాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా స్కూల్ మెయింటెనెన్స్‌ను ఇప్పటికే స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందన్నారు. ఆదర్శ పాఠశాలల ఆధునీకరణకు రూ.600 కోట్ల రూపాయలను కేటాయించినట్లు పేర్కొన్నారు. పాఠశాలలు పునఃప్రారంభమయ్యేలోగా విద్యావ్యవస్థలో మార్పులు చూపించాలని, జూన్ 10లోగా మెయింటెనెన్స్, మౌలిక సదుపాయాల కల్పన పూర్తి చేసేలా చూడాలని కేబినెట్ నిర్ణయించిందని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. పాఠశాలలు ప్రారంభం కాగానే ముఖ్యమంత్రి,మంత్రులు,ఎమ్మెల్యేలు పాఠశాలలను విజిట్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యా వ్యవస్థకు సంబంధించి అన్ని చర్యలు పక్కాగా ఉంటాయని, పాఠశాల, సాంకేతిక,ఉన్నత విద్యను గత ప్రభుత్వం విస్మరించిందని, బోధన,బోధనేతర అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. రాబోయే రోజుల్లో మానవ వనరుల శాఖపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. మంత్రివర్గ సమావేశంలో అనేక అంశాలు చర్చకు వచ్చాయని,ధాన్యం కొనుగోలు విషయంలో ఒక్క గింజ కూడా తరుగు లేకుండా తీసుకుంటామన్నారు.

ధాన్యం కొనుగోలు అయ్యాక మూడు రోజుల్లో రైతులకు చెల్లింపులు చేస్తున్నామని, అకాల వర్షాల కారణంగా స్టాండింగ్ క్రాపుకు ఏదైనా నష్టం జరిగితే అంచనాలు వేసి నష్ట పరిహారం చెల్లింపులు చేస్తామని, తమ ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అకాల వర్షాలపై సమీక్షిస్తున్నారని వివరించారు. జూన్ 2వ రాష్ట్ర అవతరణ వేడుకల్ని ఘనంగా నిర్వహించాలని, ఈ వేడుకలకు ఎఐసిసి అగ్రనాయకురాలు సోనియాగాంధీని ఆహ్వానించడంతో పాటు తెలంగాణ ఉద్యమకారులను సన్మానించేందుకు కేబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అనుమతి కోసం కేంద్ర ఎన్నికల కమిషన్‌కు లేఖ రాయాలని కేబినెట్‌లో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తీర్మానం చేయగా మంత్రివర్గం ఆమోదించింది. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ప్రభుత్వం తరఫున మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కూడా ఆహ్వానం పంపిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

**ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరుతాం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ధాన్యం కొనుగోలు అన్ని చోట్లా జరుగుతుందని, ఉత్తర తెలంగాణలో వర్షాల కారణంగా కొన్ని చోట్ల వేగంగా జరగలేదని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలుపై బిఆర్ఎస్ చేసినవి అన్నీ డ్రామాలు... పదేళ్లు మీరు రైతుల కోసం ఏం చేశారో తెలుసునని ఎద్దేవా చేశారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు.. డిఎస్సీ నోటిఫికేషన్‌పై మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, గద పదేళ్లుగా ఉద్యోగాల నోటిఫికేసన్లు లేవన్నారఉర. కేబినెట్ భేటీకి సంబంధించిన చాలా అంశాలను జూన్ 5న తెలియజేస్తామన్నారు.జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తామన్నారు.

# సిట్ నివేదిక

>> సీనియర్ ఐపిఎస్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ నేతృత్వంలోని 13 మంది సిట్ బృందం రెండురోజులుగా ఘటన స్థలాల్లో దర్యాప్తు నిర్వహించింది.పూర్తి స్థాయిలో అల్లర్లపై ప్రాథమిక నివేదికను రూపొందించింది.సోమవారం డీజీపీ హరీష్‌కుమార్‌గు ప్తాకు సిట్ తన దర్యాప్తు నివేదికను పరిశీలన నిమిత్తం ఇచ్చి,పలు అంశాలను వివరించింది. సిట్ బృందం చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్ డీజీపీ హరీష్‌కుమార్ నివేదికను పరిశీలించిన నివేదిక సీఎస్ జవహర్ రెడ్డికి కెఎస్ జవహర్‌రెడ్డికి చేరుతుంది.ఆయన నివేదిక రాష్ట్ర ఎన్నికల సంఘానికి,కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదికను పంపిస్తారు. తిరుపతి, అనంతపురం, పల్నాడు జిల్లాలో దర్యాప్తును సిట్ బృందం నిర్వహించింది.అనంతపురం జిల్లా తాడిపత్రిలో సిట్ అధికారులు ఈ ఘటనలకు సంబంధించి నమోదైన కేసులు,రికార్డులు, వీడియో దృశ్యాలను పరిశీలించారు.ఈ సందర్భంలో స్థానిక పోలీసులను బలమైన వివరాలను సేకరించిన సిట్ వారికి విచారణ ఘటనకు సంబంధించి నమోదైన కేసులపై తీసుకోవాలని అంశాలపై పలు సూచనలను చేసింది.తాడిపత్రిలో సిట్ విచారణ సందర్భంగా టీడీపీ,వైకాంగ్రెస్ వర్గాలు వారిని కలిసి పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు.సిట్ ఈ పట్టణంలోని వాహనాలను సైతం చెకింగ్ చేసింది. ఎంపీ కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంట్లో సోదాలు చేసుకున్న దాడులు,సీసీకెమెరాల ఫుటేజీని పరిశీలించింది.చంద్రగిరి హింసాత్మక ఘటనలపై సిట్ విచారణ సందర్భంగా అధికారులకు టీడీపీ ఇన్‌ఛార్జ్ పులవర్తి నాని, ఎంపీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తరఫున న్యాయవాదులు, కూడా వారి పల్లె గ్రామస్తులు ఫిర్యాదులు చేసుకున్నారు.పల్నాడు జిల్లాలోని కొసూరు, అచ్చంపేట మండలాల్లో సిట్ బృందం దర్యాప్తు చేపట్టింది.పోలింగ్ సందర్భంగా జరిగిన ఘర్షణలపై సిట్ క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించింది.పెదకూరపాడు నియోజకవర్గం లోను సిట్ అధికారుల దొడ్లేరు,వెల్దుర్తి గ్రామాల్లో సిట్ అధికారులు అల్లర్ల ఘటనలపై దృష్టి పెట్టారు. నిన్నటి నరసరావుపేట పోలీసు స్టేషన్ కొందరు అనుమానితులు, ఆరోపణలను ఎదుర్కొంటున్న వారిని విచారించింది.ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌమ్యలత నేతృత్వంలో విచారణ నిర్వహిస్తున్న సందర్భంలో మంత్రి అంబటి రాంబాబు సిట్ బృందాన్ని కలిసి ఫిర్యాదు చేసారు.సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలో పోలీసుల సహకారంతో తెలుగుదేశం కార్యకర్తలు దాడులు జరిపినట్లు ఆరోపించారు.సిట్ అధికారులు పల్నాడులో జరిగిన అల్లర్లుకు సంబంధించి వీడియోలను అధికారులు పరిశీలించారు.

# ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడుగా మహ్మద్ మొఖ్బర్

>> క్రిపణి కార్యకలాపాల్లోప్రమేయంపై యూరోపియన్ యూనియన్‌నుంచి ఆంక్షలుకూడా ఎదుర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. పొరుగుదేశం అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియేవ్‌తో కలిసి రెండుదేశాలసరిహద్దుల్లోని అరస్ నదిపై నిర్మించిన క్విజ్ ఖలాసీ డామ్ ప్రారంభించిన అనంతరం తిరిగి వెళుతుండగా వాతావరణం ఒక్కసారిగా మారిపోవడంతో రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ పర్వతశ్రేణుల్లో కుప్పకూలిపోయింది. ఆయనతోపాటు విదేశాంగమంత్రి హోస్సేన్ అమీర్ అబ్దులాహియాన్ మరికొందరు అధికారులు కూడా చనిపోయిన వారిలో ఉన్నారు. తబ్రిజ్‌నుంచి బయలుదేరిన అధ్యక్షుడి హెలికాప్టర్ 30 నిమిషాల తర్వాత సంకేతాలను అందుకోవడంలేదు. సిగ్నల్స్ రాకపోవడంతో వెంటనే అధికారులు అప్రమత్తం అయ్యారు. ప్రాథమికంగా ఇరాన్ అధికారులు ఇదొక ప్రమాదం అని చెప్పారు. ఇరాన్ ఉప అధ్యక్షుడు కార్యనిర్వాహక వ్యవహారాల అధినేత మోహిసిన్ మన్సూరి మాట్లాడుతూ రెస్క్యూటీమ్‌లను వెంటనే పంపించామని చెప్పారు. ఇరాన్ అధ్యక్షుడి అకాల మరణంపై సుప్రీంనేత ఆయతొల్లా ఖొమైనీ మాట్లాడుతూ అందరూ శాంతియుతంగా ఉండాలని, దేశ పాలనకు ఎలాంటి అంతరాయం ఉండదని అన్నారు.

**ఇరాన్ విదేశాంగ మంత్రిగా అలీ బఘేరి**

ఇరాన్‌కు చెందిన ప్రముఖ అణు సంధానకర్త అలీ బఘేరిని ఆ దేశ విదేశాంగ మంత్రిగా నియమించారు. విదేశాంగ శాఖకు శాశ్వత మంత్రిని నియమించే వరకు ఆయన తాత్కాలిక మంత్రిగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు ఇరాన్ సర్కారు అధికారిక మీడియా ద్వారా ఒక ప్రకటన చేసింది.

# ఆనకట్టల భద్రత గాలిలో దీపమేనా?

>> కురుస్తుండటంతో ఎస్సారెస్పీకి అనూహ్య వరద వచ్చింది. ఎస్సారెస్పీ మనుగడ మహారాష్ట్రప్రభుత్వాల కారణంగా ప్రశ్నార్థకం కావడంతో కాళేశ్వరంనుంచి రివర్స్ పంపింగ్ చేయాలని 2000 కోట్ల రూపాయలు ఖర్చుచేసి శ్రీరామసాగర్ పునర్జీవనపథకం చేపట్టారు. కానీ వరద అనూహ్యంగా ఎస్సారెస్పీకి పున్న 42గేట్లు ఎత్తలేని పరిస్థితి చక్కదిద్దడానికి అరకొర నిధులు మాత్రమే ఇచ్చారు. వేసవికాలంలో ఆపరేషన్ అండ్ మెంటనెన్స్ చేయాలి ఏదైనా మరమ్మతు ఉంటే జాతీయ ఆనకటల భద్రత ప్రాధికార సంస్థ, లేదా రాష్ట్ర ఆనకట్టల భద్రతా ప్రాధికారసంస్థ సూచనలకు అనుగుణంగా చేపట్టాలని కానీ అలా చేయడంలో ఇంకా ఇరిగేషన్ అధికారులు అలసత్వం వీడినట్లు లేదు. ఎగువ ప్రాంతాల నుంచి గత ఐదేళ్లుగా భారీ వరద పోటెత్తుతోన్నది. గేట్ల మరమ్మత్తు కోసం రూ.17కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇప్పటి వరకు 27 గేట్లు మరమ్మత్తు చేశారు. తొమ్మిది గేట్లు మంజూరు చేయాల్సి వుంది అవి ఇంకా చేయించలేదు. ఎస్సారెస్పీ నీటి మట్టం 1091 అడుగులు కాగా 90.313 టిఎంసీలు గరిష్ట నీటి సామర్థ్యం కాగా ప్రస్తుతం 1054 అడుగులు ఎత్తులో 9.643 టిఎంసీల నీరు మాత్రమే ఉంది. తక్కువ నీటి నిల్వ ఉండటం వల్ల గేట్లను సులువుగా మరమ్మత్తు చేయడానికి వీలు ఉంది.

2015 ముందు శ్రీరామసాగర్ గేట్లు మరమ్మత్తు చేశారు. ఎందుకంటే అప్పుడు డెడ్‌స్టోరేజీలో ఎస్సారెస్పీ వుండటంతో సాధ్యమైంది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 868 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా 481 క్యూసెక్కులు తాగునీటికి విడుదల చేస్తున్నారు ,ఎండ తీవ్రతతో 234 క్యూసెక్కులు ఆవిరి అవుతోన్నది. వర్షాకాలంలో అత్యధిక వరద వచ్చిన సమయంలోనే అప్పటి కప్పుడు ఏదో శ్రద్ధతీసుకొంటారుకానీ వరద తగ్గగానే ప్రభుత్వం షరా మామూలుగానే వ్యవహరిస్తుంది. ఎస్సారెస్పీ గేట్లు మరమ్మత్తుకు 17 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారు కానీ వరద గేట్ల మరమ్మతుచేసిన వాటికికూడా బిల్లులు మంజూరు కాకపోవడంతో మిగితా పనులు అలస్యం అవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కడెం ప్రాజెక్టు గేట్లు మొరాయించడంతో వాటిని కూడా యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నారు. కానీ ఎస్సారెస్పీపట్ల ఉదాసీనతతో గేట్ల మరమ్మత్తు మరో సంవత్సరం వాయిదా పడే అవకాశం ఉంది.

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం.. లోయలో పడిన బొలెరో

>> వాహనంలో ఉన్న వారంతా పికప్‌లో సెమ్హర్ గ్రామం నుంచి బయలు దేరినట్లు చెబుతున్నాయి. పనులు ముగించుకుని మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గ్రామానికి తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. దీనికి ముందు ఆదివారం రాత్రి కొత్వాలి ప్రాంతంలోని సింగన్‌పుర గ్రామసమీపంలో అదే ట్రక్కుతో మూడు పోలీసు వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్ అక్కడిక్కడే మృతిచెందగా, డ్రైవర్‌తో సహా నలుగురు పోలీసులు గాయపడ్డారు. ఘటనా ప్రాంతానికి పోలీసులు చేరుకుని ప్రమాద ఘటనా వివరాలు తెలుసుకుని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అంబులెన్స్ సహాయంతో సమీపంలోని వైద్యశాలకు తరలించారు. ప్రమాదం విషయాన్ని తెలుసుకున్న ఛత్తీస్‌ఘడ్ డిప్యూటీ సీఎం సావో విచారం వ్యక్తం చేసి గాయాలైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.



సోమవారం లడక్‌లో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

# ఐదో విడతలో 57.47% పోలింగ్

>> తెలిపారు. బీహార్‌లో 52.60శాతం నమోదయితే జమ్ముకశ్మీర్‌లో 54.49శాతం, జార్ఖండ్‌లో 673శాతం, లడక్‌లో 67.15శాతం, మహారాష్ట్రలో 48.88శాతం, ఒడిశాలో 60.72శాతం, ఉత్తరప్రదేశ్‌లో 57.79శాతం, పశ్చిమబెంగాల్‌లో 73శాతం సాయంత్రం ఆరుగంటల సమయానికి నమోదయిందని ఈసీ ప్రకటించింది. గణాంకాలను పరిశీలిస్తే పశ్చిమబెంగాల్‌లో సగటు 66.95శాతం పోలింగ్ ఉంది. ఉత్తరప్రదేశ్‌లో 14, మహారాష్ట్రలో 13, పశ్చిమబెంగాల్‌లో ఏడు, బీహార్‌లో ఐదు, ఒడిశాలో ఐదు, జార్ఖండ్‌లోమూడు, జమ్ముకాశ్మీర్ లడక్‌లో చెరొక స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఐదో విడత ఎన్నికల్లో హైప్రొఫైల్ స్థానాలున్నాయి. కేంద్ర మంత్రులు, ప్రముఖ నాయకులు ఈసారి పోటీలో ఉన్నారు. రాయ్‌బరేలీనుంచి రాహుల్‌గాంధీ, అమేథీనుంచి కేంద్రమంత్రి స్మృతి ఇరానీ, యూపీలోని లక్నో స్థానంనుంచి రాజ్‌నాథ్‌సింగ్; కైసర్‌గంజ్ జిల్లానుంచి కరణ్‌భూషణ్‌సింగ్, బీహార్‌లోని సారన్‌నియోజకవర్గంనుంచి రోహిణి ఆచార్య, హాజీపూర్‌నుంచి చిరాగ్ పాశ్వాన్, ముంబయినార్త్‌నుంచి పియూష్‌గోయల్, ముంబయి నార్త్‌సెంట్రల్‌నుంచి ఉజ్వల్ నికమ్, జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లానుంచి ఒమర్ అబ్దుల్లాలు పోటీలో ఉన్నారు. 49 లోక్‌సభ స్థానాలతోపాటు ఒడిశాలోని 35అసెంబ్లీస్థానాలకు కూడా ఎన్నికలు జరిగాయి. మొత్తం 8.95 కోట్లమంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. వీరిలో 4.26 కోట్లమంది మహిళలు, 4.69 కోట్లమంది పురుషులు ఉన్నారు. 85 ఏళ్లకుపైబడిన వారు 7.81 లక్షలమంది, వందేళ్లకు పైబడిన వారు 24,792 మంది ఓటింగ్‌లో ఉన్నారు. పోలింగ్‌కోసం 94,732 కేంద్రాలు ఏర్పాటు చేస్తే 9.47 లక్షలమంది పోలింగ్ సిబ్బంది విధుల్లో ఉన్నారు. ఐదోవిడతలో 49 స్థానాలను గత ఎన్నికల్లోబిజెపి 32స్థానాలు గెలిచింది. మిత్రపక్షాలు 7 స్థానాలు గెలుచుకున్నాయి. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క రాయ్‌బరేలి స్థానం మాత్రమే గెలిచింది. తృణమూల్‌కాంగ్రెస్ ఏడుస్థానాలు గెలిచింది. మొత్తంగాచూస్తే గత ఎన్నికల్లో ఎన్డీయే 39స్థానాలు గెలిస్తే, మిగిలిన రెండుస్థానాలు బిజెడి పార్టీ గెలిచింది. ఇప్పటివరకూ జరిగిన ఎన్నికల సరళిని పోలిస్తే 543 లోక్‌సభ నియోజకవర్గాల్లో 428 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మిగిలిన రెండుదశల్లో ఎన్నికలు ఈనెల 25, జూన్ ఒకటవ తేదీ జరుగుతాయి.

## వారం - వర్జ్యం

తేది : 21-05-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
త్రయోదశి సా.5.40,
చిత్త తె.5.46
వర్జ్యం ఉ.11.49-1.34
దు.ము.ఉ.8.18-9.10, 2) రా.11.54-12.46
శుభసమయం ఉ.10.40-11.20,
సా.7.30-8.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. స్వల్ప ధనలాభం పొందుతారు.

**వృషభం :** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్య పరుస్తాయి. నూతన వస్త్ర లాభ సూచన.

**మిథునం:** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు తీరతాయి. వస్తులాభం పొందుతారు.

**కర్కాటకం :** సోదరులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. కొత్త కార్యక్రమాలను ప్రారంభిస్తారు.

**సింహం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. అనుకోని విధంగా ధనలాభం పొందుతారు.

**కన్య :** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. బంధవులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. చిన్ననాటి మిత్రుల నుండి శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తులాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ధన,వస్తు లాభాలు పొందుతారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:**మిత్రుల సహాయ సహకారాలు అందుకుంటారు. ఆరోగ్యం వాహనాల విషయంలో జాగ్రత్త అవసరం.

**కుంభం :** ఆరోగ్య కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మీనం :** ఆర్థిక వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## జూన్ 3 దాకా పొడిగింపు

>> ఈడీ కేసులోనూ కవిత రిమాండును పొడిగించారు. ఈ కేసులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై సోమవారం నాడు సిబిఐ ప్రత్యేక కోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ఈడీ తరపున వాదించిన న్యాయవాదులు ఈ కేసులో కవితతో పాటు దామోదర్, ప్రిన్స్ కుమార్, అరవింద్ సింగ్, చరణ్‌ప్రీత్ అనే నలుగురు నిందితులపై అభియోగాలు మోపామని తెలిపారు. అయితే ఈడీ తరపున వాదించిన న్యాయవాదులతో కవిత తరపు న్యాయవాది విబేధించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత కవిత రిమాండును రెండు వారాల పాటు పొడిగిస్తూ న్యాయమూర్తి ఆదేశించారు.

## పారిశుధ్య పనులపై అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సీతక్క

**హైదరాబాద్,మే 20 ప్రభాతవార్త:** వర్షాకాలంలో పారిశుధ్య పనులపై అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. సోమవారంసచివాలయంలో పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవిలో ఇబ్బందులు లేకుండా అన్ని గ్రామాలకు, ఆవాసాలకు తాగునీటి సరఫరా చేయడపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా అధికారుల పనితీరు అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ఇదే పనితీరు ప్రదర్శిస్తూ ప్రజలకు ఇబ్బంది పడకుండా పనిచేయాలన్నారు. వరాకాలంలో తాగునీటి కాలుష్యం కాకుండా, డ్రైనేజీ పైపులులీకేజీ లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:20/05/24

DAY - SINGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 693303
2nd Prize Rs.7000/- 30867
3rd Prize Rs.3500/-
05389 09542 11025 33723 49773
53328 66507 80293 97145 97514
4th Prize Rs.200/-
0638 2525 4178 4655 4904 5090 7188
7448 8070 9745
5th Prize Rs.100/-
0021 2199 4239 5274 5328 6129 7488
7824 7975 8302
6th Prize Rs.50/-
0016 1283 2497 4383 6071 7704 9176
0101 1290 2562 4389 6081 7980 9288
0105 1300 2601 4427 6536 8121 9352
0112 1499 2777 4468 6642 8160 9404
0114 1656 2823 4513 6656 8200 9433
0554 1715 2918 4565 6794 8445 9463
0595 1899 3112 4724 6815 8469 9634
0601 2165 3316 4732 7122 8605 9842
0623 2229 3697 4753 7151 8647 9896
0663 2247 3902 5317 7343 8671 9986
0906 2282 3941 5422 7458 8709
0958 2288 3999 5548 7460 8773
1098 2339 4238 5911 7512 8954
1176 2452 4334 5942 7625 9047
1187 2476 4337 6053 7673 9088

DAY - KUIL SERIES Dr No:240
1st Prize Rs.100000/- 114915
2nd Prize Rs.7000/- 42477
3rd Prize Rs.3500/-
03687 06695 12951 36147 37438
47728 51013 83290 86349 90538
4th Prize Rs.200/-
0110 1150 1780 2627 5848 7030 7330
7615 8669 8940
5th Prize Rs.100/-
1779 2444 3558 7423 8426 8626 8988
9311 9563 9775
6th Prize Rs.50/-
0120 1168 2300 4344 5497 7495 9044
0182 1255 2381 4498 5523 7497 9176
0219 1284 2522 4700 5575 7720 9296
0237 1308 2538 4747 5752 7789 9614
0238 1397 2707 4914 5865 7876 9688
0286 1441 2795 5015 5927 7893 9722
0578 1471 2835 5059 5972 7899 9760
0647 1710 2847 5090 6102 8020 9763
0712 1757 2927 5098 6187 8162 9805
0838 1858 3409 5126 6190 8174 9972
0843 1903 3627 5186 6365 8212
0847 1950 3650 5287 6469 8238
1047 2096 3667 5291 6544 8306
1120 2103 3765 5374 6550 8652
1148 2283 4314 5484 6577 8658

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:20/05/24

DAY - ROSA SERIES Dr No:240
1st Prize Rs.100000/- 839399
2nd Prize Rs.7000/- 25926
3rd Prize Rs.3500/-
01425 03401 06076 06904 35264
44538 77115 93140 94412 98648
4th Prize Rs.200/-
1091 1862 2311 3523 6281 6369 6937
8384 9126 9257
5th Prize Rs.100/-
0185 1643 2888 3540 3841 4089 5203
7756 9277 9385
6th Prize Rs.50/-
0019 1463 3067 4373 5962 7163 8459
0071 1586 3084 4407 5990 7282 8471
0117 1695 3094 4515 6025 7300 8628
0147 1930 3167 4608 6064 7343 9113
0380 2231 3253 4649 6080 7485 9558
0526 2244 3361 4652 6106 7516 9588
0565 2245 3409 4684 6301 7673 9590
0590 2272 3601 4704 6588 7706 9746
0777 2302 3644 4813 6590 7880 9984
0848 2389 3650 4955 6612 7903 9985
0930 2422 3697 5256 6650 7926
1061 2685 3735 5323 6727 7991
1092 2807 3867 5525 7018 8044
1103 2864 3927 5755 7042 8205
1117 3032 4117 5779 7091 8331

DAY - DEAR SERIES Dr No:240
1st Prize Rs.100000/- 481887
2nd Prize Rs.7000/- 82560
3rd Prize Rs.3500/-
09824 22137 23576 40294 51543
58337 71992 90834 92102 97860
4th Prize Rs.200/-
0497 1128 3094 3388 4387 6777 6897
7373 7875 8924
5th Prize Rs.100/-
0858 3227 3428 3499 3993 5774 6152
7132 7333 8960
6th Prize Rs.50/-
0026 1776 3091 4607 5957 7040 8846
0072 2026 3231 4703 5980 7053 8934
0088 2062 3309 4854 6067 7238 9019
0092 2092 3383 5043 6170 7299 9032
0319 2130 3493 5074 6174 7306 9223
0432 2377 3508 5108 6272 7326 9392
0485 2426 3674 5112 6299 7461 9427
0509 2442 3769 5206 6318 7590 9555
0758 2446 3837 5236 6366 7728 9693
1009 2454 3911 5316 6371 7752 9869
1290 2581 3934 5632 6673 8017
1385 2620 4015 5714 6685 8316
1416 2647 4140 5722 6759 8505
1541 2880 4366 5741 6929 8611
1766 3083 4467 5788 6991 8633

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:20/05/24

DAY - THANGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 474504
2nd Prize Rs.7000/- 71122
3rd Prize Rs.3500/-
07549 10092 21806 31542 32038
42806 44088 46579 82797 91003
4th Prize Rs.200/-
0140 2748 2980 4339 4893 5655 6141
6776 8424 8447
5th Prize Rs.100/-
2747 3314 3927 4028 4738 7258 7629
8267 9552 9816
6th Prize Rs.50/-
0145 2081 3634 4459 6057 7710 8991
0172 2139 3806 4577 6245 7777 9074
0228 2153 3840 4578 6409 7823 9104
0303 2413 3956 4653 6673 7961 9105
0456 2474 3972 4786 6685 7972 9359
0562 2539 4040 4938 6773 8225 9475
0673 2885 4047 5053 6961 8255 9527
0851 2957 4156 5118 6967 8265 9584
1115 3041 4170 5258 7112 8272 9603
1174 3058 4230 5558 7152 8276 9892
1615 3079 4252 5778 7185 8280
1735 3205 4269 5844 7288 8329
1768 3361 4409 5872 7435 8837
1786 3554 4423 5878 7452 8867
1999 3571 4450 6021 7610 8942

DAY - VAIRAM SERIES Dr No:99
1st Prize Rs.50000/- 276658
2nd Prize Rs.7000/- 68049
3rd Prize Rs.3500/-
02256 22842 34236 35414 44355
49247 49463 49645 64816 86706
4th Prize Rs.200/-
0241 1535 2428 3313 4565 5780 8066
8777 8898 9548
5th Prize Rs.100/-
1040 2664 2930 3149 3283 4280 4318
4526 5844 9311
6th Prize Rs.50/-
0015 1298 2679 4043 5806 7664 9105
0102 1428 2706 4050 6280 7702 9137
0114 1455 2802 4140 6371 7734 9212
0202 1476 2809 4302 6478 7779 9438
0372 1656 2899 4350 6514 7788 9440
0421 1813 2928 4381 6621 7863 9710
0479 1838 3072 4494 6642 8033 9712
0504 1855 3121 4553 6660 8135 9807
0607 1941 3276 4595 6778 8185 9965
0687 1959 3360 4993 7175 8316 9992
0794 2040 3600 5094 7445 8334
0889 2061 3809 5226 7573 8628
0997 2139 3820 5384 7594 8635
1187 2321 3868 5385 7641 8869
1278 2469 3929 5639 7652 9005

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:20/05/24

DAY - NALLANERAM SERIES Dr No:240
1st Prize Rs.50000/- 763893
2nd Prize Rs.7000/- 04121
3rd Prize Rs.3500/-
15039 26160 26178 32915 39440
49336 67390 69981 79612 91180
4th Prize Rs.200/-
0397 1922 2534 3593 4061 4430 4768
5764 6096 9320
5th Prize Rs.100/-
0549 1749 2647 3730 4208 4658 4938
5402 8435 9033
6th Prize Rs.50/-
0087 1873 3484 5057 6375 8376 9472
0253 1990 3608 5107 6977 8398 9477
0292 1998 3823 5110 7008 8469 9607
0346 2173 3856 5478 7018 8602 9616
0404 2306 3867 5517 7132 8730 9685
0409 2406 4049 5578 7334 8816 9742
0511 2557 4059 5587 7550 8817 9767
0554 2589 4189 5936 7626 8899 9843
0603 2658 4229 5981 7662 8941 9893
0620 2746 4398 6003 7825 8963 9957
0717 3001 4496 6078 7888 9147
0930 3189 4766 6210 7968 9365
1218 3219 4866 6239 8122 9418
1533 3368 4929 6260 8267 9422
1722 3370 4974 6313 8305 9429

DAY - MANI SERIES Dr No:99
1st Prize Rs.50000/- 546641
2nd Prize Rs.7000/- 92581
3rd Prize Rs.3500/-
02318 15395 17876 18404 54213
64011 90123 90468 96344 97757
4th Prize Rs.200/-
1796 2615 3032 3182 4492 7504 8433
8669 9271 9469
5th Prize Rs.100/-
0121 1526 1561 1867 2718 2731 2815
5289 7797 7832
6th Prize Rs.50/-
0218 1417 2864 3744 5464 7378 9145
0342 1509 3052 3747 5465 7578 9236
0354 1921 3119 4027 5535 7601 9310
0380 2050 3121 4266 5561 7653 9490
0514 2168 3175 4288 5905 7766 9694
0600 2218 3317 4330 5912 7840 9742
0660 2336 3357 4539 5979 7959 9755
0676 2349 3364 4573 6197 7962 9779
0683 2394 3516 4583 6229 7985 9852
0763 2516 3523 4623 6267 8029 9974
0782 2544 3531 4742 6949 8244
0944 2545 3651 4835 7051 8384
1179 2776 3666 4958 7127 8448
1187 2786 3716 5042 7174 8456
1389 2810 3741 5422 7214 8597

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:20/05/24

DAY - KUMARAN SERIES Dr No:240
1st Prize Rs.50000/- 937275
2nd Prize Rs.7000/- 26591
3rd Prize Rs.3500/-
13113 14674 20205 59067 59465
66398 72889 85033 94163 99542
4th Prize Rs.200/-
1675 2779 2834 3373 4173 4851 4968
6744 6910 7900
5th Prize Rs.100/-
0729 0750 0765 1140 2125 4925 5666
8011 8160 9650
6th Prize Rs.50/-
0120 0985 2153 3264 4807 6741 9049
0286 0995 2229 3331 4869 6742 9087
0289 1044 2261 3478 4873 6827 9267
0388 1224 2327 3497 5202 6906 9278
0446 1347 2340 3505 5224 7168 9517
0473 1387 2400 3740 5252 7368 9563
0536 1394 2637 3827 5466 7623 9786
0580 1488 2758 3889 5745 7725 9869
0601 1608 2809 3941 5852 7899 9962
0700 1639 2822 3947 6181 8061 9994
0720 1692 2832 4378 6256 8275
0832 1749 3028 4449 6320 8284
0874 1812 3155 4463 6353 8588
0946 1954 3181 4480 6422 8672
0954 2149 3236 4636 6617 8844

DAY - VISHNU SERIES Dr No:240
1st Prize Rs.50000/- 562159
2nd Prize Rs.7000/- 47853
3rd Prize Rs.3500/-
09273 18791 20259 23924 27871
41413 45502 56343 65344 66210
4th Prize Rs.200/-
2074 4365 4753 5461 5944 6007 6674
7544 7920 9061
5th Prize Rs.100/-
1215 1386 2399 3964 4231 6206 7763
7867 9265 9554
6th Prize Rs.50/-
0047 1288 3448 4635 6047 7423 9275
0166 1482 3556 4647 6143 7467 9342
0238 1777 3644 4651 6232 7538 9345
0487 1891 3749 4652 6243 7881 9351
0519 2038 3757 4864 6294 7964 9453
0522 2047 3763 4957 6305 8087 9536
0565 2089 3828 4981 6339 8088 9647
0567 2318 4060 5053 6416 8161 9733
0573 2382 4124 5134 6505 8405 9782
0666 2559 4218 5262 6621 8518 9968
0867 2723 4244 5381 6711 8579
0876 2979 4292 5528 6813 8663
0906 3079 4395 5758 6892 8920
1119 3199 4602 5842 7252 9166
1148 3388 4611 5965 7300 9244

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:20/05/24

DAY - SWARNALAXMI SERIES Dr No:240
1st Prize Rs.50000/- 657216
2nd Prize Rs.7000/- 79739
3rd Prize Rs.3500/-
13255 13929 35246 35833 46801
68233 68594 68881 81462 92396
4th Prize Rs.200/-
0174 0203 0563 0898 1863 2471 3762
6056 6775 9784
5th Prize Rs.100/-
0536 0718 0994 1057 1100 2981 3013
3541 3956 9388
6th Prize Rs.50/-
0078 1378 2603 5142 5839 7152 9441
0243 1443 2682 5167 5893 7159 9478
0260 1486 2727 5212 5898 7269 9483
0400 1523 2855 5217 5915 7392 9590
0496 1605 2880 5234 6016 7396 9671
0665 1618 2973 5287 6024 7463 9727
0835 1697 3307 5300 6174 7632 9738
0868 1923 3312 5320 6270 7749 9823
0973 2145 3742 5387 6651 7796 9933
1031 2187 3798 5453 6815 7926 9988
1067 2204 4346 5689 6820 7934
1101 2346 4560 5699 6953 8459
1147 2419 4764 5715 7051 8652
1264 2511 4972 5779 7092 8829
1294 2518 4997 5837 7111 8892

DAY - LION SERIES Dr No:99
1st Prize Rs.50000/- 523583
2nd Prize Rs.7000/- 67130
3rd Prize Rs.3500/-
12179 12681 23195 34919 45987
56737 67781 78676 89522 91127
4th Prize Rs.200/-
0000 0716 0815 0962 1618 2346 3372
6772 8419 8690
5th Prize Rs.100/-
0151 1074 2654 3485 3771 5942 6692
8678 9153 9992
6th Prize Rs.50/-
0057 1181 2938 4856 6376 7493 8861
0131 1212 3024 4865 6508 7501 9290
0222 1286 3169 4909 6533 7657 9303
0305 1296 3459 5245 6563 7664 9312
0323 1490 3539 5413 6609 7717 9332
0341 1752 3570 5571 6711 7799 9444
0372 1884 3578 5614 6763 7847 9448
0467 1979 3984 5653 6831 7925 9521
0735 2309 4185 5715 6880 7937 9745
0750 2357 4304 5969 7038 8011 9771
0768 2538 4475 5970 7139 8060
0969 2540 4628 6088 7378 8218
1059 2590 4705 6225 7424 8359
1101 2713 4731 6247 7451 8479
1163 2746 4768 6310 7481 8570

# 'ముఖ్యుల'తో బెంగళూరులో 'రేవ్' రచ్చ!

>> కారు ఇతర డాక్యుమెంటులు పోలీసులకు దొరికాయని ప్రచారం ఉంది. అయితే రేవ్‌పార్టీతో తమకు ఎలాంటి సంబంధం లేదని సదరు ఎంఎల్ఎ చెబుతున్నట్లు తెలుస్తోంది. బెంగళూరులో పోలీసుల మెరుపుదాడిలో బయటపడ్డ రేవ్‌పార్టీ వ్యవహారం ఆంధ్రా, తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. దానికి కారణం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారే ఎకు (్కవ మంది రేవ్‌పార్టీలో ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 25 మంది యువతులు కూడా ఉండడం చర్చనీయాంశంగా మారింది. బెంగళూరు శివారులోని ఒక ఫాంహౌస్‌లో రేవ్‌పార్టీ చేసుకుంటుండగా బెంగళూరు సిటి క్రైంబ్రాంచ్ పోలీసులు సోమవారం తెల్లవారుజామున దాడి చేసి అయిదుగురును అరెస్ట్ చేశారు. జిఆర్.ఫారంహౌస్‌లో జరిగిన ఈ రేవ్‌పార్టీను హైదరాబాదుకు చెందిన వాసు అనే వ్యక్తి ఏర్పాటుచేశాడు. వీరినుంచి 200ఎండిఎంఎ ట్యాబెట్లు, కొకైన్, ఇతర మాదక ద్రవ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ పార్టీలో దాదాపు 25కార్లులో ఏపీ హైదరాబాదు నుంచి వచ్చిన పలువురు ప్రముఖులు ఉన్నట్లు తెలిసింది.ఇందులో ఆంధ్రప్రదేశ్ ఎంఎల్ఎ ఒకరి కారుపాస్ కూడా లభ్యమైంది.హోసూరు అత్తిబెలె ప్రాంతానికి దగ్గరలో ఉన్న ఈ జిఆర్‌ఫారమ్‌హౌస్‌లో రేవ్ పార్టీ జరుగుతుందని సిసిబి పోలీసులకు కచ్చితమైన సమాచారం అందటంతో దాడి చేశారు.దాదాపు 100మంది ఈ పార్టీలో పాల్గొన్నారు.వీరంతా మాదక ద్రవ్యాలు తీసుకుని పార్టీలో ఊగిపోతున్నారని పోలీసులు తెలిపారు.ఈ రిసార్టులో మాదక ద్రవ్యాల సేవనం పట్ల అనుమానంపైన సిసిబి పోలీసులు పోలీసు జాగిలాలతో సోదాలు నిర్వహించారు.

సన్‌సెట్ టు సన్‌రైజ్ విక్టరీ పార్టీ : రేవ్‌పార్టీ నిర్వాహకులు సన్‌సెట్ టూ సన్‌రైజ్ విక్టరీ పేరిట విందు మందు డ్రగ్స్ సేవనం పార్టీను ఏర్పాటు చేయగా ఈ సమాచారం అందుకున్న బెంగళూరు సిటీ క్రైం బ్రాంచ్ డిసిపి శ్రీనివాస్‌గౌడ నాయకత్వంలోని పోలీసు బృందాలు ఫారంహౌస్‌పైన దాడిచేశారు. డ్రగ్‌పెడ్లర్ మరియు అయిదుమంది అరెస్టు : ఫారంహౌస్‌లో జరిగిన రేవ్‌పార్టీకు డ్రగ్స్‌ను సరఫరా చేసిన ఒక డ్రగ్‌పెడ్లర్‌ను అతడితో సంబంధం ఉన్న మరో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు.కాగా జిఆర్ ఫారం హౌస్‌లో రేవ్‌పార్టీకు హాజరైన 25మంది యువతులతో పాటు 100మందిని సిసిబి పోలీసులు అదుపులోనికి తీసుకుని విచారణ జరుపుతున్నారు. ఈ రేవ్‌పార్టీలో తెలంగాణలోనిహైదరాబాదు,తదితర ప్రాంతాలకు చెందినవారితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు బడావ్యక్తుల కుమారులు సినీ తారలు,మరియు పారిశ్రామిక వేత్తలు ఉన్నారని పోలీసులు తెలియజేశారు. బెంగళూరు నగరంలో గత వారం పదిహేను రోజులుగా వివిధ ప్రాంతాల్లో పలువురు నైజీరియన్ ప్రజలను అదుపులోనికి తీసుకున్న సిసిబి పోలీసులు వారిచ్చిన సమాచారం మేరకు బెంగళూరు శివారు ఎలక్ట్రానిక్ సిటీ ఏరియాలో రేవ్ పార్టీ జరుగుతుందని పసిగట్టి పోలీసులు దాడి జరిపారు.దీనికి హాజరైన ప్రముఖుల వివరాలను ఇతరుల సమాచారాన్ని సిసిబి పోలీసులు సేకరిస్తున్నారు.

# చత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

## సిఆర్పీఎఫ్ జవాన్ మృతి, మరొకరికి తీవ్రగాయాలు

### కొమ్నా పోలీసు స్టేషన్ పరిధిలో ఘటన



**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ - ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని కొమ్నా పోలీసు స్టేషన్ పరిధిలోని సునాబేడా అటవీ ప్రాంతంలో ఆదివారం రాత్రి సెర్చ్ ఆపరేషన్ కోసం బలగాలు బయలు దేరగా మావోయిస్టులు తారసపడడంతో మావోలకు మధ్య బలగాలకు మధ్య భీకల ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో సీఆర్పిఎఫ్ జవాన్ ఒకరు మృతిచెందగా, ఒడిశాలోని సుప్పాడ జిల్లా స్పెషల్ ఆపరేషన్ గ్రూప్‌కు చెందిన ప్రకాష్‌సాయి అనే మరొక జవాన్‌కు బుల్లెట్ గాయమై అతని మెడలో ఇరుకుపోయింది. ప్రాణాపాయస్థితిలో ఉన్న గాయపడిన జవాన్‌ను తోటి జవాన్లు జిల్లా ఆసుపత్రికి తరలించగా.. రాత్రి నుంచి ప్రారంభమైన ఎదురుకాల్పులు ఇప్పటికి కొనసాగుతున్నట్లు సమాచారం. మరింత ప్రాణనష్టం జరగవచ్చని తెలుస్తోంది.

# వాతావరణం ఇక ప్రజల అరచేతిలో

## 'మేఘదూత్'తో రానున్న నాలుగురోజుల వాతావరణం తెలుస్తుంది

### డామిన్ యాప్‌తో పిడుగుపాటు అప్రమత్తత

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త :** నీటిపారుదలరంగం ఇంజనీర్లకు, రైతులకు వాతావర్ణంలోని మార్పులను ఎప్పటికప్పుడు అంచనవేసేందుకు వాతావర్ణ సమాచారం అరచేతిలో అందుబాటులో ఉంచుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. మేఘదూత్ యాప్‌తో వర్షాపాతం, గాలిలో తేమ, గాలివేగం, గాలివీచే దిక్కు వంటి అంశాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు అంతే కాదు రానున్న నాలుగు రోజులలో వాతావర్ణం ఎలా ఉంటుందో కూడా సంభావ్యత కూడ మదింపు చేసుకొనే అవకాశం ఉంటుంది. రెయిన్ అలారమ్ వల్ల వాతావర్ణంలోని ఉష్ణోగ్రత మేఘావృతం, మనం నివసించే ప్రాంతంలో వర్షసూచనలు ఎక్కడెక్కడ ఎంత వర్షాపాతం నమోదు కాబోతున్నాయో తెలుసుకొనే అవకాశం ఉంది. డామిన్ యాప్‌తో పిడుపాటు అప్రమత్త మెరుపు హెచ్చరికలు చేస్తుంది, పిడుగుపాటుకు గురైన వ్యక్తికి చేయాల్సిన ప్రాథమిక ఆరోగ్య చికిత్స కూడా అందులో పొందుపరిచారు. వాతారణంలోని మార్పులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించడంతో దీనిని ఉపయోగించుకొని మెరుపులు ఉరుములు నుంచి రక్షించుకొనే అవకాశం వచ్చింది. కేంద్ర ఎర్త్‌సైన్స్ మంత్రిత్వశాఖ రూపొందించిన ఈ యాప్ బహుళ ప్రయోజకరంగా ఉంది ఆండ్రాయిడ్ మొబైల్ ప్లేస్టోర్‌లో వెళ్లి ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలి అప్పుడు వాతావరణం కోసం ఇక ఎవరిని సంప్రదాదించాల్సిన అవసరం లేకుండా పోతుంది.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL- II
1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD
O.A. No. 533 of 2023
ICICI Bank Ltd. ...Applicant
AND
Golla Krishna And others ...Defendant
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Mr. Abhishek Kumar Yadav
S/o. Rajkishore Yadav, Age : 27 years, Occ: Doctor, R/o. 3-11-77, Near Dharma Kiran Government Homeopathy Hospital, Ramanhapur Colony, Ramanthapur, Hyderabad- 500 013, Telangana State. ...Defendants No.2
2. Smt. Golla Vijaya
D/o. GangaramTodapanuri, Age : 51 Years Occ: House Wife R/o. 2-45/A, Near Hanuman Temple, Malthumeda, Gollingal, Nagireddy Pet Mandalam, Nizamabad- 503 108, Telangana State. ...Defendants No.3
Please take the summons in the above **O.A. No. 533 of 2023** filed by the Applicant for Recovery of money of **Rs. 58,46,676/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA" Telugu Daily, Hyderabad District** Edition newspaper and posted the matter to **19.06.2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **19.06.2024** at **10:30 am** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad- 500 001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this **29th Day of April, 2024.**
(By order of the Court)
Asst. Registrar
Debts Recovery Tribunal- II
Hyderabad

# నేటితో ముగియనున్న 10 వర్సిటీల విసిల పదవీకాలం

## ఇన్‌ఛార్జిలుగా ఐఎఎస్‌లా?.. పాత విసిలకే అవకాశం ఇస్తారా?

## నేడు ఉత్తర్వులు వచ్చే అవకాశం

## నెలాఖరు వరకు విసిల నియామకం!

## 10 విసి పోస్టులకు 1,382 దరఖాస్తులు

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాల ఉపకులపతుల(వీసీ) పదవీ కాలం నేటి(మే 21 మంగళవారం)తో ముగియనుంది. రేపటి నుంచి రెగ్యులర్ వీసీల నియామకం జరిగే వరకు ఇన్‌ఛార్జ్ వీసీలను నియమించనున్నారు. అయితే ఇన్‌ఛార్జ్ వీసీలుగా ఐఎఎస్ అధికారులను నియమిస్తారా? లేకపోతే ప్రస్తుతం ఉన్న వీసీలనే రెగ్యులర్ వీసీలు వచ్చే వరకు ఇన్‌ఛార్జులుగా కొనసాగిస్తూ ఉత్తర్వులు ఇస్తారా? అనేది సందిగ్ధంగా మారింది. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న వీసీల్లో కొందరిపై అవినీతి ఆరోపణలు రావడంతో పాటు ఇతర అక్రమాలకు పాల్పడ్డారనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారిని ఇన్‌ఛార్జులుగా కొనసాగించే కంటే ఐఎఎస్‌లకే ఇన్‌ఛార్జులుగా ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు నేడు విడుదల కానున్నాయి.


కొత్త వీసీల కోసం 9 యూనివర్సిటీలకి సంబంధించి సెర్చ్ కమిటీలను ఇప్పటికే నియమించారు. సెర్చ్ కమిటీల సమావేశాలను నిర్వహించి వీసీ పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ముగ్గురి పేర్లను సెర్చ్ కమిటీకి ప్రతిపాదించనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ, శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, జేఎన్ఏఎఫ్ఏ లకు సెర్చ్ కమిటీలను నియమించారు. కాకతీయ యూనివర్సిటీకి సెర్చ్ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంది. కాకతీయ యూనివర్సిటీకి రెగ్యులర్ విసి లేకపోవడంతో సెర్చ్ కమిటీని నియమించలేదు.

10 యూనివర్సిటీల్లో వీసీల పోస్టులకు 1382 దరఖాస్తులు వచ్చాయి. ఉస్మానియాకి 193, కాకతీయ 149, పాలమూరు 159, మహాత్మా గాంధీ 157, శాతవాహన 158, తెలంగాణ యూనివర్సిటీ 135, శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 66, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ 208, జేఎన్‌టీయూ హెచ్ 106, జేఎన్ఏఎఫ్ఏకి 51 దరఖాస్తులు కలిపి మొత్తం 1382 దరఖాస్తులు వచ్చాయి.

# చివరి రోజుల్లో నా తల్లికి ప్రభుత్వాసుపత్రిలోనే చికిత్స

## ఆ తల్లి ఆశీస్సులు లేకుండానే నేటి ఎన్నికల్లో పోటీ చేస్తున్నా

### ఉద్వేగానికి లోనయిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మే 20:** ప్రతి ఎన్నికల సమయంలో తాను తనతల్లి పాదాలు తాకి ఆశీర్వాదం తీసుకునేవాడినని, కానీ 2022లో ఆమె కన్నుమైసిన తర్వాత మొట్టమొదటిసారి తన తల్లి ఆశీస్సులు లేకుండా ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రధానిమోడీ ఉద్వేగానికి గురయ్యారు. కానీ తనకు ఈరోజు 140 కోట్లమంది భారతీయులు, లక్షలాదిమంది తల్లుల దీవెనలు ఉన్నాయని, వారునాపై చూపే అభిమానం ప్రేమలే అండగా ఉన్నాయని అన్నారు. తన తల్లిహీరాబెన్‌ను గుర్తుచేసుకున్న ప్రధాని ఆమె సాధారణ జీవనం గడిపారని, చివరిరోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స పొందారని వివ రించారు. ఒక వార్తా సంస్థతో ముచ్చటించిన మోడీ బ్రాండ్ అంటే ఏమిటో అది ఎలా పనిచేస్తుందో తన కు తెలియదని, ప్రజలు నా జీవితం, పని తీరును చూస్తున్నారని, 13 యేళ్ల ముఖ్య మంత్రిగా పనిచేసా. పదేళ్లప్రధానిగా ఉన్నానని చెపుతూ దేశానికి బ్రాండ్ అవసరం లేదని, నా జీవితం కొంతవరకూ భిన్నంగా ఉంటుందని తెలుసుకోవచ్చున్నారు. తాను గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలో దుస్తుల విషయంలో మాజీ సీఎంతనపై ఆరోపణ చేసారని, మోడీకి 250 జతల దుస్తులు న్నాయంటూ మాజీ సీఎం అమర్‌సింహ్‌చౌదరి ఆరోపించారని గుర్తుచేసుకున్నారు. తన రాజకీయ జీవితంలో ఇదే పెద్ద ఆరోపణ అని అయితే నాపై వచ్చినఅరోపణలను అంగీకరిస్తున్నట్లు ఒక బహిరంగ సభలో చెప్పానన్నారు. రూ.250 కోట్లుదోచుకునే ముఖ్యమంత్రి కావాలా. 250 జతల దుస్తులున్న ముఖ్యమంత్రి కావాలా అని ప్రజలను ప్రశ్నించానని, ప్రజలు మాత్రం 250 జతల దుస్తులున్న సీఎం పనిచేస్తాండంటూ ముక్తకంఠంతో నినాదాలుచేసారని, ఆ తర్వాత నాపై ఆరోపణలుచేసేందుకు ప్రత్యర్థులు సాహసించలేదన్నారు.

## హిమాచల్‌లో కంగనారనౌత్‌కు చేదు అనుభవం

**మండలి(హిమాచల్), మే 20:** రాష్ట్రంలోని మండి నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి కంగనా రనౌత్‌కు చేదు అనుభవం ఎదురయింది. ఎన్నికల ప్రచారంలోభాగంగా సోమవారం లాహౌల్, స్పితి జిల్లాలోని కాజాకు వెళ్లిన కంగనా వాహనాన్ని అక్కడి కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. నల్లజెండాలుప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కంగనా వెంట హిమాచల్ మాజీ సీఎం ప్రతిపక్షనేత జైరామ్‌ఠాకూర్ కూడా ఉన్నారు. అయితేకంగనా వాహన శ్రేణికి అడ్డువచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులుఅ డ్డు తప్పించారు. అనంతరం కంగనా, జైరామ్‌ఠాకూర్ సభా స్థలికి వెళ్లి ఆసభలోప్రసంగించారు. మండి లోక్‌సభ స్థానానికి ఏడోదశ ఎన్నికల్లో భాగంగాజూన్ ఒకటిన పోలింగ్ జరుగుతుంది. జూన్4న మొత్తం ఏడుదశల్లో పోలయిన ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడిస్తారు.

# సాధారణంగా టెట్ పేపర్-2 పరీక్ష

## మొదటిరోజు పరీక్షలకు 77.81 శాతం హాజరు

### 74 కేంద్రాల్లో రెండు సెషన్లలో నిర్వహణ

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)- 2024 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. టెట్ పరీక్షలు మొదటిసారి ఆన్‌లైన్లలో నిర్వహించారు. జూన్ 2 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. సోమవారం ప్రారంభమైన టెట్ పేపర్-2 మ్యాథ్స్ అండ్ సైన్స్ పేపర్ సాధారణంగానే ఉన్నట్టు అభ్యర్థులు తెలిపారు. కొత్త పాఠ్యపుస్తకాల నుంచే ప్రశ్నల సరళి ఉన్నట్టు చెప్పారు. తెలుగులో గ్రామర్, కవుల గురించిన ఎక్కువ ప్రశ్నలు వచ్చినట్టు, సైకాలజీలో సాధారణంగానే ప్రశ్నలు వచ్చినట్టు తెలిసింది. ఎప్పటిలాగేనే ఇంగ్లీష్ నుంచి కాస్త కఠిన ప్రశ్నలు వచ్చినట్టు, ఇక ప్రధానంగా మ్యాథ్స్ అండ్ సైన్స్‌కి సంబంధించి అన్ని తరగతుల నుంచి ప్రశ్నలు వచ్చినట్టు అభ్యర్థులు చెబుతున్నారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. మొదటి రోజు పరీక్షలకు 77.81 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు టెట్-2024 కన్వీనర్ రాధారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 74 కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో మ్యాథ్స్ అండ్ సైన్స్ పరీక్షలను నిర్వహించినట్టు తెలిపారు. ఉదయం సెషన్‌కి 74 కేంద్రాల్లో 17,231 మందిని కేటాయించగా వారిలో 13,110 మంది హాజరయ్యారు. మొదటి సెషన్‌కి 76.08 శాతం మంది హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌కి 17,205 మందిని కేటాయించగా..వారిలో 13,686 మంది పరీక్షలకు హాజరయ్యారు. రెండో సెషన్‌కి 79.55 శాతం మంది హాజరయ్యారు. ఓవరా ల్‌గా మొదటిరోజు 34,436మందికి గానూ 26,796 మంది హాజరు కాగా.. మరో 7640 మంది హాజరు కాలేదు. మొత్తంగా మొదటిరోజు77.81 శాతం మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. టెట్ పరీక్షల సరళిని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఉదయం సెషన్‌లో హైదరాబాద్‌లోని పరీక్షా కేంద్రంలో పరిశీలించారు.

# చార్‌ధామ్ యాత్రలో ఇప్పటివరకూ 14 మంది మృతి



**డెహ్రాడూన్, మే 20:** ఉత్తరాఖండ్‌లో అత్యంత పవిత్రంగా జరిగే చార్‌ధామ్ యాత్రలో ఇప్పటి వరకూ 14 మంది మృతిచెందినట్లు తేలింది. ఈనెల 10వ తేదీనుంచి ప్రారంభించిన ఈ యాత్రకు దేశం నలుమూలలనుంచి లక్షలాదిగా యాత్రీకులు తరలివస్తున్నారు. అందుకు తగినట్లుగా ఏర్పాట్లు లేవని భక్తులు తీవ్ర నిరసన కూడా వ్యక్తంచేస్తున్నారు. దీనికితోడు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని అధికారులు ప్రకటించడం, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కూడా సక్రమంగా జరగడంలేదని భక్తులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి ధామ్‌లలో భక్తుల రద్దీకూడా రోజురోజుకూ పెరుగుతోంది. గంగోత్రి యమునోత్రి ధామ్‌లోనే మొత్తం 14 మంది భక్తులు మృతిచెందారు. యమునోత్రి యాత్రలో గుజరాత్; మహారాష్ట్రకు చెందిన మరో ఇద్దరుభక్తులు మృతిచెందారు. ఈ మరణాలన్నీ గుండెపోటు కారణంగానే సంభవించాయని చెపుతున్నారు. ఐదారురోజులుగా వేచి ఉంటున్నా రిజస్ట్రేషన్ జరగడంలేదని భక్తులు బోర్డు నిర్వాకంపై మండిపడుతున్నారు.

# ఇసెట్-2024లో 95.86 శాతం అర్హత

## జూన్ 2 నుంచి కౌన్సెలింగ్

### ఫలితాలను ప్రకటించిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కోర్సుల్లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్- 2024 ప్రవేశ పరీక్షలో 95.86 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. గత ఏడాది కంటే ఎక్కువ మంది అర్హత సాధించారు. గత ఏడాది 93.07 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించగా.. ఈ ఏడాది రాసిన వారిలో 95.86 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఈసెట్ కౌన్సెలింగ్‌ను జూన్ 2 నుంచి నిర్వహించనున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. ఇసెట్-2024 ఫలితాలను సోమ వారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాల యంలో ఆయన విడుదల చేశారు. ఈ కార్య క్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, ఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, ఉన్నత విద్యా మండలి ఇన్‌ఛార్జ్ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. పాలిటెక్నిక్‌లో ఇంజనీరింగ్ డిప్లమాను పూర్తి చేసిన వారు.. నేరుగా ద్వితీయ సంవత్సరం ఇంజనీరింగ్ కోర్సులో చేరడం కోసం ఈసెట్ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈసెట్-2024 పరీక్ష కోసం రెండు తెలుగు రా ష్ట్రాల్లో 99 కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రం లో 92 పరీక్షా కేంద్రాలను, ఆంధ్రప్రదేశ్‌లో 7 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు 24,272 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 23,330 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 22,365 మంది అర్హత సాధించారు. మొత్తం 11 సబ్జెక్టుల్లో ప్రవేశాలకు పరీక్షను నిర్వహించారు. 10 సబ్జెక్టులకు సంబంధించి గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టులుగా నిర్వహించారు. మొత్తం 200 మార్కులకు పరీక్షను నిర్వహించారు. రాష్ట్రంలోని సుమారు 176 ఇంజనీరింగ్ కాలేజీల్లో 10 శాతం సీట్లతో సుమారు 9వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి కాకుండా మరో 8 వేల నుంచి 9వేల వరకు మిగిలిపోయిన సీట్లు కూడా కలిపి జూన్ 2 నుంచి కౌన్సెలింగ్‌ను సుమారు 20వేల సీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు.

# అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో నలుగురు ఐసిస్ ఉగ్రవాదులు అరెస్టు



**అహ్మదాబాద్, మే 20:** ఐసిసి ఉగ్రవా దులుగా అనుమానిస్తున్న నలుగురు వ్యక్తులను ఎటిఎస్ స్క్వాడ్ అరెసు చేసింది. గుజరాత్‌లోని అహ్మదా బాద్ ఎయిర్‌పోర్టులో వారిని అరెస్టుచేసారు. వీరు నలుగురుకూడా శ్రీలంక జాతీయు లని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఎయిర్‌పోర్టుకు బాంబు హెచ్చరిక అందిన తర్వాత గుజరాత్‌లోని యాంటీ టెర్ర్ స్క్వాడ్ ఈ అరెస్టులుచేయడం గుజరాత్‌లో ఐసిస్ ఉగ్రవాదుల అలికిడిపెరిగిందని తెలుస్తోంది. ఈ నలుగురు వ్యక్తులు కూడా తమను తీసుకెళ్లే వ్యక్తికోసం ఎయిర్‌పోర్టులో వేచి ఉన్నట్లు తెలుస్తోంది. వారి ఫోన్‌ల నుంచి ఎవరితో చర్చించారో ఆ చాట్‌లను కూడా రికవరీచేసారు. పాకిస్థాన్‌లోని ఏజెంట్లు ఈ నలుగురికి దాడులు చేసేందుకుగాను ఆయుధాలు పంపిస్తామని హామీలిచ్చారు. వాటికోసం సంబంధిత వ్యక్తికోసం ఎదురుచూస్తున్న తరుణంలోనే ఈ నలుగురు ఎటిఎస్ సిబ్బందికి పట్టుబడ్డారు. శ్రీలంక నుంచి చెన్నై మీదుగా అహ్మదాబాద్‌కు ఈనలుగురు చేరుకున్నారు. వారి టార్గెట్ ప్రాంతానికి చేరుకునే లోపే వారు నలుగురు కూడా అరెస్టు కావడం గమనార్హం.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL- II
1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD
O.A. No. 906 of 2023
ICICI Bank Ltd. ...Applicant
AND
Bandari Mallikarjun ...Defendant
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Bandari Mallikarjun
S/o. Bandari Krishnaiah
Age : 36 years, Occ. Business
H.No. 3-27, Bharathnagar Colony
Ghanpur Mandal
Mahaboobnagar District- 509 380
Phone: 9666784647
2. Akula Gan+gadhar
S/o Akula Anjaiah
Age : 41 years, Occ. Business
Plot No. 78, Sri Krishna Nagar
Colony Hyderabad- 500 070
Mobile : 9866465779 ...Defendants
Please take the summons in the above **O.A. No. 906 of 2023** filed by the Applicant for Recovery of money of **Rs.41,30,675.58/- Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA" Telugu** daily newspaper and posted the matter to **24-06-2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **24-06-2024** at **10:30 am** at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad- 500 001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this **6th Day of May, 2024.**
(By order of the Court)
Asst. Registrar
Debts Recovery Tribunal- II
Hyderabad

# ఉత్కంఠ రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు

## ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు లొంగుబాటు ముందా? రెడ్‌కార్నర్ నోటీసు ముందా?

### కేసును జూబ్లీహిల్స్ పిఎస్‌కు మార్చడం లేదు: డిసిపి

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతూ ఉత్కంఠ రేపుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, ఆరవ నిందితుడుగా వున్న మీడియా అధినేత శ్రవణ్ రావు అమెరికా నుంచి భారత్‌కు వచ్చి పోలీసులకు లొంగిపోతున్నట్లు ఓవైపు వార్తలు వస్తుండగా దీనిని పోలీసు అధికారులు గమనిస్తూనే వీరిపై రెడ్ కార్నర్ నోటీసుల జారీకి సిబిఐ ద్వారా ఇంటర్‌పోల్‌కు లేఖ రాయించా రు. ఈ నేపథ్యంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు ముందుగా లొంగిపోతారా...? వీరు లొంగిపోవడానికి ముందే రెడ్ కార్నర్ నోటీసు జారీ అవుతుందా అనేది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసును జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌కు మారుస్తున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని పశ్చిమ మండల డిసిపి వి జయ్ కుమార్ తెలిపారు.

రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపి, పోలీసు శాఖలో తీవ్ర కలకలం రేకెత్తించిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ విచారణ నెల రోజులుగా పెద్దగా పురోగతి లేకున్నా ఉత్కంఠ మాత్రం రేకెత్తిస్తూనే వుంది. గత మార్చి నెల మొదటి వారంలో వెలుగు చూసిన ఈ కేసులో మొదట ఎస్ఐబి మాజీ డిఎస్‌పి ప్రణీత్ రావు, ఆ తరువాత అద నపు ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, అనంతరం టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు అరెస్టవడం తెలిసిందే. వీరిని కొన్ని రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని విచారించిన తరువాత ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు నలుగురిని చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. వీరంతా ప్రస్తుతం జైల్లోనే వున్నారు. కాగా రాధాకిషన్ రావుకు మాత్రం కరీంనగర్‌లో చికిత్స పొందుతున్న తన తల్లిని చూసేందుకు కొన్ని గంటల పాటు మధ్యంతర బెయిల్‌ను కోర్టు మంజూరు చేసింది. ఇదే సమయంలో నలుగురు అధికారుల రెగ్యులర్ బెయిల్‌ను రెండుసార్లు కోర్టు కొట్టివేసింది. ఇక ఈ కేసు విచారణలో వెలుగుచూసిన అంశాలన్నీ ప్రభాకర్ రా వు, శ్రవణ్ రావులపై వేలెత్తి చూపాయి. అయితే ఈ కేసు వెలుగు చూసే సమయానికి ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు అమెరికాకు వెళ్లిపోయారు. వీరితో పాటు అమె రికాకు వెళ్లిన రాధాకిషన్ రావు కేసు విచారణ నిమిత్తం మార్చి నెలలోనే పోలీసుల ఎదుట లొంగిపోగా ఆయనను వెంటనే అరెస్టు చేసి, కస్టడీలోకి తీసుకుని విచారణ చేశాక జైలుకు తరలించారు. రాధాకిషన్ రావు లొంగిపోయినట్లే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు కూడా లొంగిపోతారని ఈ కేసును విచారించిన పశ్చిమ మండల పోలీసులు భావించినా వారిద్దరు అమెరికా నుంచి రాలేదు. వారిద్దరిని లొంగిపోయేలా చేసేందుకు హైదరాబాద్‌లో వున్న బంధువులపై ఒత్తిడి తెచ్చినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ క్రమంలోనే వీరి అరెస్టు కోసం వారెంట్ జారీ చేయాలని నాంపల్లి కోర్టును పోలీసులు కోరి సఫలమయ్యారు. అయితే తమ అరెస్టుకు వారెంట్ ఇవ్వవద్దని అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు కోర్టును కోరారు. ఈ విషయమై వీరిద్దరు తమ న్యాయవాదుల చేత ప్రత్యేకంగా పిటిషన్లు వేయించినా కోర్టు పరిగణలోకి తీసుకోకుండా అరెస్టు వారెంట్ జారీ చేసింది. దీని తరువాత ఈ వారెంట్‌కు సంబంధించిన సమాచారాన్ని సిఐడి ద్వారా సిబిఐకి పంపిన పోలీసులు అక్కడి నుంచి రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యేలా చూసేందుకు ఫ్రాన్స్‌లోని ఇంటర్‌పోల్ కా ర్యాలయానికి పంపడంలోనూ సఫలమయ్యారు. మొత్తం మీద ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యేలా చూడడంలోనూ పోలీసులు విజ యం సాధించారు. రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయడం ఇంటర్ పోల్ అధికారుల పని అవడంతో వారు ఎప్పుడు జారీ చేస్తారనేది చూడాల్సి వుంది. పోలీసుల వద్ద వున్న సమాచారం ప్రకారం వారం పది రోజుల్లోనే ప్రభాకర్ రావు, శ్రవ ణ్ రావులకు రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యే వీలుంది. అయితే తమపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయితే ఒక రకంగా ఇది అవమానకరం అవడంతో అంతకన్నా ముందే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు లొంగిపోతారనే ప్రచారం కూడా వుంది. ఇదే విషయమై ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు తమకు పరిచయం వున్న పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడినట్లుగా తెలుస్తోంది. మొత్తం మీద ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు రెడ్ కార్నర్ నోటీసు ముందుగా జారీ అవుతుందా...? లేదా ఇది జారీకన్నా ముందే వారు పోలీసులకు లొంగిపోతారా...? అనేది ఉత్కంఠగా మారింది. రెడ్ కార్నర్ నోటీసు జారీ అయితే సిబిఐ పోలీసులు అమె రికా వచ్చి అరెస్టు చేసే అవకాశాలున్నాయి. అంతకన్నా ముందే ఇంటర్ పోల్ అధికారులు అమెరికా అధికారులకు సమాచారం ఇస్తే అక్కడి అధికారులు వీరిని బలవం తంగా భారత్‌కు పంపే వీలుంది. అదే జరిగితే వీరిని అమెరికాలోని ఏ విమానాశ్రయంలో వచ్చినా అరెస్టు చేసే వీలుంది. ఒకవేళ అక్కడి నుంచి ఎలాగోలా తప్పించు కుని భారత్‌కు వచ్చినా ఇక్కడ కూడా వారు ఏ విమానాశ్రయంలో దిగినా అరెస్టు చేసే వీలుంది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను జూబ్లీహిల్స్ పోలీసు స్టేష న్‌కు మారుస్తున్నట్లు సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను పశ్చిమ మండల డిసిపి విజయ్ కుమార్ ఖండించారు. ఇవన్నీ అవాస్తవాలని ఆయన వెల్లడించారు.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020
Case No. OA.79/2024
(Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of Rules 5 of RDBI Rules, 1993.
Between:
State Bank of India, Stressed Assets Recovery Branch, Siripuram Junction, Balaji Nagar, Administrative Unit, Visakhapatnam, Rep.by it's Chief Manager ... Applicant
And :
Smt. Rajyalakshmi Dhullipalla ... Defendant
To,
**Smt. Rajyalakshmi Dhullipalla,** W/o. Hemanth Kumar, D.No.15-21-32 to 37, Flat No.205, Dharmasastha Marvel Apartment, Balaji Nagar, Kukatpalli, Hyderabad - 500072.
SUMMONS TO THE DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS, **OA -79/2024** filed was listed before Hon'ble Presiding Officer/ Registrar on **31/05/2024.**
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, **OA-79/2024** filed against you for recovery of debts of **Rs.23,67,382,87 Ps** (Application and copies of document enclosed) In accordance with Sub-Section (4) of the Sec 19 of the Act you the defendant are directed as under:-.
(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets or other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **31-05-2024** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.
**Given under my hand and the seal of this Tribunal on this 24th May, 2024**
Sd/- Signature of the Officer
Authorised to issue summons

వార్త

మన జీవితం మనం చేసిన పనులను బట్టి అంచనా వేస్తారు. కానీ జీవించిన కాలాన్ని బట్టి కాదు.

-ఎ.బెర్గ్

# సేద్యానికి ముప్పుతెస్తున్న నకిలీలు

బాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లింది. ఆందోళనబాట పడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లికుళ్లి మనసులోనే బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారే తప్ప తమను మోసం చేసిన వారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ కర్మకు తామే బాధపడుతూ మౌనరోదనతో ఇంటిముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో తమకు జరిగినా, జరుగుతున్న నష్టాలను బయటి ప్రపంచానికి తెలియచేసేందుకు రోడ్లపైకి రావడం ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు చేస్తున్నారు. తెలంగాణలో ఇటీవల రబీ పంటకు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, అకాల వర్షాలు తోడుకావడంతో రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. లక్షలాది రూపాయల విలువైన ధాన్యం నీటిపాలైపోయింది. మరికొన్ని ప్రాంతాల్లో తడిసి ముద్దగా మారిపోయాయి. తడిసిన ధాన్యాన్ని కొనేందుకు దళారులు అంతగా ముందుకు రాకపోవడం, వచ్చినా సరైన ధర ఇవ్వకపోవడంతో రైతులు రోడ్డెక్కుతున్నారు. ధర్నాలు చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించి తెచ్చిన పంటలను మార్కెట్ యార్డులో నిల్వచేసిన తర్వాత నీటిపాలు కావడంతో రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. రైతుల సంక్షేమం కోసమే ఉన్న మార్కెట్ కమిటీలు కనీసం టార్పాలియన్ లాంటివి ఇచ్చి రైతుల ధాన్యాలను వర్షం నుండి కాపాడలేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా, ఒకటేమిటి ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. దళారీ వ్యవస్థను రూపుమాపుతామని రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఎన్నోసార్లు పాలకపెద్దలు హామీలు గుప్పిస్తున్నా అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. అందుకే విత్తేదగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లో మోసం జరుగుతున్నాయి. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఖరీఫ్ సీజన్ ఆరంభం కాబోతున్నది. దేశవ్యాప్తంగా వర్షాలకు ఆధారమైన నైరుతీ రుతుపవనాలు ఈసారి ఆశావాహమైన రీతిలో ముందుకు కదులుతున్నాయి. ఈసీజన్‌లో వర్షాలు సాధారణం కంటే ఎక్కువగానే కురుస్తాయని భారత వాతావరణశాఖ ఆదివారం వెల్లడించింది. ఇప్పటికే దక్షిణ బంగాళాఖాతం మీదుకు అండమాన్ నికోబార్ దీవులకు చేరుకున్నాయని ఆ శాఖ వెల్లడించింది. నైరుతీ రుతుపవనాలు ఆదివారం మాల్దీవులు, కొమెరన్ ప్రాంతం, దక్షిణ బంగాళాఖాతం, నికోబార్ దీవులకు, దక్షిణ అండమాన్ సముద్రంలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఈ నెల చివరి నాటికి రుతుపవనాలు కేరళకు చేరుకొని ఆ తర్వాత దేశవ్యాప్తంగా విస్తరిస్తాయని అంచనా వేస్తున్నది. ఇలా ముందుగా నైరుతీరుతుపవనాలు కేరళకు రావడం ఇది మొదటిసారి కాదు. గత ఒకటిన్నర దశాబ్దపు చరిత్రపరిశీలిస్తే 1918లో చాలా ముందుగా మే11న రుతుపవనాలు కేరళను తాకాయి. అత్యంత ఆలస్యంగా 1972జూన్ 18న ప్రవేశించాయి. మనదేశంలో సాగయ్యే పంటల్లో యాభైరెండు శాతానికిపైగానైరుతీ రుతుపవనాల మీదనే ఆధారపడి పండుతాయి. ఈసారి వాతావరణ శాఖ శాస్త్రజ్ఞుల అంచనా ప్రకారం ఎంతో ముందుగానే సాగుకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉంది.పంటకు విత్తనాలే మూలం. ఆ విత్తనాలు సకాలంలో నాణ్యమైనవి అందించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. యేటా ఎందరో రైతులు నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసపోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. మరోకపక్క ఈ నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని పిడిచట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు వెనుకాడమని కూడా పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినా ఈ నకిలీ విత్తనాల వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. యేడాదియేడాదికి నకిలీ విత్తనాల వ్యాపారం దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. రైతుల అవసరాలను, డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని భారీ ఎత్తున నిల్వలు చేసుకుంటున్నట్లు కూడా సమాచారం అందుతుంది. ప్రతి యేడాది సీజన్ ఆరంభంలో అధికారులు చేస్తున్నదాడుల్లో వేలాది కోట్ల రూపాయల విలువైన నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడుతున్నాయి. నిందితులపై కేసు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈనకిలీ వ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అసలు ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయాధికారులన్నా పాలకులు చేస్తున్న హెచ్చరికలన్నా ఈవ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నా లోపభూయిష్టమైన విత్తనచట్టమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఆచట్టం రైతుల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉంది. ఆ చట్టాన్ని మార్చాలని దాన్ని స్థానంలో పటిష్టమైన కొత్తచట్టం తేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా కొలిక్కిరావడం లేదు. విదేశాల్లో నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసం చేసే దళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి చర్యల కారణంగా చైనా లాంటి దేశాల్లో నకిలీ విత్తనాలు లేవు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి.



సంపదకి అహంకారం తోడైతే అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితం మనిషి నాశనమే.

గోల్డ్‌స్మిత్



ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# ప్రజావాక్కు



### పెరుగుతున్న ధరలను అరికట్టలేమా?

ఇప్పటికే పెరుగుతున్న ఎండలకు తోడునిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు అల్లాడుతున్నారు. రాబోయే రోజుల్లో పలువస్తువుల ధరలు పెరగనున్నట్లుగా ఆర్థిక నిపుణుల సూచనలు సామాన్యుల్లో గుబులు రేపుతోంది. నిత్యావసర వస్తువులధరలు రోజు రోజుకూ పెరుగుతుండటంతో సామాన్య మధ్యతరగతి ప్రజలపై ఆర్థికభారం పడుతోంది. ధరలు నియంత్రించడం కోసం జిల్లాలవారీగా ధరల పర్యవేక్షణ కమిటీ ఉన్నా అధికారులుపట్టించుకోవడంలేదు. బయటిమార్కెట్లో బియ్యం, పప్పులు, కూరగాయలు తదితర వస్తువుల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. కూలీ, నాలి చేసుకుని ప్రతి కుటుంబం ధరలు మంటలకు తట్టుకోలేక సతమతమవుతున్నాయి. ఉప్పు నుంచి పప్పు దాకా నూనె నుంచి కూరగాయల దాకా ఏది పట్టుకున్నా ధరల షాక్ కొడుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అప్పుల ఊబిలో దేశాలు

ఎందుకు ఇండోపసిఫిక్ ప్రాంతం రోజూవార్తల్లో నిలుస్తోంది. ఎందుకు ఏదో ఒక అలజడి రేగుతోంది. అంటే చైనా కవ్వింపు చర్యలు ఒకవైపు, అరుణాచల్‌ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలను తమ దేశపు మ్యాపులలో చూపుతూ వికృత ఆనందం పొందడం నుంచి నేపాల్‌కూడా అరుణాచల్‌ప్రదేశ్‌లోని లింపియాదురా, లిపులేక్ ప్రాంతాలను తమఆధీనంలోకి తీసుకోవడం అనే వికృత చర్యలకు దిగడం చైనా ఆధిపత్యానికి కారణం ఇరాన్ ఇజ్రాయెల్ మంటలు మణిపూర్‌ని తాకడంలో చైనా తాలూకు ఆధిపత్య ధోరణి చూడొచ్చు. ఇప్పుడు ప్రపంచ రాజకీయాలు అన్ని అమెరికావైపు చైనా వైపు అన్న ధోరణిలో సాగుతున్నాయి.

-భారత అవినాష్, జనగామ

### ఇప్పటికైనా జరిగేనా?

వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ కొరకు ఎన్నికల ముందు 114జి.ఓ తెచ్చిదాదాపు అన్నిశాఖల ఒప్పందఉద్యోగుల సర్టిఫికేట్స్ వగైరా ఒరిజినల్స్ వెరిఫై చేసిన వాటిలో మెడికల్ డిపార్టుమెంట్, మరికొన్ని శాఖలలో సుమారు మూడు వేల పైచిలుకు క్రమబద్ధీకరణ చేసి ఏకారణం చేతనో మిగతా శాఖలలో క్రమబద్ధీకరణను నిలిపివేశారు.

-డా. దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### రేషన్ కార్డుల్లో పిల్లల పేర్లు చేర్చండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కుటుంబాల సర్వే నిర్వహించి కుటుంబ యజమాని, కుటుంబ యజమానురాలు, వారి పిల్లలు ఆడ, మగ వారి వయసుల వివరాలతో 2024వ సంవత్సరంలో నూతన రేషన్ కార్డులలో పిల్లల పేర్లు కూడా చేర్చాలి. గత కొన్ని సంవత్సరాల నుండి పిల్లల పేర్లు రేషన్ కార్డులలో చేర్చాలని ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. మీసేవ కేంద్రాలలో కూడా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసి సంవత్సరాలు గడుస్తున్నా కూడా పిల్లల పేర్లు రేషన్ కార్డులలో నమోదు కావడం లేదు. కనుక పెండింగ్‌లో ఉన్న పిల్లల పేర్లను రేషన్ కార్డులలో చేర్చాలి. ప్రతిరేషన్ డీలర్ ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ వివరాలు సభ్యుల వివరాలు పిల్లల పేర్లకొత్త రేషన్ కార్డులలో నమోదు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### వారంలో ఒకరోజు ముడతల చొక్కా

మొక్కలునాటడం, ప్లాస్టిక్ కవర్ల నిషేధం, ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించడం మొదలైనవి పర్యావరణ పరిరక్షణ చర్యలు. అయితే ఇటీవల ముడతల చొక్కా ధరించడం కూడా పర్యావరణ పరిరక్షణే అనే ప్రచారం విరివిగా సాగుతోంది. ఐఐటి ముంబాయికి చెందిన ప్రొఫెసర్ చేతన్ సోలంకి ఇస్త్రీ చేయని బట్టలు ధరిస్తూ అవి పర్యావరణానికి ఏ విధంగా ప్రయోజనమో ప్రచారం చేస్తున్నారు. ఒక జత బట్టలు ఇస్త్రీ చేస్తే 200 గ్రాములవరకు కార్బన్ డయాక్సైడ్ విడుదలవుతుందని ఆయన వివరిస్తున్నారు. ఈ ఆలోచనను అమలు చేయడానికి కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రీయల్ రీసెర్చ్ సంస్థ ముందుకొచ్చింది. వారంలో ఒక రోజు ముడతల చొక్కా ధరించడాన్ని పాటించాలని తమ సిబ్బందికి సూచించింది.

-చల్లచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సంప్రదాయాలు మారాలి

భారతదేశంలోని అన్ని దేవాలయాలు, చర్చిలు, మసీదులలో టికెట్ దర్శనం పెట్టాలి. ఆ టికెట్ రేటు మూడు విధాలుగా ఉండాలి. సామాన్యుడికి మధ్యతరగతి వారికి ఉన్నత తరగతి వారికి వేర్వేరు విధాలుగాఉండాలి. దర్శనంకూడా బాహ్యాలయం, అంతరాలయం, స్వామిసన్నిధి అను మూడువిధాలుగా ఉండాలి. అందరూ చదువుకున్నారు. ఒకజాతివాళ్లు, ఒక కులంవాళ్లు మాత్రమే అంతరాలయంలో దేవుడి సన్నిధిలో నిలబడి మంత్రాలు చదువుతూ అతనికి మాత్రమే అర్థమయ్యేలా చదవడం మంచిదికాదు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు ఎటువైపు?

***ఎన్నికలు ముగిసినా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజుకున్న రావణకాష్టం కొనసాగుతూనే ఉంది. ఎన్నికలు ప్రజాస్వామ్య ప్రక్రియలో ఒక భాగం. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం. ఎవరు గెలిచినా, ఎవరు ఓడినా ప్రజాస్వామ్య స్ఫూర్తికి కట్టుబడి ఉండాలి. రాజకీయాల్లో హుందాతనం ప్రదర్శించాలి. రాజకీయాల్లో ప్రభువులు, భృత్యులు అంటూ ఎవరూ ఉండరు. ప్రజల అభిప్రాయాలే ఓటింగ్ రూపంలో నిర్దిష్టమైన కాలానికి తమను పాలించే వారిని నిర్దేశిస్తాయి. కాబట్టి శాశ్వత పాలకులంటూ ఎవరు ఉండరు. ఈ విషయాన్ని అన్ని రాజకీయపార్టీలు గమనించాలి. రాజకీయాల్లో స్థిత ప్రజ్ఞత కనబరచాలి.***



సుంకవల్లి సత్తిరాజు

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో అత్యధిక శాతం ఓటింగ్ జరగడాన్ని రాజకీయ పార్టీల దృక్కోణం నుంచిఆయా పార్టీల ఆలోచనా సరళిని బట్టి కాకుండా, ప్రజాస్వామ్యాన్ని కాంక్షించే ప్రతీఒక్కరూ ఓటరు చైతన్యాన్ని ప్రశంసించక తప్పదు. ఓటు వేయడం బద్ధకంగా మారుతున్న పరిస్థితుల్లో రాజకీయ పార్టీల పట్ల సదాభిప్రాయం లేకపోవడం వలన ఓటింగ్ పట్ల నిర్లక్ష్యం ప్రదర్శితమవుతున్న నేపథ్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో ఓటున్న ప్రజలంతా ఉత్సాహంతో ఈ ఎన్నికల్లో పాల్గొని తమకున్న ప్రజాస్వామ్యస్ఫూర్తిని ప్రతిధ్వనింపచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, విభజిత ఆంధ్రప్రదేశ్‌లోను ఇటీవల జరిగిన ఎన్నికల కంటే మునుపెన్నడూ అధికశాతం ఓటింగ్ నమోదు కాలేదు. ఇటీవల జరిగిన ఎపి ఎన్నికల్లో 81.89 శాతం ఓటింగ్ నమోదు కావడం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల చరిత్రలో ఒక అరుదైన రికార్డును సృష్టించింది. ఇది 2019లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఓటింగ్‌తో పోల్చిచూస్తే 2.09 శాతం అధికంగా ఉన్నట్టు ఎన్నికల అధికారులు వెల్లడించిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 4.41 కోట్ల మంది ఓటర్లుండగా మూడు కోట్ల 33లక్షల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో పురుషుల కంటే మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనడం విశేషం. దేశవ్యాప్తంగా ఏడుదశల్లో జరుగుతున్న ఎన్నికల్లో నాలుగవ దశలో జరిగిన ఎన్నికలు అత్యధిక ప్రాధాన్యత సంతరించుకున్నాయి. నాలుగు దశల ఎన్నికలను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధిక శాతంఓటు నమోదైన రాష్ట్రంగా చరిత్ర సృష్టించింది. ఒంగోలు లోక్‌సభ స్థానంలో అత్యధిక శాతం మంది ఓటింగ్‌లో పాల్గొనగా, విశాఖపట్నం లోక్‌సభ స్థానం ఓటింగ్ శాతంలో చివర స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప శాతం ఓటింగ్ నమోదయిన విశాఖ లోక్‌సభలో స్థానంలో కూడా సుమారు 71శాతం పోలింగ్ నమోదుకావడం అత్యల్ప శాతం ఓటింగ్ జరిగిన స్థానాల జాబితాలో రికార్డుస్థాయిలో ఓటింగ్ శాతం జరిగిన స్థానంగా సంచలనంగా సృష్టించింది. దర్శి అసెంబ్లీ స్థానంలో అత్యధిక శాతం ఓటింగ్ జరగగా, తిరుపతిలో అత్యల్ప శాతం ఓటింగ్ జరిగింది. గత ఎన్నికల్లో జనసేన సుమారు ఆరుశాతం, కాంగ్రెస్ 1.17 శాతం, బిజెపి 0.84 శాతం, వైసిపి 49.95 శాతం, టిడిపి 39.17 శాతం ఓట్లు సాధించాయి. 2019ఎన్నికల్లో తెలుగుదేశం, వైసిపి మేనిఫెస్టోలతో పాటు, ఎన్నికల సమయంలో చోటుచేసుకున్నఅనేక పరిణామాల నేపథ్యంలో వైసిపి సుమారు పది శాతంపైగా వ్యత్యాసంతో టిడిపి నుండి అధికారం హస్తగతం చేసుకున్నది. 2024లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు విశేష ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈ ఎన్నికలు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. వైఎస్ షర్మిల సారథ్యంలోని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నూతన జవసత్వాలు పుంజుకుంటున్నప్పటికీ ఈ ఎన్నికల్లో కడప, లోక్‌సభ, కడప లోక్‌సభ పరిధిలోని కొన్ని అసెంబ్లీస్థానాల్లో మినహా మిగిలిన చోట్ల ఆశించినంత ప్రభావం చూపించకపోవచ్చు. కాని సమీప భవిష్యత్తులో కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్‌లో పుంజుకునే అవకాశాలను తోసిపుచ్చలేం. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో ఎవరు అధికారంలోకి వస్తారు.? అనే విషయంలో భారీ స్థాయిలో బెట్టింగులు జరుగుతున్నాయి. ఎన్నికల్లో వివిధ పార్టీలుఓట్ల కోసం పంపిణీ చేసిన డబ్బుకంటే బెట్టింగుల్లో కాసే డబ్బు అధికంగా ఉందనే వాదన సత్యదూరం కాదు. పెరిగిన ఓటు శాతం బట్టి, ప్రభుత్వ వ్యతిరేకతను బట్టి ఎన్డీయే అలవెన్స్‌ను బట్టితామే అధికారంలోకి వస్తామని తెలుగుదేశం ఢంకా బజాయించి చెబుతుంటే, కొన్ని సర్వేలు కూడా ఆ పార్టీ



అభిప్రాయానికి ఊతమివ్వడం గమనార్హం. ఇక అధికార వైసిపి తాము అమలు చేసిన సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని వాదిస్తున్నది. ఈ ఎన్నికల్లో పెరిగిన సుమారు రెండు శాతం ఓటింగ్, ఉద్యోగ వర్గాల ఒక శాతం పోస్టల్ బ్యాలెట్, గతంలోని జనసేన ఆరుశాతం ఓటింగ్, బిజెపికి చెందిన రమారమి ఒక శాతం ఓటింగ్ వైసిపికి దూరమైన కొన్ని సామాజికవర్గాల ఓటింగ్, ఉపాధి అవకాశాలను ఆశిస్తున్న నూతన యువత, ఉద్యోగ వయోపరిమితి దాటిపోతుందనే ఆవేదనతో పలువురు విద్యావంతులు అధికార వైసిపికి దూరమైనట్టుగా తెలుగుదేశం పార్టీ భావిస్తున్నది. సహజంగా ఉండే ప్రభుత్వ వ్యతిరేక ఓటు కూడా తమకే లాభిస్తుందని, అందువలన తమకే అధికంగా విజయావకాశాలున్నాయని ఆ పార్టీ వాదన. అయితే ఎగ్జిట్‌పోల్ ఫలితాలపై జూన్ 1వ తేదీ వరకు ఇ.సి నిషేధం ఉన్న దృష్ట్యా ఈ పరిస్థితుల్లో మీడియా హౌస్‌లు జూన్ 1వ తేదీ వరకు తాము చెప్పబోయే పోల్ అంచనాలను గుంభనంగా ఉంచుతున్నాయి. ఎన్నికలు ముగిసినా ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాజుకున్న రావణకాష్టం కొనసాగుతూనే ఉంది. ఎన్నికలు ప్రజాస్వామ్య ప్రక్రియలో ఒక భాగం. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం. ఎవరు గెలిచినా, ఎవరు ఓడినా ప్రజాస్వామ్య స్ఫూర్తికి కట్టుబడి ఉండాలి. రాజకీయాల్లో హుందాతనం ప్రదర్శించాలి. రాజకీయాల్లో ప్రభువులు, భృత్యులు అంటూ ఎవరూ ఉండరు. ప్రజల అభిప్రాయాలే ఓటింగ్ రూపంలో నిర్దిష్టమైన కాలానికి తమను పాలించే వారిని నిర్దేశిస్తాయి. కాబట్టి శాశ్వత పాలకులంటూ ఎవరు ఉండరు. ఈ విషయాన్ని అన్ని రాజకీయపార్టీలు గమనించాలి. రాజకీయాల్లో స్థిత ప్రజ్ఞత కనబరచాలి. ఇక తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఈ నెల 13వ తేదీన జరిగిన ఎన్నికల్లో 2019 లోక్‌సభ ఎన్నికలతో పోల్చి చూస్తే సుమారు మూడు శాతం అధికంగా ఓటు నమోదైంది. 65.67 శాతం ఓటింగ్‌తో తెలంగాణ ఎన్నికల పోరు ముగిసింది. అయితే గత సంవత్సరం చివర్లో జరిగిన ఎన్నికలతో పోల్చి చూస్తే ఈ ఎన్నికల్లో ఓటు శాతం 8.7 శాతం తక్కువ. భువనగిరి లోక్‌సభలో అత్యధికంగా 76.78 శాతం ఓటు నమోదవగా, హైదరాబాద్‌లో అత్యల్పంగా 48.8 శాతం ఓటు నమోదుకావడం బాధాకరం. అయినప్పటికీ ఇక్కడ గతంలో కంటే మూడు శాతం అధికంగా ఓటర్లు పాల్గొనడం కొసమెరుపు. విద్యాధిక యువత ఓటుకు దూరంగా ఉండడం విచారకరం. లక్షల్లో ఖర్చు పెట్టుకుని విదేశాల నుండి గ్రామాలకు తరలివచ్చి, అనేక మంది పౌరులు ఓటు వేస్తున్న నేపథ్యంలో నగర ప్రాంతాల ప్రజలు బాధ్యతను మరచి, ఓటువేయకుండా హక్కుల గురించి ప్రశ్నించడంలో ఔచిత్యం లేదు. ధనికులు పోటీ చేస్తున్న నియోజకవర్గంగా పేరొందిన చేవెళ్లతోపాటు సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానాల్లో తక్కువ ఓటింగ్ నమోదకావడం ఓటర్ల నిరాసక్తతను, నిర్లిప్తతను సూచిస్తున్నది. తెలంగాణలో ఎవరు అత్యధిక లోక్‌సభ స్థానాలు గెలువబోతున్నారనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకమైనా గతంలోకంటే తాము బాగా పుంజుకోబోతున్నామని బిజెపి చెబుతుండగా 10 నుంచి 13 స్థానాలు గెలవబోతున్నామని కాంగ్రెస్, పూర్వవైభవం సాధించబోతున్నామని బిఆర్‌ఎస్ పార్టీలు చెబుతున్నాయి. పైకి అందరూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా లోపల మాత్రం పలు రకాల అనుమానాలతో సంశయాలతో సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఉభయ తెలుగురాష్ట్రాల్లో ఎన్నికలు పరిసమాప్తమై ఫలితాలకోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధిని సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ తెలుగుదేశం పార్టీ, తాము అమలు చేసిన పథకాల ఆధారంగా వైసిపి పార్టీ ఎన్నికల సమయంలోపాల్గొన్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్‌ల మధ్య వాగ్దానాలకు, సైద్ధాంతిక వాదానికి, తెలంగాణలో గత 10 సంవత్సరాలు సాగిన పాలనకు మధ్య జరిగిన త్రిముఖ హోరాహోరీ పోరులో గెలుపెవరిదో? తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికలు రేవంత్ సామర్థ్యానికి పరీక్షగా మారాయి. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను ప్రజలు ఏమాత్రం విశ్వసిస్తారో వేచి చూడాలి. కొంత మంది విశ్లేషకులు అభిప్రాయం ప్రకారం అతి తక్కువ కాలంలో హామీలన్నీ అమలుపరచడం సాధ్యం కాదని, మరికొంత సమయమిచ్చి చూడాలని ప్రజలుభావించి, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ వైపే ప్రజలు మొగ్గుచూపినట్లు చెబుతున్నారు. ఏదిఏమైనప్పటికీ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలతోపాటు తెలంగాణ లోక్‌సభఎన్నికలుకూడా అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ●

# రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగదా?

కనుమ ఎల్లారెడ్డి

దాదాపు రెండు సంవత్సరాల నుంచి కొనసాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ఇప్పట్లో తెరపడే సూచనలు కనపడటం లేదు. ఇక ఏ రాజీ మార్గాలు లేవు. చర్చలు లేవు. పోరుపాలు, పట్టింపులతోనే యుద్ధం భీకరంగా కొనసాగుతోంది. ఎవరిని తక్కువ అంచనా వేయడానికి వీలులేకుండా ఉంది. ఉక్రెయిన్‌కు అమెరికా సహాయం అందుతుండటం, అది రెచ్చిపోవడం జరుగుతోంది. మునుపెన్నడూ లేనిదాడి రష్యాచేసింది. అందమైన హ్యారీపొట్టర్ భవనం రష్యా ధ్వంసం చేయడం, దాని తాలుకు అవశేషాలు మిగలడం పలువురిని బాధలకు గురి చేసింది. దానికితోడు రష్యా విషవాయువు ప్రయోగించడం చూస్తే ఉక్రెయిన్‌ను నామరూపాలు లేకుండా చేయాలనే తలంపుతో ఉన్నట్లు ఉంది. అందుఫలితమే 'క్లారో పిక్రిన్' విషవాయువు ప్రయోగించింది. అది అత్యంత ప్రమాదకరమైన వాయువు. కేవలం దాని తాలూకు పొగపీల్చినా అనారోగ్యబారిన పడతారు. రకరకాల రుగ్మతలు వ్యక్తులను పీడిస్తాయి. ఇటువంటివి వాడకూడదని ఒక ఒప్పందం ఉంది. ఈ వాయువును మొదటి ప్రపంచ యుద్ధంలో మొదటిసారిగా జర్మనీ వినియోగించింది. అప్పుడే దీని ప్రభావం వలన తీవ్ర నష్టం వాటిల్లింది. క్లారో పిక్రిన్ వాడటం అనేది పౌరులను నష్టపరచడానికే. వీటి ఉద్దేశం తెలిసే 193 దేశాలు దీన్ని ధ్వంసం చేశాయి. కొన్ని భద్రపరచినట్లు తెలుస్తోంది. యుద్ధంలో వైరి దేశ సైనికులను విశేషంగా నష్టపరచడానికి గాయ పరచడానికి దీన్ని వాడతారు. అందు నిమిత్తం ఈ ఆధునిక యుగంలో వీటిని ఏ దేశంకూడా ఉపయోగించకుండా కెమికల్ వెపన్స్ కన్వెన్షన్'అనే ఒక అంగీకారానికి విశ్వదేశాలు వచ్చాయి. అయితే రష్యా దీన్ని ఉల్లంఘించింది. క్లోరో పిక్రిన్ వాడి ఎందరికో కడుపు కోత మిగిల్చింది. వీటితోపాటు విషపూరిత గ్రేనేడ్లు ఉక్రెయిన్‌పై విచక్షణారహితంగా వాడటం దేశాలను నివ్వెరపరచింది. ఈ వాయువును ముందుగా పసిగట్టింది అమెరికానే. ఇక ఉక్రెయిన్‌కు ఎటువంటి ఆయుధాలు ఇస్తుందో నని ఆందోళన ఉంది. ఉక్రెయిన్ మాత్రం ప్రతీకారంతోనేఉంది. పౌరుల ఆక్రందనలు, బాధలు పట్టనట్లు ఉంది. క్లోరో పిక్రిన్ కంటే అత్యంత విషపూరిత వాయువునే ఉక్రెయిన్, అమెరికాను కోరుతుందనే ఆలోచన ఉన్నట్లు ఉంది. అదే జరిగితే ఇక రెండు దేశాలు దాడులు, ప్రతిదాడులతో పేట్రేగిపోవచ్చు. మొత్తానికి నష్టపోయేది పౌరులేకదా. ఇప్పటికైనా ఉక్రెయిన్ కళ్లుతెరవాలి. అగ్రదేశం అండ ఉందని మిడిసిపడకుండా రాజీమార్గాలు అన్వేషించాలి. జెలెన్స్కీ అందరిని ఆశ్చర్యపరుస్తూ ఒక సముచిత నిర్ణయం తీసుకోవాలి. ఇక ఎంతచేసినా ఫలితం నష్టమే కదా అని అది పునరాలోచించుకోవాలి. ఆ దేశంలో పౌరులందరూ జెలెన్స్కీపై ఆగ్రహంతో ఉన్నారు. మనం ఎక్కడఉన్నాం అనే భ్రాంతితో ఉన్నారు. అమెరికా, మరికొన్ని దేశాలు ఉక్రెయిన్‌కు సర్దిచెప్పాలి. విశ్వం ప్రగతిపథం లో పయనించాలి. ఇలా యుద్ధాలు, విషవాయువులతో ఆటలాడుకోవద్దు. కొద్దిరోజులు దాడులు, ప్రతిదాడులు ఆగిపోతే మేలు. రష్యామౌనంగా ఉంది కదా అని ఉక్రెయిన్, ఉక్రెయిన్ మౌనంగా ఉందని రష్యాదాడులు చేయరాదు. అప్పుడే యుద్ధం ఆగిపోతుంది. దేశాలలో కూడామార్పు వస్తుంది. లేకపోతే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎప్పటికీ ఆగదు. ఏదైనా అద్భుతం జరిగితేతప్ప ఇదిఆగిపోయేట్లు కనుచూపు మేరలో కనపడటం లేదు. ఈఆధునిక యుగంలో ఇది దీర్ఘకాలం కొనసాగినా కొనసాగవచ్చు. మానవ ప్రయత్నాలు విఫలం అయినవి. ఇక ఈ యుద్ధాన్ని ఆ దైవమే ఆపాలి. ●

# తెలుగు సంస్కృతిని పరిరక్షించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

ఒక సమాజం సంపూర్ణ జీవన విధానమే ఆ సమాజపు సంస్కృతి. సంస్కృతి అంటే సంస్కరించినది అని అర్థం. ఆ సమాజంలో పాటించే ఆచారాలు, పద్ధతులు, సంప్రదాయాలు, వస్త్రధారణ, భాష, మతం, ఆటలు, విశ్వాసాలు, కళలు, జీవన విధానం అన్నీ సంస్కృతిలోని భాగాలే. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు వేలాది యేళ్ల చరిత్రఉంది. ప్రాచీన విద్యా సభ్యతా సంస్కృతులకు ఆలవాలమైన భారతావనిలో తెలుగు సంస్కృతికి విడదీయరాని బంధం అనుబంధం ఉన్నాయి. తెలుగు సంస్కృతిలో భాగమై నానాటికీ అనాదరణకు గురవుతున్న తెలుగు భాష పునర్వైభవానికి కృషి సల్పాల్సిన సమయం ఆసన్నమైంది. విదేశాల్లో తెలుగు వికాసానికి ఎనలేని కృషి జరుగుతుంటే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కనుమరుగయ్యే ప్రమాదంలో పడింది. బతుకు తెరువు కోసం ఆంధ్ర ప్రాంతం నుంచి మారిషస్‌కువెళ్లిన వ్యవసాయ కూలీలు 1985 సంవత్సరాలుగా తమ మాతృభాష అయిన తెలుగు భాషను పరిరక్షిస్తూనే ఉన్నారు. 12.5లక్షలకుపైగా జనాభాలో లక్షమందికి పైగా తెలుగువాళ్లు ఉండగా, తమ వారసులకు, భావితరాల వారికి, తెలుగు భాషలో సాధికారికతను సాధించిపెట్టేందుకు కృతనిశ్చయంతో, తెలుగు భాషా మాధ్యమంలో పాఠశాలలు నిర్వహింపచేసుకుంటూ తమ పిల్లల్ని తమ మాతృభాషలోనే చదవించడం గొప్పలలో కెల్లా గొప్ప. అక్కడ తెలుగు వారి కోసం చాలా సంస్థలున్నాయి. ఉత్సవాల్లో అందరూ తెలుగులోనే మాట్లాడే ప్రయత్నం చేస్తారు. మారిషస్ అధికారికటీవీ ఛానెల్లో కూడా వారానికి ఒక తెలుగు సినిమా వేస్తారు. డీడీ యాదగిరి చానెల్ మారిషస్‌లో వస్తుంది. ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకూ తెలుగు నేర్చుకునే అవకాశాలున్నాయి. మారిషస్ యూనివర్సిటీలో తెలుగులో డిప్లొమా, డిగ్రీ కోర్సులున్నాయి. అంతేకాకుండా మారిషస్ తెలుగుమహా సభ, తెలుగు సాంస్కృతిక కళా నిలయం, తెలుగు సాంస్కృతిక నిలయం, తెలుగు భాషా సంఘం వంటి సంస్థలు అక్కడ తెలుగు భాషను, సంస్కృతిని కాపాడటానికి ప్రయత్నిస్తున్నాయి. ఆస్ట్రేలియాలో తెలుగు భాషా వికాసం కోసం చాలాకాలంగా అనేక సాహిత్య, సాంస్కృతిక సంస్థలు కృషిచేస్తూ భావితరాలకు బాటలు వేస్తున్నాయి. 'తెలుగు మల్లి' సాహిత్య మాసపత్రిక, భువన విజయం వంటి సాంస్కృతిక సంస్థలు ఈ క్రమంలో తెలుగు ప్రజల అస్తిత్వానికి ప్రతీకలుగా నిలిచాయి. తెలుగు భాషకు ఆస్ట్రేలియాలో అరుదైన గౌరవం లభించింది. అక్కడి పాఠశాలల్లో తెలుగును ఐచ్ఛిక అంశంగా చేరుస్తూ ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక ఆదేశాలిచ్చింది. దీంతో ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో ఇకపై పన్నెండో తరగతివరకు తెలుగు భాషను నేర్చుకునే అవకాశం కలిగింది. ఇందుకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్, సిడ్నీ, విక్టోరియా, న్యూసౌత్‌వేల్స్, క్వీన్స్‌లాండ్, సౌత్ ఆస్ట్రేలియా మొదలైన రాష్ట్రాల్లోని తెలుగు వారి





పిల్లలకు ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు తెలుగు ఐచ్ఛికంగా ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో చదువుకొనే అవకాశం కలుగనుంది. ఆస్ట్రేలియా 'తెలుగు సమాఖ్య, తెలుగు మల్లి, భువనవిజయం' వంటి సాంస్కృతిక సంస్థలు 16యేళ్ల కృషి చేసి విజయం సాధించాయి. అమెరికాలో మన తెలుగు భాషకు గౌరవం దక్కింది. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అమెరికాలోతెలుగు ప్రజలకు సమాచారం అందించేందుకు అధికారిక భాషగా తెలుగు భాషను గుర్తించింది. యూఎస్ ఆధారిత ఇమ్మిగ్రేషన్ స్టడీస్ ఇటీవలి అధ్యయనం తెలుగును యుఎస్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న భాషగా చూపిస్తుంది. ఇది గత ఏడు సంవత్సరాలలో 86 శాతం పెరిగింది. 2020లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 3న జరగగా ఆ ఎన్నికల్లో ఓటరు బ్యాలెట్ పేపర్‌లోని అధికారిక భాషల జాబితాలో తెలుగు భాష కూడా చేర్చారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి 123వ జయంతి సందర్భంగా మొట్టమొదటి ప్రపంచ సంగీతసాహిత్య సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించారు. 2020 నవంబర్ 1 ఆదివారం రోజున 12 గంటల పాటు నిర్విరామంగా ఈ కార్యక్రమం అద్భుతంగా నిర్వహించబడింది. అంతేకాదు మొట్టమొదటి ప్రపంచ సంగీత సాహిత్య సమ్మేళనం కార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్‌రికార్డ్స్, తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో గౌరవస్థానం దక్కింది. 12గంటల ఈ నిర్విరామ సంగీత కార్యక్రమాన్ని వేలాది మంది వీక్షించి, ఆనందించడంసంగీత చరిత్రలో ఒక చెరిగిపోని సంఘటన. ప్రపంచ తెలుగు సాంస్కృతి మహోత్సవంలో దాదాపు 45 దేశాల నుంచి 64 తెలుగు సంఘాలు ఒకే తాటిపైకి వచ్చాయి. తెలుగు చరిత్రలో కనీవినీ ఎరుగని రికార్డు అది. జయహో భారతీయం, భారతదేశం జిజ్ఞాస భారతదేశం తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా, ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ సౌత్‌ఆఫ్రికా, ఫ్రాన్స్ తెలుగు అసోసియేషన్, సౌత్‌ఆఫ్రియా తెలుగుకమ్యూనిటీ, జర్మనీ తెలుగు అసోసియేషన్, సింగపూర్ తెలుగు సమాజం, తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్, బహరేన్ తెలుగు కళాపరిషత్, తెలుగు వెలుగు జర్మనీ, డెన్మార్క్ తెలుగు అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా, తెలుగు అసోసియేషన్ ఆఫ్ సౌత్‌ఆస్ట్రేలియా, సింగపూర్ తెలుగు కమిటీ, చైనా తెలుగు అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్కాట్లాండ్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ కెన్ బెర్రా, కామన్ అసోసియేషన్ ఆఫ్ చైనా, యునైటెడ్ తెలుగు అసోసియేషన్ ఫోరమ్- కువైట్ ఇలా చాలా అసోసియేషన్స్, అమెరికా తెలుగు మహిళ సంఘాలతోపాటుఆయా దేశాలలో వివిధ రాష్ట్రాలతెలుగు అసోసియేషన్స్ భాగస్వామ్యం అయ్యాయి. తెలుగు భాషను నికోలే కొంటి 'ఇటాలియన్ ఆఫ్ దిఈస్ట్' అని 1402లోనే ప్రశంసించారు. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాలపట్ల కనీసఅవగాహన లేకుండాపోతున్నది. దేశభాషలందు తెలుగు లెస్ అన్న నానుడి దేశ భాషలందు 'తెలుగు లెస్' అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు ప్రజలు తమ మాతృభాషను కాపాడుకుంటూ ప్రపంచమంతా విస్తరించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడేవారు 15 కోట్ల దాకా ఉంటారని ఒక అంచనా. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో దాదాపు 9కోట్ల మంది ఉన్నారు. ●

# ఒడిశాలో తొలిసారి రానున్న బిజెపి సర్కారు

## ప్రధాని మోడీ జోస్యం



**కటక్, మే 20:** అవినీతిపై ఒడిశాలోని బిజూ జనతాదళ్ (బిజెడి) ప్రభుత్వాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ మరోసారి తప్పుపట్టారు. రాష్ట్రానికి ప్రభుత్వం కేవలం ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, బొగ్గు మాఫియా, మైనింగ్ మాఫియాలను ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో తొలిసారి బిజెపి ముఖ్యమంత్రిని ఎన్నుకోనుండటం ద్వారా ప్రజలు కొత్త చరిత్రను సృష్టించబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు. కటక్‌లో సోమవారం జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రంలో హంగ్ అసెంబ్లీ వస్తుందని మీడియా చెబుతోందని, కానీ అది నిజం కాదని అన్నారు. ఒడిశాలో ప్రభుత్వాన్ని బిజెపి ఏర్పాటు చేస్తుందన్నారు. బిజెడి రాష్ట్రానికి ఎదైనా ఇచ్చి ఉంటే అది భూ మాఫియా, ఇసుక, బొగ్గు, మైనింగ్ మాఫియా మాత్రమేనని అన్నారు.

**జూన్ 10న ఒడిశాలో ప్రమాణస్వీకారం:** 'మహిళలు పెద్ద సంఖ్యలో ఇక్కడకు విచ్చేశారు. మొదటిసారి ప్రజల్లో ఎంతో ఉత్సుకత కనిపిస్తోంది. 25 యేళ్ల తర్వాత కనిపిస్తున్న ఈ ఉత్సాహం చూస్తుంటే ఒడిశా కొత్త చరిత్రను సృష్టించడం ఖాయమైనట్టే. జూన్ 10న ఒడిశాలోని బిజెపి తొలి ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేయడం తథ్యం. మీ అందరి ఆశీస్సులతో మోడీ ప్రభుత్వం ఢిల్లీలో మూడోసారి ప్రమాణస్వీకారం చేస్తుంది' అని మోడీ అన్నారు.

ఒడిశాలోని అధికార బిజెడి ప్రభుత్వంపై మోడీ విరుచుకుపడుతూ.. కటక్ ప్రజలు సమస్యలు బిజెడి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కటక్ చుట్టూ నదులున్నా తాగునీటి సమస్య ఉందని, ట్యాపుల ద్వారా నీళ్లు ఇవ్వాలని తాను కోరుకున్నప్పటికీ వాళ్లు అడ్డుకున్నారని ఆరోపించారు. బిజెడి తప్పిదాలను ఈ ఎన్నికల్లో ప్రజలు శిక్షించబోతున్నారని, బిజెడి ప్రభుత్వ తప్పిదాలు, ప్రజలను లూటీ చేయడం పూర్తిగా ఈ ఎన్నికల్లో బయటపడ్డాయని చెప్పారు. బిజెడి అవినీతితో యువత బాగా నష్టపోయిందని, వలసలు పోతున్నారని, పెట్టుబడులకు అవసరమైన వాతావరణాన్ని ప్రభుత్వం అనుమతించడంలేదని అన్నారు. రాష్ట్రాన్ని దయనీయ స్థితిలోకి బిజెడి ప్రభుత్వం నెట్టేసిందని అన్నారు. ఈ ఎన్నికలు చాలా విలువైనవనీ, రాష్ట్రాన్ని ధ్వంసం చేసిన వారందరినీ శిక్షించాలని పిలుపు నిచ్చారు. కాగా, దీనికిముందు కటక్‌లో మోడీ రోడ్‌షో నిర్వహించారు.

# ఇరాన్ అధ్యక్షుడి దుర్మరణం వెనుక ఇజ్రాయెల్ పాత్ర?

**న్యూఢిల్లీ, మే 20:** హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందడంతో ప్రపంచదేశాలు ఉలిక్కిపడ్డాయి. అయితే, మధ్య ప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ రైసీ ప్రమాదానికి గురికావడం చర్చనీయాంశమయింది. హెలికాప్టర్ ప్రమాదంలో శత్రుదేశం ఇజ్రాయెల్ పాత్ర ఉందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే టెల్ అవీవ్ స్పందించింది. రైసీ మరణంలో తమకు ఎటువంటి ప్రమేయం లేదని అంతర్జాతీయ మీడియా సంస్థకు స్పష్టం చేసింది. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం వేళ సిరియాలో ఇరాన్‌కు చెందిన జనరల్‌ను నెతన్యాహు సైన్యం మట్టుబెట్టడం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. ఇందుకు దీటుగా స్పందిస్తామని హెచ్చరించిన ఇరాన్ శత్రుదేశంపై డ్రోన్‌లతో విరుచుకుపడింది. వాటిని ఇజ్రాయెల్ దళాలు నిలువరించినప్పటికీ, ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య యుద్ధానికి దారితీయవచ్చనే ఆందోళన నెలకొంది. ఇలా హమాస్ యుద్ధం, సిరియా సంక్షోభం, ఎర్రసముద్రంలో దాడులు తదితర కీలక పరిణామాలు ఏకకాలంలో తెరపైకి వచ్చిన సమయంలో రైసీ దుర్మరణం పలు అనుమానాలకు దారితీసింది. ఇరాన్‌లో కీలక వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న ఇద్దరు శక్తిమంతమైన నేతలు ప్రమాదంలో చనిపోవడం వెనుక విదేశీ లేదా స్థానిక శత్రువుల ప్రమేయం ఉందా? అన్న అనుమానాలు కూడా మొదలయ్యాయి. ఇదే సమయంలో చిరకాల శత్రువుగా ఉన్న ఇజ్రాయెల్ పాత్రను తోసిపుచ్చలేమనే కథనాలు



వెలువడ్డాయి. ఇరాన్‌తోపాటు అనేక మంది శత్రుదేశాల సభ్యులను అంతమొందించిన చరిత్ర ఇజ్రాయెల్ నిఘా సంస్థ మోసాద్‌కు ఉంది. అంతేకాకుండా ఇరాన్‌లో అనేకమంది అణుశాస్త్రవేత్తలను ఇజ్రాయెల్ హత్య చేసిన దాఖలాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు హెలికాప్టర్ ప్రమాదానికి గురికావడం దీనివెనుక ఇజ్రాయెల్ హస్తం ఉండవచ్చనే అనుమానాలు మొదలయ్యాయి. అయితే అధ్యక్షుడిని అంతమొందించే సాహసం చేయకపోవచ్చని, ఒకవేళ అదే చేస్తే తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందనే వాదన కూడా ఉంది. ఇలా భిన్న కథనాల నేపథ్యంలో స్పందించిన ఇజ్రాయెల్ తమ ప్రమేయం లేదని పేర్కొంది. మరోవైపు అమెరికా చట్టసభ సభ్యుడు చక్ షుమెర్ ఈ తరహా వాదనలను తోసిపుచ్చారు. కుట్ర కోణాలకు ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలు కనిపించలేదని అభిప్రాయపడ్డారు.

# ప్రాసిక్యూటర్ నుంచి ఇరాన్ ప్రెసిడెంట్ దాకా..

## ఎవరీ ఇబ్రహీం రైసీ..?

**టెహ్రాన్, మే 20:** ఇరాన్ అధ్యక్షుడు రైసీ చాలా వేగంగా స్థానిక రాజకీయ వర్గాల్లోలన ఎదిగారు. ప్రాసిక్యూటర్‌గా జీవితం మొదలు పెట్టిన ఆయన అధ్యక్ష స్థానానికి చేరుకున్నారు. ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలీకాప్టర్ ప్రమాదంలో మరణించిన వార్త ప్రపంచాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. ఇప్పటికే హమాస్ యుద్ధ, సిరియా సంక్షోభం, అణు ఒప్పందం, ఎర్ర సముద్రంలో దాడులు ఇలా ఆందోళనకరంగా అంశాలు ఏకకాలంలో తెరపైకి వచ్చిన వేళ ఈ ప్రమాదం జరగడం టెహ్రాన్‌కు మంత్రి ఇద్దరూ ప్రమాదంలో ప్రాణాలుకోల్పోవడం ఎదురు దెబ్బే. రైసీ ఇరాన్‌లోని బలమైన సంప్రదాయ వర్గానికి చెందిన వ్యక్తి. ఆయన 15వ ఏట క్వామ్‌లో మత విద్యను అభ్యసించారు. అక్కడే గతంలో ఇరాన్‌లోని ప్రముఖ ముస్లిం స్కాలర్లు కూడా చదువుకొన్నారు. ఆయనను 20 ఏట ప్రాసిక్యూటర్‌గా ప్రభుత్వం నియమించింది. ఆ తర్వాత పలు నగరాల్లో విధులు నిర్వహించారు. డిప్యూటీ ప్రాసిక్యూటర్‌గా రాజధాని టెహ్రాన్‌కు బదిలీ చేశారు. 1983లో జమైలానుమను ఆయన వివాహం చేసుకున్నారు. ఆ దంపతులకు ఇద్దరు కుమార్తెలు.

1988లో రైసీ జీవితంలో అత్యంత వివాదస్పదమైన బాధ్యలను స్వీకరించారు. రాజకీయ ఖైదీలకు మరణశిక్షలను ఆయన పర్యవేక్షించారు. ఈ పదవితో ఆయన ప్రతిపక్షాల్లో అపఖ్యాతి పాలయ్యారు. అమెరికా కూడా ఆయనపై ఆంక్షలు విధించడానికి కారణమైంది. 1989లో ఖొమైనీ మరణం తర్వాత, టెహ్రాన్ ప్రాసిక్యూటర్‌గా బాధ్యతలను అందుకున్నారు. వారసలుగా వచ్చిన ఖమేనీ నీడలో క్రమంగా ఆయన దేశంలో కీలక పదవులను అందుకొన్నారు.

2016లో మషాద్‌లోని అస్తాన్ ఖుద్స్ రజీవీ ఛైర్మన్‌గా నియమితుల య్యారు. 2015లో ఇరాన్ అణుఒప్పందం చేసుకోవడాన్ని రైసీ తీవ్రంగా వ్యతిరేకించారు 2017లో నాటి అధ్యక్షుడు హసన్ రౌహానీపై అధ్యక్షపదవి కోసం పోటీ చేసి ఓటమి పాలయ్యారు. కానీ, దేశంలోని అతివాద వర్గం నుంచి బలమైన మద్దతు ఆయనకు లభించింది. నాటి నుంచి అధ్యక్ష ఎన్నికల్ల గెలిచేందుకు ఏర్పాటు చేసుకోవడం మొదలు పెట్టాడు. 2021లో ఆయన కలనెరవేరి..ఆ ఎన్నికల్లో గెలిచారు. అప్పటికే ట్రంప్ అమెరికాను అణు ఒప్పందం నుంచి బయటకు తెచ్చేశారు. దివంగత ఖొమైనీ, ప్రస్తుతం సుప్రీం లీడర్ ఖమేనీలతో రైసీకి మంచి సంబంధాలున్నాయి. ఆయన సైన్యం, న్యాయ, పాలన విభాగాలతో అద్భుతమైన సమన్వయంతో పని చేస్తారనే పేరుంది. 2022లో మాషా అమిని అనే యువతిపై ఇరాన్ మోరాల్ పోలీసులు దాడి చేసి చంపడంతో రైసీ సర్కారుపై దేశ వ్యాప్తంగా తొలిసారి వ్యతిరేకత వచ్చింది. ఈ అల్లర్లలో దాదాపు 500 మంది చనిపోయి ఉంటారని మానవ హక్కుల సంఘాలు చెబుతున్నాయి. ఇరాన్ ఇజ్రాయెల్, ఇజ్రాయెల్ -హమాస్, హుతీల దుందుగుకు చర్యలు వంటి వివాదాల్లో ఇరాన్‌వైఖరిని ఆయనే నిర్దేశించారు. దీనికి తోడు సిరియా ఇరాన్ దౌత్యకార్యాలయంపై దాడికి తీవ్రంగా స్పందిచారు. నేరుగా ఇజ్రాయెల్‌పైకివందల కొద్దీడ్రోన్లను పంపారు.

# థాణె న్యాయవాదికి దొరికిన వందేళ్లనాటి తీర్పు కాపీ!

**ముంబై, మే 20:** మహారాష్ట్రలోని థాణెలో ఓ న్యాయవాదికి మామిడి పండ్ల దొంగతనానికి సంబంధించిన కేసులో వందేళ్ల కిందట థాణె న్యాయస్థానం వెలువరించిన తీర్పు కాపీ దొరికింది. ఈ కేసులో నలుగురు యువకులను దోషులుగా ప్రకటిస్తూ అప్పటి న్యాయమూర్తి టి.ఎ.ఫెర్నాండెజ్ జులై 5,1924న తీర్పు వెలువరించారు. అనంతరం వారి వయసును పరిగణలోకి తీసుకుని మందలించి విడిచిపెట్టారు. యువకులకు శిక్ష విధించి వారి జీవితాలను నాశనం చేయాలని తాన భావించడం లేదని తీర్పు వెలువరిస్తూ న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. పుణెలో ఉండే న్యాయవాది పునీత్ మహిమాకర్ ఇటీవల ఇల్లుమారారు. ఈ క్రమంలో పాత ఇంటి అటకపై ఛాన్నాళ్లుగా పడి ఉన్న ఓ సంచి కనిపించింది.

దానిని తెరచి చూడగా కొన్ని స్థిరాస్థి పత్రాలతోపాటు తీర్పు కాపీ కనిపించిందని,



ఆయన మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. 'రాజు(క్రౌన్) వెర్సెస్ అంజీలో అల్వారీస్, ముగ్గురు ఇతరులు' కేసు పేరుతో ఉన్న ఈ కేసులో 185 ఆకుపచ్చ పండ్ల దొంగతనానికి సంబంధించి నలుగురు యువకులపై ఐపీసీ379/109 కింద అభియోగాలు మోపారు. బొస్టయివ్ ఎల్లీస్ ఆండ్రాయిడ్‌కు చెందిన మామిడి తోటలో నిందితులు పండ్ల దొంగతనం చేశారని ప్రాసిక్యూషన్ తరఫు న్యాయవాది వాదించారు. ఇలా నిందితులు పండ్ల దొంగతనం చేశారని ప్రాసిక్యూషన్ తరఫు న్యాయవాది వాదించారు.

ఇలా దొంగతనం చేసిన మామిడి పండ్లను నిందితులు స్థానిక మార్కెట్‌లో ఓ డీలర్‌కు విక్రయిస్తుండగా తాము చూశామని కొందరు వ్యక్తులు సాక్ష్యం చెప్పారు. అదే సమయంలో డిఫెన్స్ న్యాయవాది తమ కక్షిదారులు నిర్దోషులని వాదించారు. అనంతరం న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. ఈ తీర్పు కాపీని పరిక్షించడం పై ప్రస్తుతం తాను దృష్టిసారించినట్లు పునీత్ తెలిపారు.

# ఆగ్రాలోని ముగ్గురు బూట్ల వ్యాపారుల నివాసాల్లో ఐటి సోదాలు

## పరుపు పైకిలేపి చూస్తే నోట్ల కట్టల గుట్టలు!

## 10 యంత్రాలతో లెక్కించాల్సిన పరిస్థితి

**లక్నో, మే 20:** ఇటీవల ఆగ్రాలోని ముగ్గురు వ్యాపారుల నివాస ప్రాంగణాల్లో నిర్వహించిన ఐటి సోదాలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం నిర్వహించిన సోదాల్లో పెద్ద మొత్తంలో నగదు పట్టుబడిందని ఐటి అధికారులు వెల్లడించారు. ఆగ్రాలోని ఓ షూ వ్యాపారికి సంబంధించిన నివాస ప్రాంగణంలో సుమారు రూ. 60 కోట్ల విలువైన నగదును స్వాధీనం చేసుకున్నామని ఐటి అధికారులు తెలిపారు. ఆగ్రా నగరంలో ముగ్గురు షూ వ్యాపారులకు




సంబంధించిన ఆరుచోట్ల నివాస ప్రాంగణాల్లో ఈ ఐటి దాడులు నిర్వహించామని, ఒక వ్యాపారవేత్త నివాస ప్రాంగణంలో పెద్ద మొత్తంలో నగదు లభ్యమైందని వెల్లడించారు. హర్మిలాప్ సంస్థ యజమాని రామ్‌నాథ్‌డాంగ్‌కు చెందిన నివాసంలో ఈ నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

**ఎలా బయట పడిందంటే..?**

ముగ్గురు వ్యాపారస్తులు పన్ను ఎగవేతకు పాల్పడ్డారనే సమాచారం అందడంతో ఆదాయ పన్ను శాఖ రంగంలోకి దిగింది. పకడ్బందీగా ఏకంగా ఆరుచోట్ల ఐటి సోదాలు నిర్వహించినట్లు ఐటి అధికారులు ప్రకటించారు. మంచం, పరుపులు, అల్మారా కింద నోట్లను దాచిపెట్టారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను అధికారులు విడుదల చేశారు. దీంతో ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి. మంచంపై, మంచం పక్కన కుప్పలు కుప్పలుగా పడివున్న నోట్ల కుప్పలు ఆ ఫొటోల్లో కనిపించాయి. కింద కూడా కొన్ని బ్యాగులు నగదులో నిండి ఉండడం ఫొటోల్లో కనిపించింది. కాగా భారీ స్థాయిలో పట్టుబడన ఈ నగదును లెక్కించడానికి అధికారులు బ్యాంకు నుంచి ఏకంగా 10 నోట్ల లెక్కింపు యంత్రాలను తెచ్చుకోవాల్సి వచ్చిందని అధికారులు వివరించారు.

కాగా ఆగ్రాకు చెందిన ముగ్గురు వ్యాపారస్తులు పన్ను ఎగవేత, అక్రమ ఆర్థిక కార్యకలాపాల నిర్వహణలో ప్రమేయం ఉన్నట్లు ఐటి అధికారులు అనుమానిస్తున్నారు. సమాచారం మేరకు ముందుగా ఆగ్రా నగరంలో ఆరుచోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించడంతో పెద్ద మొత్తంలో నగదు, పలు డాక్యుమెంట్లను అధికారులు స్వాధనం చేసుకున్నారు.



# ప్రపంచంలో ఘోర హెలికాప్టర్ ప్రమాదాలివే..

**టెహ్రాన్, మే 20:** ప్రపంచంలో ఇప్పటివరకు సంభవించిన అత్యంత ఘోరమైన హెలికాప్టర్ ప్రమాదాలు ఏవో చూద్దాం. అత్యవసర సమయాల్లో హెలికాప్టర్లు ఎంత ఉపయోగకరమో వాటి చరిత్రే వీటిలో కొన్ని సాంకేతిక లోపాల వల్ల కూలిపోతే, మరికొన్ని ప్రతికూల వాతావరణం వల్ల కుప్పకూలాయి. మరికొన్ని శత్రువుల దాడులకు నేలకొరిగాయి. తాజాగా ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణంతో హెలీకాప్టర్ ప్రమాదాలపై మరోసారి చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటి ప్రపంచంలో సంభవించిన అత్యంత ఘోరమైన హెలికాప్టర్ ప్రమాదాలెంటో చూద్దాం. 1968: వియత్నా-సీహెచ్-53ఏ: వియత్నాం యుద్ధంలో పలు హెలీకాప్టర్లు నేలకొరిగాయి. 1968: జనవరి 8న సీహెచ్-53ఏ సీ స్టాలియన్ కూలిన ఘటనలో 46 మంది దుర్మరణం చెందారు. 10రోజుల తర్వాత శకలాలు లభ్యమయ్యాయి. ప్రతికూల వాతావరణమే ఈ దుర్ఘటనకు కారణంగా తేల్చారు. 1977-ఇజ్రాయెల్ -సిహెచ్ -53డీ స్టాలియన్ : జోర్డాన్ వ్యాలీలో 197 మే 10న సీహెచ్ -53డీసీ స్టాలియన్ హెలీకాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో 54 మంది మృతి చెందారు. దీనికి ఇప్పటి వరకు కారణం తెలియరాలేదు. పాలస్తీనా లేదా జోర్డాన్‌కు చెందిన ఉగ్రవాదలు పని అనుమానించారు.

1981-ఇంగ్లాండ్ -వెస్ట్‌లాండ్ వెసెక్స్ 60: వెస్ట్‌లాండ్ వెసెక్స్ 60 హెలికాప్టర్ ఆగస్టు 13,1981న ప్రమాదానికి గురైంది. దీంట్లో ఇద్దరు పైలెట్లు సహా 13 మంది మరణించారు. మెయిన్ రోటార్ గేర్‌బాక్స్‌లో లోపం వల్ల ప్రమాదం జరిగిందని అంచనా వేశారు. ధ్రువీకరించడానికి శకలాలు కూడా దొరకలేదు. 1983- ఇంగ్లాండ్ -సికోర్స్కీ ఎస్-61: సెల్టిక్ సముద్రంలో 1983 జులై 16న సికోర్స్కీ ఎస్-61 వాణిజ్య హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో 20 మంది చనిపోయారు. ప్రతికూల వాతావరణాన్ని అంచనా వేయడంలో పైలెట్ తప్పిదమే ప్రమాదానికి కారణం. 1986-స్కాట్లాండ్-బోయింగ్ 234 ఎల్ఆర్ చినూక్ : 1986నవంబర్ 6న జరిగిన ఈ హెలికాప్టర్ ప్రమాదంలో 45 మంది మృతి చెందారు. ఐరోపా చరిత్రలోనే అతిపెద్ద హెలికాప్టర్ ప్రమాదం. సంబర్గ్ విమానాశ్రమానికి సమీపంలోని సముద్రంలో ఇది మునిగిపోయింది. సాంకేతిక లోపం వల్ల ఇది జరిగింది. 1997-ఇజ్రాయెల్- సీకోర్స్కీ ఎన్-65సీ -3: ఆగస్టు 17,1997న ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దుల్లో ఈ హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ప్రమాదమే 2000లో లెబనాన్ సరిహద్దుల నుంచి ఇజ్రాయెల్ బలగాల ఉపసంహరణకు కారణమైంది. 73 మంది సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. అసలుకారణంతెలియకపోయినప్పటికీ సాంకేతికలోపంవల్లే జరిగినట్లు అంచనా వేశారు. 2002- రష్యా మిల్ మీ -26: ప్రపంచంలోనే అతిపెద్ద సైనిక హెలి కాప్టర్‌గా మిల్ మీ- 26కు పేరుంది. ఇది రెండో చెచెన్ యుద్ధంలో కుప్పకూలింది. చెచెన్ వేర్పాటువాదలు క్షిపిణి వల్లే ఇది జరిగినట్లు రష్యాప్రకటించింది. 127 మంది రష్యన్ సైనికులు మరణించారు. 2009-వెనిజువెలా -మిల్‌మీ -35: వెనిజువెలాలోని తాచిరా ప్రాంతంలో ఈ హెలికాప్టర్ కుప్పకూలింది. 17మంది సైనిక సిబ్బంది మరణించారు. దీనికి సరైన కారణం తెలియరాలేదు. ప్రతికూల వాతావరణం వల్లే సంభవించి ఉంటుందని అంచనావేశారు. 2020- యూఎస్‌ఏ-సికోర్‌స్కీ ఎస్-76బీ: కాలిఫోర్నియాలోని కాలబాసాస్ ప్రాంతంలో 2020 జనవరి 26న ఈ విమానం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఎన్‌బీఏ లెజెండ్ కోబే బ్రయంట్ ప్రాణాలు కోల్పోయారు. ప్రతికూల వాతావరణం వల్లే ప్రమాదం జరిగింది. 2021-భారత్ మిల్ మీ 17వీ-5 భారత వాయుసేనకు చెందిన మిల్ మీ 17వీ-5 తమిళనాడులోని కోయంబత్తూరు -వెల్లింగ్టన్ మధ్య కుప్పకూలింది. ఈ ఘటనలో భారత త్రిదళాధిపతి జనరల్ బిపిన్ రావత్, ఆయన సతీమణి సహా 13మంది మరణించారు. ప్రతి కూల వాతావరణమే ప్రమాదానికి కారణమైంది. లోక్‌సభ మాజీ స్పీకర్ జీఎంసీ బాలయోగి, ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రముఖ నటి సౌందర్య సైతం హెలికాప్టటర్ ప్రమాదాల్లో మరణించిన విషయం తెలిసిందే. సంజయ్‌గాంధీ, మాధరావు సింధియా విమాన ప్రమాదాల్లోనే ప్రాణాలు కోల్పోయారు.

# 'పోల్' పదనిసలు



అమేథీలో క్యూలో నిలబడి ఓటు వేసిన కేంద్రమంత్రి స్మృతి ఇరానీ

## అమేథీలో ఓటేసిన స్మృతి ఇరానీ!

**అమేథి, మే 20:** కేంద్ర మంత్రి, సిట్టింగ్ ఎంపీ అయిన స్మృతీ ఇరానీ తన నియోజక వర్గం ఉత్తరప్రదేశ్‌లోని అమేథిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ఐదో దశ పోలింగ్ కొనసాగుతున్నది. ఉదయం 7గం.లకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 6 గంటలకు ముగియనుంది. ఈ నేథ్యంలో సామన్య ప్రజలతోపాటు పలువురు ప్రముఖులు సైతం ఉదయమే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర మంత్రి, సిట్టింగ్ ఎంపీ అయిన స్మృతీ ఇరానీ తన నియోజకవర్గం ఉత్తరప్రదేశ్‌లోని అమేథిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. క్యూలో నిల్చొని మరీ ఓటు వేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును వేయాలని పిలుపు నిచ్చారు. ఈ దశలో ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. 695 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు తేల్చనున్నారు. వీరిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, స్మృతీ ఇరానీ, పీయూష్ గోయల్, సాధ్వి నిరంజన్ జ్యోతి, జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఎల్జేపీ అధినేత చిరాగ్ పాశ్వాన్ సహా పలువురు కీలక నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 94,732 పోలింగ్ స్టేషన్‌లలో 8.95కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ 49 స్థానాల్లో 40 స్థానాలు ఎన్డీయే సిట్టింగ్ స్థానాలు కావడంతో బీజేపీకి ఈ దశ చాలా కీలకంగా మారింది.



## రాయ్‌బరేలిలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన రాహుల్‌గాంధీ

**లక్నో, మే 20:** కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్, రాయ్‌బరేలి నుంచి పోటీ చేస్తున్న రాహుల్‌గాంధీ సోమవారం రాయ్‌బరేలిలో పర్యటించారు. రాయ్‌బరేలిలోని ఓ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. రాహుల్ రాకతో పోలింగ్ కేంద్రంవద్ద పెద్ద కోలాహలం నెలకొంది. ప్రజలు పెద్దసంఖ్యలో గుమిగూడి రాహుల్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్‌కుకంచుకోటగా పేరొందిన రాయ్‌బరేలిలో రాహుల్‌గాంధీ విజయం కోసం ఆపార్టీ శ్రేణులు చెమటో డ్చారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ సైతం ప్రచారానికి వచ్చి తన కొడుకును రాయ్‌బరేలి ప్రజలకు అప్పగిస్తు న్నానని, మీ కోసం ఇక రాహుల్ పని చేస్తారని పేర్కొన్నారు.

## పౌరసత్వం తర్వాత ఓటు వేసిన అక్షయ్‌కుమార్



**ముంబయి, మే 20:** తన భారత పౌరసత్వాన్ని తిరిగి పొందిన తర్వాత ప్రముఖ నటుడు అక్షయ్‌కుమార్ తొలిసారి ఓటేశారు. ముంబయిలోని ఒక పోలింగ్ కేంద్రం వద్ద క్యూలైన్‌లో వచ్చి తన హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాదేశం అభివృద్ధి దిశగా తన ప్రయాణం కొనసాగించాలని, బలంగా ఉండాలని కోరుకుంటున్నాను. అది మనసులో పెట్టుకుని ఓటేశాను. దేశ ప్రజలు వారికి ఏది సరైందని భావిస్తే దానికే ఓటేయాలి. పోలింగ్ శాతం బాగుంటుందని అనుకుం టున్నాను అని మీడియాతో మాట్లాడారు. పౌరసత్వం తర్వాత తొలిసారి ఓటువేయ దంపై సంతోషం వ్యక్తం చేశారు. 2023లో అక్షయ్‌కు భారత పౌరసత్వం వచ్చింది. అంతకు ముందు వరకు ఆయనకు కెనడా సిటిజెన్‌షిప్ ఉంది. దానిపైగతంలో మాట్లాడుతూ 1990లో గడ్డు పరిస్థితులు ఎదర్కొన్నా. వరుసగా 15 సినిమాలు పరా జయం పాలయ్యాయి. కెనడాలో ఉన్న స్నేహితుడి సలహా మేరకు అక్కడికి వెళ్లి పనిచేయాలని నిర్ణయించుకున్నా. అందుకోసమే పాస్‌పోర్ట్ కు అప్లయ్ చేశా. అప్పుడే కెనడా పాస్‌పోర్ట్‌వచ్చింది. అంతలోనే అప్పటికే నటించిన రెండు సినిమాలు భారత్‌లో ఘనవిజయం సాధించడంతో అక్కడికి వెళ్లాల్సిన అవసరంరాలేదు. ఈ క్రమంలోనే పాస్‌పోర్ట్‌విషయం మరిచిపోయా అని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు ప్రధాని మోడీని అక్షయ్ ఇంటర్వ్యూ చేసిన సంగతి తెలిసిందే. అప్పుడే భారతీయులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునివ్వడం విమర్శలకు దారితీసింది. దానిపై అక్షయ్ వివరణ ఇస్తూ భారత్ పౌరసత్వాన్ని తిరిగి పొందాలనుకుంటున్నానని, పాస్ పోర్టుకోసం దరఖాస్తు చేసుకున్నట్లు చెప్పారు.

## మమతా బెనర్జీ సోదరుడి ఓటు గల్లంతు

**కోల్‌కత్తా, మే 20:** బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోదరుడు బబున్ బెనర్జీ ఓటు గల్లంతయింది. ఆయనకు హౌరా ప్రాంతంలో ఓటు హక్కు ఉంది. ఐదో విడతలోభాగంగా ఆయన పోలింగ్‌కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలనిభావించారు. కానీ ఆతని ఓటు గల్లంతైనట్లుగా తెలిసింది. ఓటు గల్లంతుపై ఆయన్ను ప్రశ్నిస్తే స్పందిం చేందుకు నిరాకరించారు. బబున్ ఓటు గల్లంతుపై ఎన్నికలసంఘం పరిశీలన చేస్తోందని, ఏం జరి గిందనే అంశంపై ఈసీయే వివరణ ఇస్తుందని తృణమూల్ కాంగ్రెస్ తెలిపింది. ప్రతి ఎన్నికల



ముందు ఏదో ఒక సమస్యను సృష్టిస్తారని తనకు దురా శాపరులు అంటే ఇష్ట ముండదని మమతా బెనర్జీ అన్నారు. తాను వార సత్వ రాజకీ యాలను ప్రోత్స హిం చనని అన్నారు. హౌరా నుంచి తృణమూల్ కాంగ్రెస్ మరోసారి ప్రసూన్‌బెనర్జీకి టికెట్ ఇవ్వడంపై బబున్ తీవ్రఅసంతృప్తి వ్యక్తంచేసారు. టికెట్ ఆశించినప్పటికీ నిరాశఎదురయింది. దీనితో మమతా బబున్ మధ్య అంతరాలు పెరిగాయి.

## ఇవిఎంకు దండవేసి ఓటువేసిన శాంతిగిరి మహరాజ్

**నాసిక్,(మహారాష్ట్ర),మే 20:** నాసిక్ లోక్‌సభా స్థానంలో స్వతంత్ర అభ్యర్థిగాపోటీచేస్తున్న శాంతిగిరి మహరాజ్ ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత ఈవీఎంకు పూలదండవేసి నమస్కరించిన వైనం అధికారులకు చిక్కులు తెచ్చిపెట్టింది. నాసిక్ జిల్లాలోని త్రయంబకేశ్వర్‌లోని పోలింగ్‌స్టేషన్‌లో ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. త్రయంబకేశ్వర్ దేవాలయంలోప్రార్థనలు నిర్వహించినతర్వాత ఆయన పోలింగ్ స్టేషన్‌కు వచ్చి ఓటు వినియోగించుకున్నారు. ఆతర్వాత బయటకు వచ్చిన వెంటనే ఈవిఎం యంత్రం ఉన్న బాక్సుకు పూలదండ వేసి నమస్కరించి అందరికీ నమస్కరించి వెళ్లిపోయాడు. బయటకు వచ్చి ప్రజాస్వామ్యాన్ని పటిష్టంచేయాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఆదేవుణ్ణి మనసుపెట్టి ఎవరికి ఓటు వేయాలో అడగండి ఆ తర్వాతనే మీరు ఓటు వేయండి అంటూ శాంతిగిరి మహరాజ్ ఓటర్లను చైతన్యపరిచారు. కానీ ఆయన పోలింగ్ బాక్స్‌కు దండవేసిన అంశంపై ఎన్నికల సంఘం సీరియస్ అయింది.



# జూన్ 8, 9 తేదీల్లో 'చేప ప్రసాదం' పంపిణీ

## బత్తిని కుటుంబసభ్యులు వెల్లడి

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** ప్రతిఏడాది మృగశిర కార్తె రోజున హైదరాబాద్‌కు చెందిన బత్తిని కుటుంబం చేపమందు "ప్రసాదం "పంపిణీ చేస్తుండటం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే.. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి యేడాది కేడాది సందర్శకుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. దీనికి ప్రభుత్వం ,పలుస్వచ్ఛంద సంస్థలు తమ సహకారం ప్రకటిస్తున్నాయి. ఈనేపథ్యంలో సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బత్తిని హరినాథ్‌గౌడ్ కుమారుడు బత్తిని అమర్నాథ్‌గౌడ్ మాట్లాడుతూ ..దాదాపు 20ఏళ్లుగా తమ కుటుంబం ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాస సంబంధిత వ్యాధుల నివారణకు మృగశిర కార్తెనాడు పంపిణీ చేస్తున్నామన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి రోగి నాల్గు నుంచి ఐదు సంవత్సరాలు తీసుకుంటే జబ్బు నయం అవుతోందని అన్నారు. ఈసేవ కొరకు తమ కుటుంబసభ్యులకు 190 ఏళ్ల క్రితం మునీశ్వరుడు బోధించారని అప్పటినుంచి నిస్వార్థంగా ఉచి తంగా లక్షలాదిమంది శ్వాస సంబంధిత రోగులకు ఈ చేపప్రసాదం అందిస్తు న్నామన్నారు. జూన్ 8న ఉదయం 11గంటలనుంచి మరునాడు ఉదయం 11 గంటలకు ఈకార్యక్రమం నిర్వహించనున్నామని ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బత్తిని కుటుంబసభ్యులు శివశంకర్‌గౌడ్, గౌరీశంకర్, శివశేఖర్‌గౌడ్, సంతోషగౌడ్, మాళి గౌడ్, రోషన్‌గౌడ్‌తోపాటు అగర్వాల్ సేవాదళ్ కన్వీనర్ అజితగుప్త, కైలాష్ కేడీయా తదితరులు పాల్గొన్నారు.




# ఆన్‌లైన్ సెల్ఫ్ అసెస్‌మెంట్‌కు స్పందన అంతంతే

## నాలుగున్నర సంవత్సరాల్లో వచ్చిన దరఖాస్తులు 1,74,169

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పురపాలికలలో సెల్ఫ్ అసెస్‌మెంట్ స్పందన ఆశించిన స్థాయిలో రావడం లేదు. 2020 సంవత్సరంలో సెల్ఫ్ అసెస్‌మెంట్ ప్రారంభించి నప్పటికీ ప్రజలు ఎవరూ ఆసక్తి చూపించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల పరిధిలో ఉన్న పురపాలికల్లో గడిచిన నాలుగైదు సంవత్సరాలుగా 1,74,169 దరఖాస్తులు మాత్రమే అందాయి. ప్రతి సంవత్సరం వేలాదిగా నివాసాలకు ప్రభు త్వం అనుమతి ఇస్తుంది. ఇక పాత నివాసాలు కూడా లక్షల్లో ఉన్నాయి. వాటిలో అసెస్‌మెంట్ చేసుకోని నివాసాలు లక్షల్లో ఉన్నాయి. వీటన్నింటిని అసెస్‌మెంట్ చేయడం ద్వారా భారీ ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. అన్ని కలిసిన పురపాలికలకు ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదు. పురపాలికలకు సంబంధించిన ఆదాయం విషయంలో అధికారులు దృష్టిసారించడం లేదు. దీంతో వచ్చే ఆదాయం అంతంత మాత్రంగానే ఉంది. ప్రజలు కార్యా లయాలకు రాకుండా సెల్ఫ్ అసెస్‌మెంట్ చేసుకో వాలంటూ పురపాలక శాఖ అధికారులు ప్రకటిం చారు. సెల్ఫ్ అసెస్‌మెంట్ విధానాన్ని 2020 నవంబరు 23వ తేదిన ప్రారంభించారు. అప్పటి నుంచి ఈనెల 21వ తేది వరకు మొత్తం దరఖాస్తులు 1,74,169 అందగా, వాటిలో 17,057 దరఖాస్తులు తిరిస్కరించారు. సర్టిఫి కెట్‌లు జారీ చేసిన 1,57,112 ఉన్నాయి. నివాసాలకు సంబంధించి సెల్ఫ్ అసెస్‌మెంట్ చేసుకునే విధానాన్ని పురపాలక శాఖ ప్రారంభించింది. సెల్ఫ్ అసెస్‌మెంట్‌పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడంలో పురపాలక శాఖ విఫలమైందన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రజలకు అధికా రుల చుట్టూ తిరగకుండా, దళారులను ఆశించకుండా ఈ విధా నాన్ని ప్రారంభించింది. దీనిపై పూర్తిస్థాయిలో ప్రచారం నిర్వహించాల్సి ఉంది. కానీ అలా చేయడం లేదు. దాదాపు నాలుగున్నర సంవత్సరాలు కావోస్తున్న ఫలితం శూన్యం. అధికారులు ఇప్పటికైనా దృష్టిసారించి సెల్ఫ్ అసెస్‌మెంట్‌పై ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే కన్ఫ్యూజన్ పార్టీ

## మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక కన్ఫ్యూజన్ పార్టీ అన్నారు. సోమవారం ఆయన ఢిల్లీలో మాట్లాడారు. చేవెళ్ల పార్లమెంటు ప్రజలు అసెంబ్లీ ఎన్నికలతో సంబంధం లేకుండా మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి వైపు పార్టీలకు అతీతంగా మొగ్గు చూపారన్నారు. డిపాజిట్లు రాని అసెంబ్లీలో ఇప్పుడు భారీ మెజా రిటీ వస్తుందన్నారు. రాజ్యాంగంపై మా ట్లాడే హక్కు కాంగ్రెస్ వాళ్లకు లేదని, స్వాతం త్ర్యం వచ్చినప్పటి నుంచి 31శాతం దళితులు ఉన్న రాయ్‌బరేలీలో అవకాశం ఇవ్వకుండా గాంధీ కుటుంబానికి రిజర్వ్ చేసుకున్నారన్నారు. లిక్కర్ స్కామ్‌లో ప్రమేయం ఉన్న ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయమని అరచి గగ్గోలు పెట్టిన కాంగ్రెస్‌పార్టీ అదే లిక్కర్ కేసులో అరెస్టు అయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మద్దతు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# ఈసారి మోసపోతే గోస పడ్తారు..



మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

ఆరు గ్యారంటీలు అమలవుతున్నాయా.?
సాధ్యంకాని వాగ్దానాలతో ప్రజలను
మోసం చేసిన కాంగ్రెస్
గ్రాడ్యుయేట్లు ఆలోచించి ఓట్లు వేయండి
ఆత్మీయ సమావేశసభలో
టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**కొత్తగూడెం, మే 20, ప్రభాతవార్త:** ఈసారి కూడా మోసపోతే గోసపడ్తారు.. ఆరు గ్యారెంటీలు అమలుకు సాధ్యం కాని వాగ్దానాలతో అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ తెలంగాణను అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ విచ్చలవిడి తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని, ప్రజలు మార్పును కోరుకున్నారని, అధికారం ఎవడబ్బ సొమ్ము కాదని స్పష్టం చేశారు. మార్పును స్వాగతిస్తున్నామని తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి నిత్యం పోరాడుతామన్నారు. గడిచిన కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ వైఖరి ప్రజలకు అర్థమైందని, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ప్రచారాల్లో తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకుంటున్నారని, ఆరు గ్యారంటీలు ప్రజలకు చేరాయా.? రూ. 2500 మహిళలకు అందాయా అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి ఉన్నప్పుడు 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, వాటిని ప్రచారం చేసుకొని నిరుద్యోగుల మద్దతు పొందడంలో విఫలమయ్యామని అన్నారు.

**అబద్ధాల రేవంత్ ప్రభుత్వాన్ని నమ్మకండి**

కాంగ్రెస్ 65 యేళ్ల పాలనలో చేసింది శూన్యమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అభివృద్ధి జరిగింది కేసీఆర్ హయాంలోనే అని స్పష్టం చేశారు. కొత్తగూడెం అగ్నిగుండం అని, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది ఈ ప్రాంతమని గుర్తు చేశారు. ఏనాడైనా మెడికల్ కాలేజీ వస్తుందని అనుకున్నారనా, కొత్తగూడెంని జిల్లా అవుతుందని బావించారని, అవి సాధ్యం చేసింది కేసీఆర్ అన్నారు. మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఊసరవెల్లిలా రంగులు మార్చినట్లు పథకాలు అమలు చేయడంలో తేదీలు మారుస్తున్నారని విమర్శించారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి బిట్స్ పిలానీ లో చదివి గోల్డ్ మెడల్ సాధించి అమెరికాలో ఉద్యోగం చేస్తూ మాతృభూమికి తన ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఉద్యోగాన్ని వదులు కొని వచ్చిన వ్యక్తి రాకేష్‌రెడ్డి అని అన్నారు. విద్యావంతులు గ్రాడ్యుయేట్లు ఉదాసీనంగా ఉంటే మోసానికి ఓటేసినట్లేనని అన్నారు. మీ తరపున గళమెత్తి కొట్లాడాలంటే రాకేష్‌రెడ్డి లాంటి విద్యావంతులకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.

# నేడు దేవాదాయ శాఖపై మంత్రి కొండా సురేఖ సమీక్ష

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త :** నేడు దేవాదాయ ధర్మాదాయ శాఖపై ఆ శాఖ మంత్రి కొండా సురేఖ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించ నున్నారు. హైదరాబాద్ బొగ్గులకుంటలోని శాఖ ప్రధాన కార్యాలయంలో ఈ సమీక్ష జరుగనుంది. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, అడిషనల్ కమిషనర్లు పాల్గొంటారని ఆ శాఖ వర్గాలు తెలిపారు. ఇదిలా ఉండగా, దేవాదాయ శాఖ మంత్రిగా కొండా సురేఖ బాధ్యతలు చేపట్టిన తరువాత నిర్వహిస్తున్న తొలి సమావేశం కావడంతో మంత్రి శాఖకు సంబంధించి ఎలాంటి కొత్త నిర్ణయాలు తీసుకుంటారోనన్న చర్చ ఆ శాఖ వర్గాల్లో జరుగుతోంది. ఇటీవలే దేవాదాయ శాఖ పరిధిలోని భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలనీ, దీనికి సంబంధించి కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో నేడు నిర్వహించనున్న సమీక్షలో ఉన్నతాధికారులకు ఏ అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేస్తారో చూడాలి.

# జూన్ 6నుంచి 8 వరకు 'నేషనల్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్'

## హయత్‌నగర్ వర్డ్ అండ్ డీడ్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహణ




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న శ్రీరంగం సత్యం, కృష్ణారెడ్డి, చిత్ర, జమీల్ తదితరులు

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** 47వ సీనియర్ నేషనల్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ జూన్ 6నుంచి జూన్ 8వరకు హైదరాబాద్‌లోని హయత్‌నగర్ వర్డ్ అండ్ డీడ్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించ నున్నట్లు తెలంగాణ స్టేట్ త్రోబాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ శ్రీరంగం సత్యం తెలిపారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మ కమైన టోర్న మెంట్‌కు దేశవ్యాప్తంగా 26 రాష్ట్రాల నుంచి 750మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. దీనికి ముఖ్య అతిథులుగా సిఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క, మంచిర్యాల ఎమ్మెల్యే త్రోబాల్ చైర్మన్ పి.ప్రేమ్ సాగర్‌రావులతో పాటు పలువురు అధికారులు హాజరవుతారన్నారు. అలాగేఈనెల 25న ఉదయం 10 గంటలకు వర్డ్అండ్‌డీడ్ స్కూల్ ప్రాంగణంలోనే తెలంగాణ త్రోబాల్ జట్టును ఎంపిక చేసి..అదేరోజు ఛాపింయన్‌కు సంబంధించిన అధికారిక జెర్సీ,లోగోను ఆవిష్కరిస్తామన్నారు. ఇంత గొప్ప ఈవెంట్ నిర్వహణకు హైదరాబాద్‌కు అవకాశం కల్పించినందుకు త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు కృతజ్ఞతలు తెలిజేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కృష్ణారెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ కృష్ణ రాజ్‌పుర్, చిత్ర, ట్రెజరర్ జమీల్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక వడ్డీ 'స్కాం'



## రూ.200 కోట్లు టోకరా

### హైదరాబాద్‌లో బాధితుల ఆందోళన

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** అధిక వడ్డీ పేరుతో భారీ ఎత్తున డిపాజిట్లు వసూలు చేసిన ఒక ప్రైవేటు సంస్థ రాత్రికి రాత్రి బోర్డు తిప్పేసిన వైనం నగరంలోని ఆబిడ్స్ లో చోటుచేసుకుంది. ఆబిడ్స్ లోని తెలంగాణ కోఆపరేటివ్ బ్యాంకులో జనరల్ మేనేజర్‌గా పని చేసే మహిళ నిమ్మగడ్డవాని బాల, బ్యాంకుకు వచ్చి డబ్బు డిపాజిట్ చేయాలనుకున్న వినియోగదారులను అధిక వడ్డీ పేరుతో ఆకర్షించింది. ఈ కుంభకోణంలో భాగంగా అంతకుముందు అదే బ్యాంకు సమీపంలో తన భర్త మేకా నేతాజీతో శ్రీ ప్రియాంక ఎంటర్‌ప్రైజెస్ పేరుతో ఒక ప్రైవేట్ కార్యాలయం తెరిపించడమే కాక, ఏజెంట్లను నియమించుకుని డబ్బులు దండుకునే పని మొదలుపెట్టింది. తమ బ్యాంకుకి వచ్చే కొందరు ఖాతాదారులని మార్కెట్‌లో ఉన్న వడ్డీరేటు కంటే అధికంగా చెల్లిస్తామని నమ్మబలికి, వారిని తన ప్రైవేటు సంస్థకు పంపించింది. దాదాపు 500మందికిపైగా సామాన్యుల నుంచి రూ.200 కోట్లకుపైగా డిపాజిట్లను సేకరించింది. అనంతరం మొత్తంలో డబ్బు జమవ్వడంతో నిందితు రాలు బాల బృందం తమ సంస్థ బోర్డు తిప్పేసి రాత్రికి రాత్రి పరారయ్యారు. ఈ స్కామ్‌లో నిందితురాలి భర్తతో పాటు ఆమె కొడుకు శ్రీహర్షలు కూడా నిందితులుగా ఉన్నారు. ఈ మేరకు ఆబిడ్స్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదవ్వగా, దానిని బషీర్‌బాగ్ నేరపరిశోధన శాఖకు పోలీసులు బదిలీ చేశారు. తమకు న్యాయం చేయా లంటూ బషీర్‌బాగ్ సీసీఎస్ పోలీస్ స్టేషన్ వద్ద బాధితులు ఆందోళనకు దిగారు.

# అమేథి, రాయబరేలీలో కాంగ్రెస్ విజయం ఖాయం

## రైతు నోట్లో మన్ను కొట్టిన మోడీ.. రాహుల్‌పై ఆరోపణలు: మాజీ ఎంపి విహెచ్



**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** అమేథి, రాయ బరేలీలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని బిజెపి దేశంలో అత్యధిక స్థానాలను కోల్పో తుందని మాజీ ఎంపి మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాహల్‌గాంధీ మొగోడు ఆయన ఎక్కడికి పారిపోలే అని హనుమంతరావు ప్రకటించారు. రైతుల నోట్లో మన్ను కొట్టిన మోడీ కావాలనే రాహుల్‌గాంధీపై ఆరోపణలు చేస్తున్నాడని ఆయన విమర్శిం చారు. మోడీ హఠావో దేశ్ బాచావో అని ప్రజలు కోరుకుం టున్నారని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు, అదేవిధంగా తూర్పునుంచి పడమర వరకు ఆయన పాద యాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసు కొన్నా రని తెలిపారు.

ఇండియా కూటమి గెలుపు ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. మంగళ వారం జరిగే రాజీవ్‌గాంధీ 33 వర్ధంతికి రావా లని రేవంత్‌రెడ్డిని ఆహ్వానించామని తెలిపారు.

# పిసిసి ప్రచార కమిటీ కోఆర్డినేటర్ నర్సింహాచారి

**హైదరాబాద్,మే 20, ప్రభాతవార్త:** టిపిసిసి ప్రచార కమిట స్టేట్ కో ఆర్డినేటర్‌గా ఈ వి నర్సింహచారీని నియమించినట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ తెలిపారు. నర్సింహచారీ నియామకంతో కాంగ్రెస్ పార్టీ పాలసీలు ప్రజలకు సులభంగా తీసుకొని వెళ్ళడానికి వీలవుతుందని మధుయాష్కీ పేర్కొన్నారు.

# గుండెపోటుతో గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో వ్యక్తి మృతి

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** గుండెపోటు రావడంతో గోదావరి ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన జగన్‌రావు(45) నగరంలోని ఎల్లంపేటలో ఉంటున్న తన అల్లుడు ఇంటికి గోదావరి ఎక్స్‌ప్రెస్ జనరల్ భోగీలో వస్తున్నాడు. కాగా అతనికి గుండెపోటు రావడంవల్ల మార్గ మధ్యలో రైల్లోనే మృతి చెందాడు. రైలు సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకున్న తరు వాత మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# లాసెట్‌కు అపరాధ రుసుంతో 23 వరకు దరఖాస్తుల స్వీకరణ

## జూన్ 3న లాసెట్, పిజి లాసెట్ పరీక్షలు

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్-2024తోపాటు పీజీ లా కోర్సుల్లో చేరడానికి నిర్వహించే పీజీలాసెట్-2024కి సంబంధించిన దరఖాస్తులను అపరాధ రుసుం రూ. 2000తో ఈ నెల 23 వరకు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు 35వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్టు తెలిసింది. లాసెట్ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 28న జారీ చేశారు. మార్చి 1 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. అపరాధ రుసుం రూ. 2000తో ఈ నెల 20వరకు దరఖాస్తులను స్వీకరించనుండగా.. దానిని 23 వరకు పొడిగించినట్టు కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లాసెట్-2024 పరీక్షను ఈసారి రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. విద్యార్థుల నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో జూన్ 3న రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించాలని నిర్ణయించారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను జూన్ 3న ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు మరో సెషన్‌ను మధ్యాహ్నం 12,30 గంటల 2 గంటల వరకు నిర్వహించనున్నారు. పీజీలాసెట్‌తోపాటు.. 5 సంవత్సరాల లాకోర్సులో ప్రవేశాల కోసం జూన్ 03న మధ్యాహ్నం 4 గం. నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నారు.

# కేజ్రీవాల్ రిమాండును పొడిగించాలి

## సిబిఐ ప్రత్యేక కోర్టుకు ఇడి వినతి

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి మధ్యంతర బెయిల్‌పై వచ్చి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ రిమాండును రెండు వారాలు పొడిగించాలని సిబిఐ ప్రత్యేక కోర్టును ఇడి కోరింది. ఈ మేరకు ఇడి అధికారులు సోమవారం నాడు సిబిఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వచ్చే జూన్ నెల 2న కేజ్రీవాల్ రిమాండు గడువు ముగుస్తున్నందున ఈలోనే ఆయన జుడిషియల్ కస్టడీని 14 రోజులపాటు పొడిగించాలని ఇడి కోరింది. గత మార్చి నెల 21న కేజ్రీవాల్‌ను ఇడి అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన తీహాడ్ జైల్లో వుండడం విదితమే. కాగా పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ ఆప్ తరపున ప్రచారం చేసేందుకు కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు 21 రోజుల మధ్యంతర బెయిల్ ఇచ్చింది. జూన్ నెల 2న ఆయన లొంగిపోవాలని కూడా ఆదేశించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ నేపథ్యంలో ఆయన ఈ నెల 10న తీహార్‌జైలు నుంచి విడుదలయ్యారు. అప్పటి నుంచి ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. అయితే ఇడి అధికారులు అనూహ్యంగా కేజ్రీవాల్ రిమాండును పొడిగించాలని కోర్టును కోరారు.

# మతిభ్రమించిన హరీశ్‌రావు, కెటిఆర్.. తీన్మార్ మల్లన్నదే విజయం


## టిపిసిసి అధికారప్రతినిధి భవానిరెడ్డి, లింగంయాదవ్




సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిపిసిసి అధికార ప్రతినిధి భవానిరెడ్డి

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి నాయకులు హరీష్‌రావు, కెటిఆర్‌లు మతిభ్రమించి మాట్లాడుతున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి భవానిరెడ్డి విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లా డుతూ ఆగస్టు 15న రెండులక్షల రూపాయల రుణాలు మాఫీచేసి హరీష్ రావు, కెటిఆర్ గూబ గుయ్యి మనేలా చేస్తామని ఆమె హెచ్చరించారు. పదేళ్ల మీపాలన చీదరించుకొని ప్రజ లు తిర స్కరించారని ఆమె చెప్పా రు. కొత్త గూడెం లో రైతు లకు బేడిలు వేసింది ఎవరో ప్రజలకు తెలుసని భవానిరెడ్డి ఎద్దేవా చేశారు. ఉద్యోగస్తులకు నెలనెల టంచన్‌గా ఒకటో తారీఖు జీతాలు ఇచ్చేది కాంగ్రెస్ అని మీరు జీతాలు ఇవ్వకుండా ఉద్యోగులను వేధించారని మీది అసమర్థ పాలన అని ఆమె ఆరోపించారు. మీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని పెట్టడమే ఉద్యమకారులను అవమానించడమని భవానిఅన్నారు. సమస్యలపై తీన్మార్ మల్లన్న పోరాటం చేశాడని ఆయన గెలుస్తారని ఆమె జోస్యం చెప్పారు. పిసిసి అధికార ప్రతినిధి లింగం యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ గడిల పాలనకు వ్యతిరేకంగా తీన్మార్‌మల్లన్న పోరాడినారని అన్నారు. నిరుద్యోగులకు అండగా ఉండి పోరాటం చేసిన మల్లన్న ను గెలిపించాలని కెటిఆర్ మొసలి కన్నీరుకు ప్రజల నుంచి సానుభూతి వ్యక్తం కాదని ఆయన తెలిపారు. పదేళ్ళలో కెటిఆర్ ఒక్క ఉద్యోగం ఇచ్చావా మేం అధికారంలోకి రాగానే ముప్పైవేల ఉద్యోగాలు ఇచ్చామని ఆయన తెలిపారు.

# లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన పంచాయతీరాజ్ సీనియర్ అసిస్టెంట్



పట్టుబడిన సీనియర్ అసిస్టెంట్ భాస్కర్‌రావు

**సిరిసిల్ల బ్యూరో, మే 20, ప్రభాతవార్త :** లంచం తీసుకుంటూ ఓ అధికారి అవినీతి నిరోధక అధికారులకు చిక్కాడు. ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించిన బిల్లుల కోసం వెళితే లంచం అడగడంతో బాధిత కాంట్రాక్టర్ ఎసిబిని ఆశ్రయించాడు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తోన్న భాస్కర్‌రావు లంచం తీసుకుంటూ ఎసిబికి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఎసిబి డిఎస్పీ రమణమూర్తి కథనం ప్రకారం.. గంభీరావుపేట మండలం లింగన్నపేటలో 2021లో మైనారిటీ వెల్ఫేర్ ఫండ్‌తో కబ్రస్తాన్ ప్రహరీగోడ నిర్మాణం 4.35 లక్షలతో గోలి వెంకటేష్ అనే కాంట్రాక్టర్ పూర్తి చేశాడు. ఈ నిర్మాణానికి సంబంధించిన బిల్లులు నాలుగునెలల క్రితం మంజూరుకావడంతో పంచాయతీరాజ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న భాస్కర్‌రావును..కాంట్రాక్టర్ వెంకటేష్ సంప్రదించాడు. బిల్లులు కావాలంటే రూ. 8 వేలు లంచం ఇవ్వాలని భాస్కర్‌రావు డిమాండ్ చేశాడు. బతిమిలాడగా ఏడువేలు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. నాలుగు నెలలుగా బిల్లుల కోసం వెంకటేష్ తిరుగుతున్న పట్టించుకోలేదని లంచం ఇస్తేనే బిల్లులు చేస్తానని చెప్పడంతో ఎసిబిని ఆశ్రయించాడు. ఏడువేల రూపాయలను కలెక్టరేట్‌లోని పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో భాస్కర్‌రావు తీసుకుంటుండగా ఎసిబి అధికారులు దాడిచేసి పట్టుకున్నారు. అనంతరం భాస్కర్‌రావును అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎసిబి డిఎస్పీ తెలిపారు.

# ఓరుగల్లులో క్రికెట్ స్టేడియం నిర్మాణంపై అపెక్స్ కమిటీలో చర్చిస్తాం

వరంగల్‌లో రంజీ మ్యాచ్‌లు నిర్వహిస్తాం
ప్రతీ జిల్లాలో ఒక స్టేడియం నిర్మిస్తాం
త్వరలో రాష్ట్రస్థాయి టి-20 టోర్నీ
రాష్ట్రవ్యాప్తంగా 29 కేంద్రాల్లో క్రికెట్ సమ్మర్ క్యాంపులు
హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** అంతర్జాతీయ క్రీడాకారులకు నిలయమైన ఓరుగల్లులో అధునిక అంగులతో త్వరలో కొత్త క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్‌రావు హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 29 కేంద్రాల్లో హెచ్‌సీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా వరంగల్ ఎల్‌బీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించి క్రికెట్ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హెచ్‌సీఏ ఆధ్వర్యంలో ప్రతీ జిల్లాకు ఒక క్రికెట్ స్టేడియాన్ని నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. దీనిపై త్వరలో అపెక్స్ కౌన్సిల్ చర్చిస్తామన్నారు. ఈ క్రమంలో ఓరుగల్లులో కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియాన్ని నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఇక్కడ రంజీ మ్యాచ్‌లను కూడా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతంలోని ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్రస్థాయి టీ-20 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. జిల్లా నుంచి ఒక జట్టును తీసుకుని ఈ పోటీలను నిర్వహించడం వల్ల ప్రతిభ క్రీడాకారులను గుర్తించేందుకు దోహదపడుతుందన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మర్ క్రికెట్ శిక్షణ శిబిరంలో 3,500 మంది ఔత్సాహిక క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. వీరి కోసం రూ.1.50 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ ఉపాధ్యక్షుడు దల్జిత్‌సింగ్, సహాయ కార్యదర్శి బసవరాజు, వరంగల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌గౌడ్, కార్యదర్శి చాగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జమీర్ అహ్మద్, నజీముద్దీన్, బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పొగుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా కోర్టు న్యాయమూర్తిగా తెలుగు మహిళ



**వాషింగ్టన్, మే 20:** అగ్రరాజ్యం అమెరికాలో తెలుగు మహిళ జయబాదిగకు అరుదైన గౌరవం దక్కింది. కాలిఫోర్నియాలోని శాక్రమెంట్ కౌంటీ సుపీరియర్ కోర్టు జడ్జిగా ఆమె నియమితులయ్యారు. దీనితో తెలుగు రాష్ట్రాల నుంచి కాలిఫోర్నియాలో జడ్జిగా బాధ్యతలు చేపట్టిన తొలి వ్యక్తిగా నిలిచారు. 2022 నుంచి ఇదే కోర్టులో కమిషనర్‌గా కొనసాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడకు చెందిన జయ బాదిగ హైదరాబాద్‌లోగ్రాడ్యుయేషన్‌చేసారు. అనంతరం అమెరికా వెళ్లిన ఆమె బోస్టన్ విశ్వవిద్యాలయంలో ఎంఎ పూర్తిచేసారు. ఆ తర్వాత శాంటాక్లారా విశ్వవిద్యాలయంనుంచి లా డిగ్రీ పొందారు. 2009లో కాలిఫోర్నియా రాష్ట్ర బార్‌పరీక్షను కూడా క్లియర్‌చేసారు. పదేళ్లకుపైగా న్యాయవాదవృత్తిలో ప్రైవేటు ప్రాక్టీస్‌లోకొనసాగుతున్నారు. ఈ క్రమంలో లాభాపేక్ష లేకుండా పలు కేసుల్లో ప్రభుత్వం తరపున వాదించారు. అలాగేమెక్‌జార్జ్ స్కూల్ ఆఫ్‌లాలో అధ్యాపకురాలిగాకూడా పనిచేసారు.

# అలిపిరి నడకదారిలో మళ్లీ జంట చిరుతలు

## తిరుమల జిఎన్‌సి చివరిమెట్ల వద్ద సంచారం, భయంతో భక్తులు పరుగులు

**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందనామస్మరణలతో నిత్యం భక్తులతో రద్దీగా ఉండే అలిపిరి కాలినడక మార్గంలో సోమవారం సాయంత్రం జంట చిరుతల సంచారం కలకలం రేపింది. ఒక్కసారిగా మెట్లకు సమీపంలోని అటవీప్రాంతంలో కనిపించడంతో భక్తులు కేకలు వేస్తూ భయంతో పరుగులుతీశారు. ఈ సంఘటనతో తిరుమల జిఎన్‌సి టోల్‌గేట్ సమీపంలోని విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. అటవీశాఖ సిబ్బంది ఆ ప్రాంతంలో చిరుతల సంచారం, పాదముద్రలను గుర్తించేందుకు చర్యలు తీసుకున్నారు. నడకమార్గంలో తిరుమలలో చివరిమెట్లు వద్ద చిరుతల సంచారంతో అక్కడ భక్తులు భయంతో వస్తున్నారు. సోమవారం సాయంత్రం నుండి మోకాళ్లపర్వతం మీదుగా తిరుమలకు వస్తున్న భక్తులను గుంపులుగుంపులుగా వచ్చేలా చూస్తున్నారు. మూడునెలల తరువాత నడకమార్గంలో చిరుతలు కనిపించ డంతో అటవీశాఖ అప్రమత్తమైంది. దట్టమైన శేషాచలం కొండల్లోని సప్తగిరులకు కాలినడక మార్గాల్లో "గోవిందా..గోవింద" నామస్మరణల తో భక్తివిశ్వాసాలతో వచ్చే భక్తులకు పూర్తిరక్షణ కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ అమలుచేస్తోంది. గతంలో గాలిగోపు రంనుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం పరిస రాల్లో సంచరించే చిరుతలు ఏకంగా తిరుమలలో చివరిమెట్ల ప్రాంతంలో సంచారం అందరిలోనూ భయంగొల్పిస్తోంది. గతంలో పట్టివదలిన చిరు తలే ఇప్పుడు సంచరిస్తున్నట్లు భావిస్తున్నారు. మొత్తంమీద చిరుతలను పట్టివేయడానికి చర్యలు తీసుకునేందుకు టిటిడి ఉపక్రమించింది



## పట్టభద్రుల ఎంఎల్‌సి ఉపఎన్నికలో కాంగ్రెస్‌కు సిపిఐ మద్దతు

### పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** ఖమ్మం-నల్గొండ- వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కి కి సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్ధతు ప్రకటించింది. జాతీయస్థాయిలో ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న కాంగ్రెస్, సీపీఐ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా కూటమిగా పోటీ చేశాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గుర్తు చేశారు. అలాగే మతోన్మాద బీజేపీని ఓడించేందుకు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకి సీపీఐ మద్ధతు ప్రకటించిందన్నారు. శాసనమండలి ఉప ఎన్నికలో మద్ధతును ఇవ్వాలని కాంగ్రెస్ చసిన విజ్ఞప్తి మేరకు పార్టీలో చర్చించి, కాంగ్రెస్ అభ్యర్థిని సమర్థించాలని నిర్ణయించినట్టు తెలిపారు. నల్గొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ విజయం కోసం సీపీఐ శ్రేణులు, విద్యార్థి, యువజన సంఘాలు ప్రజాసంఘాలు కృషి చేయాలని కూనంనేని సాంబశివరావు సూచించారు.

# సెల్ థెరపీ మానవాళికి దేవుడిచ్చిన వరం

### సెమినార్‌లో వైద్య నిపుణులు

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త :** సెల్ థెరపీ మానవాళికి దేవుడిచ్చిన వరమనీ, ఈ థెరపీతో 4వ దశ కేన్సర్ రోగిని నయం చేయవచ్చని పలువురు వైద్య నిపుణులు అభిప్రాయపడ్డారు. కణ పునరుత్పత్తిపై భారతదేశపు మొట్టమొదటి సెల్ థెరపీ సెమినార్‌ను నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ సెమినార్‌లో యూరోపియన్ వెల్నెస్ బయోమెడికల్ గ్రూపు అధిపతి డా.అల్లం రవి, ప్రొఫెసర్ డా.మైక్ తన బృందంతో కలిసి సెల్ థెరపీ శాస్త్రీయ పరిణామాలపై భారతీయ వైద్యులు, శాస్త్రవేత్తలను సమన్వయం చేయడానికి ఈడబ్ల్యూబీజీ లూప్ యాప్‌ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ సెమినార్‌లో ఈడబ్ల్యుబిజి వ్యవస్థాపకులు ప్రొ.మైక్ మాట్లాడుతూ సెల్ థెరపీ అధునాతన వైద్య సాంకేతికతో అవయవాల పునరుత్పత్తి అనీ ఇది దెబ్బతిన్న కణజాలాలు, అవయవాలను మరమ్మత్తు చేయడానికి లేదా భర్తీ చేయడానికి మూల కణాలు లేదా ప్రత్యేక కణాలను ఉపయోగిస్తుందన్నారు. ఈడబ్ల్యూజీని భారతదేశానికి తీసుకు రావడానికి చొరవ తీసుకున్న భారతీయ శాస్త్రవేత్త డా.అల్లం రవితేజ్ సెల్ థెరపీ భారతీయులకు ఎలా ప్రయోజనం చేకూరుస్తుంది అనే అంశంపై శాస్త్రీయ అవగాహనలను పంచుకున్నారు. సెల్ థెరపీ టెక్నిక్ డయాగ్నసిస్ కోసం దేశంలో ఒక తయారీ కర్మాగారాన్ని స్థాపించాలని యోచిస్తున్న ఈడబ్ల్యూబీజీ కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలను వివరించారు. సెమినార్‌లో బొలిశెట్టి సత్యనారాయణ సెల్ థెరపీపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.

## ఎస్‌బిఐ రివార్డ్ పాయింట్ల పేరిట చీటింగ్

### అప్రమత్తంగా ఉండాలన్న స్టేట్ బ్యాంక్

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** సైబర్ మోసాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. తాజాగా ఎస్‌బిఐ ఖాతాదారులను సైబర్ నేరగాళ్లు లక్ష్యంగా చేసుకున్నట్లు ఆ బ్యాంకు గుర్తించింది. ఎస్‌బిఐ క్రెడిట్, డెబిట్ కార్డులు వాడితే రివార్డ్ పాయింట్స్ వస్తుండటం సాధారణం. వాటిని తర్వాత మూవీ టికెట్లు, ఇతర ఈ కామర్స్ సైట్లలో చేసే షాపింగ్‌కు కూడా వాడుకోవచ్చు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సైబర్ నేరగాళ్లు సరికొత్త మోసాలకు పాల్పడుతున్నారు. ఎస్‌బిఐ రివార్డ్ పాయింట్లు యాక్టివేట్ అయ్యాయంటూ లింక్‌లు పంపుతున్నారు. అది నిజమని నమ్మి ఆ లింక్స్ మీద క్లిక్ చేస్తే వారి ఖాతా ఖాళీ అవుతోంది. తాజాగా ఎస్‌బిఐ రివార్డ్ పాయింట్స్ 7,250 రూపాయలు యాక్టివేట్ అయ్యిందని, అది ఈ రోజుతో ముగిసిపోతోందని సైబర్ నేరగాళ్లు కింక్‌లు పంపుతున్నారు. ఆ సొమ్ము కావాలంటే ఎస్‌బిఐ రివార్డ్స్ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలని, తద్వారా మీ ఖాతాలో రివార్డ్ సొమ్ము జమ చేస్తారని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఆ మెసేజ్‌తో పాటు, ఎస్‌బిఐ యోనో పేరుతో ఓ లింక్‌ను కూడా పంపుతున్నారు. ఇది నిజమని నమ్మి దాని మీద క్లిక్ చేయడంతో ఒక వ్యక్తి ఖాతా నుండి ఏకంగా 50 వేల రూపాయలు మాయమయ్యాయి. సైబర్ నేరాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## అంత్యక్రియల ఖర్చు భరించలేక కెనడాలో అనాథశవాల్లా వదిలేస్తున్నారు!

**టొరంటో, మే 20:** కెనడాలో పౌరులు అత్యంత దారుణ పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. చనిపోయిన కుటుంబసభ్యుల అంత్యక్రియలు నిర్వహించలేక అనాథ శవాల్లా వాటిని వదిలేస్తున్నారు. అంత్యక్రియల ఖర్చు 30 లక్షల రూపాయలకు పైగానే వ్యయం చేయాల్సి వస్తోందని, అంత సొమ్ముభరించడం తమ వల్ల కాదని చేసేది లేక దిక్కులేని శవాల్లా వాటిని వదిలేస్తున్నారు. దీనితో అనాథ మృతదేహాల సంఖ్యపెరుగుతోంది. దాదాపు దేశమంతటా ఇదేపరిస్థితి నెలకొంది. అంటారియోప్రావిన్స్‌లో 2013లో 242 అనాథ శవాలను గుర్తించగా పదేళ్ల తిరిగేసరికి అంటే 2023నాటికి ఆ సంఖ్య 1183కి పెరిగింది. మృతదేహాలవద్ద లభించిన ఆధారాలను బట్టి అవి తమవారివేనని కుటుంబసభ్యులు గుర్తించినప్పటికీ అంత్యక్రియల ఖర్చుకు భయపడి తీసుకెళ్లేందుకు ముందుకు రావడంలేదు. కెనడాలో అంత్యక్రియలకు సగటున 30 వేల డాలర్లకుపైనే అవుతోంది. గ్రేటర్ టొరంటోలో అయితే ఇది 34వేల డాలర్లుగ ఉంది. అంటే మనకరెన్సీలో ఇది దాదాపు 27 లక్షలు. ఇది ఒక్క అంత్యక్రియల నిర్వహణ ఖర్చుమాత్రమే. ఇతర ఖర్చులు కూడా కలుపుకుంటే 30 లక్షలు దాటేస్తోంది. ఇంతింత ఖర్చును భరించలేని కుటుంబాలుతమ రక్తసంబధీకులను కూడా అనాథల్లా అంత్యక్రియలను నిర్వహించలేని దయనీయస్థితిలో వదిలేసి వెళ్లిపోతున్నారు.



# కిర్గిజ్‌స్థాన్ ఘటనలపై సిఎం రేవంత్ ఆరా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 20:** కిర్గిజ్‌స్థాన్ ఘటనలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. సిఎం ఆదేశాల మేరకు అధికారులు బిష్కెక్‌లోని భారత రాయబారితో మాట్లాడారు. అక్కడ జరిగిన ఘటనల్లో భారతీయ విద్యార్థులు ఎవరూ గాయపడలేదని...అంతా క్షేమంగానే ఉన్నారని రాయబారి తెలిపారు. సోషల్ మీడియా పోస్టులో నిజం లేదని స్పష్టం చేశారు. కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో గత రెండు,మూడు రోజులుగా భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ విద్యార్థులు ఉంటున్న హాస్టళ్లపై దాడులు జరుగుతున్న ఘటనలు కలవర పెడుతున్నాయి. ఈ గొడవల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వైద్య విద్యనభ్యసించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి కిర్గిజ్‌స్థాన్ వెళ్లిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్న వేళ... సిఎం రేవంత్ స్పందించారు.

**కిర్గిజ్‌స్థాన్‌లో మన విద్యార్థుల రక్షణ కోసం చర్యలు తీసుకోవాలి: ఓవైసి**

కిర్గిజ్‌స్థానలో కొందరు స్థానికులు మన దేశ విద్యార్థులపై హింసకు పాల్పడుతున్నారని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి అన్నారు. ఒక విద్యార్థి తనకు ఫోన్ చేసి ఐదు రోజులుగా ఏమీ తినలేదని చెప్పినట్లు ఆయన తెలిపారు. మన విద్యార్థుల రక్షణ కోసం కేంద్ర మంత్రి జైశంకర్ పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు.

అక్కడి పరిస్థితులు మెరుగుపడకపోతే భారతీయ విద్యార్థుల్ని స్వదేశానికి తీసుకొచ్చేం దుకు ప్రయత్నం చేయాలని కోరారు.

## ఎరువుల వినియోగం తగ్గించండి

### రాష్ట్రాలకు కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖ సూచన

**హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త:** వ్యవసాయ పంటలకు ఎరువులు ప్రధానంగా యూరియా వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు సూచన చేసింది. యూరియా వినియోగం రానురాను ఎక్కువవుతోందని ఫలితంగా దాని ప్రభావం సాగు భూములపై చూపుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. కాగా తెలంగాణలో పంటల సాగులో ఎరువుల వాడకం ప్రధానంగా యూరియా వినియోగం ఆందోళనకరంగా పెరుగుతోంది.

పైర్లు పచ్చగా, ఏపుగా పెరిగి అధిక దిగుబడులు సాధించాలన్న ఉద్దేశ్యంతో రైతులు అధిక శాతం విష రసాయనాలను విచ్చలవిడిగా వాడుతున్నారు. తెలంగాణలో ప్రతీ ఏటా వానాకాలం, యాసంగి వ్యవసాయ సీజన్లలో ఒక్క యూరియానే 20 లక్షల టన్నులకు పైగా వినియోగిస్తున్నారని అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రసాయనిక ఎరువులు, క్రిమి సంహారిక పురుగు మందుల వినియోగం అధికంగా ఉంది.

రాష్ట్రంలో మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడుతున్నట్లు వెల్లడైంది. కొన్ని జిల్లాల్లో భాస్వరం, నత్రజని, పొటాష్ ఎక్కువగా ఉన్నా మళ్లీ రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారు. ఏడేళ్ల కాలంలో తెలంగాణలో ఏకంగా 38 శాతం డై అమ్మోనియం ఫాస్ఫేట్ వినియోగం పెరిగింది. ప్రధాన వాణిజ్య పంట పత్తితో సహా పసుపు, వేరుశెనగ తదితర పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు అధికంగా సాగు చేసే ప్రాంతాల్లో భూసార పరీక్షలు నిర్వహిస్తే అందులో అవసరానికి మించి భాస్వరం ఉన్నట్లు తేలింది.

# మళ్లీ హింసాత్మక ఘటనలు!

**హెచ్చరించిన ఎపి నిఘా విభాగం**

**కౌంటింగ్ అనంతరం అప్రమత్తంగా ఉండాలని సూచన**

**పిఠాపురం, కాకినాడ వంటి చోట్ల భద్రతకట్టుదిట్టం**

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉందని ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కి కేంద్ర నిఘా విభాగం(ఇంటిలిజెన్స్) హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సత్తెనపల్లి, నగిరి, కుప్పం, పిఠాపురం. అమలాపురం, పుంగనూరు ప్రాంతాల్లో భద్రత చర్యలు చేపట్టాలని హెచ్చరించింది. కీలకంగా పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం, నారా లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరి, గన్నవరం నియోజకవర్గాల్లో పోలీసు భద్రత ఎక్కువ అవసరం ఉందని తెలిపింది. నిఘా వర్గాల సమాచారాన్ని ఉటంకిస్తూ పోలీసులు కాకినాడ సిటీ, పిఠాపురం నియోజకవర్గాల్లో అల్లర్లు జరిగే అవకాశం ఉందనే దిశలో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేసారు. ఓట్ల లెక్కింపు, తరువాత గొడవలకు ఆస్కారం ఉందనే దిశలో పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ నియోజకవర్గాలో బందోబస్తు చర్యలపై ఎన్నికల కమిషన్‌కు అప్డేట్ నివేదికలు అందిస్తున్నారు. ఇదే సందర్భంలో మంగళగిరి. కుప్పం ఇంటలిజెన్స్ హెచ్చరికలతో కాకినాడలోని ఏటిమొగ్గ, దుమ్మలపేట, రామకృష్ణారావుపేట పై ఈసీ ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసులను ఆదేశించింది. ఎన్నికల్లో గొడవలు చేసిన, ప్రేరేపించిన వ్యక్తులపై నిఘా పెట్టాలని పోలీసులకు వెల్లడించింది. కాగా ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అల్లర్లు జరగకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేయాలని ఈసీ చెప్పుకొచ్చింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో పోలీసులు ఆయా నియోజకవర్గాల్లో ఎవరెవరికి నేర చరిత్ర ఉంది..అనే దానిపై ముందుగానే గుర్తించి వారిపై నజర్ పెట్టనుంది. హింసాత్మక ఘటనల హెచ్చరికలతో ఈ రెండు నియోజకవర్గాల పోలీసులు భద్రతను పెంచారు. కౌంటర్ సమయంలో ఎలాంటి అల్లర్లు చోటు చేసుకో కుండా ఉండేలా భారీగా పోలీసు బలగాలను మోహరిస్తున్నారు. డౌట్ వచ్చిన వారిని ముందుస్థగానే గుర్తించి వారిపూ ప్రత్యేక నిఘా పెట్టనున్నారు. అయితే, కౌంటింగ్ కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరిసర ప్రాంతాల్లో కేంద్ర బలగాలను పెద్ద ఎత్తున ఈసీ మోసరించింది. పోలింగ్ రోజున జరిగిన హింసాత్మక ఘటనలను దృష్టిలో పెట్టుకుని ఓట్ల లెక్కింపు రోజున ఎలాంటి అల్లర్లు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయా జిల్లాల పోలీస్ ఉన్నతాధికారులకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. విజయవాడ, గుంటూరు. ఒంగోలు, నెల్లూరు ప్రాంతాల్లోను ఇంటిలిజెన్స్ ఆదేశాలను అనుసరించి భద్రత చర్యలు తీవ్రంగా చేసారు.

## భరణం ఇప్పించమని కోర్టును ఆశ్రయించిన మాజీమంత్రి!

**జైపూర్, మే 20:** తన భార్య, కుమారుడు వేధింపులకు గురిచేస్తున్నారని, కనీసం ఆహారం కూడా పెట్టడంలేదని సాక్షాత్తు ఓ మాజీ మంత్రి ఆరోపించారు. అంతేకాదు, తనకు వారి నుంచి రక్షణ కల్పించి, భరణం ఇప్పించాలని కోరుతూ కోర్టుకెక్కారు. రాజస్థాన్‌కు చెందిన మాజీ మంత్రి విశ్వేంద్రసింగ్ తన తనయుడు అనిరుధ్, భార్య దివ్యాసింగ్‌పై కోర్టులో పిటిషన్ వేశారు. తల్లికొడుకులు తనను వేధిస్తున్నారని మాజీ ఎంపి వాపోయారు. తనపై దాడికి తెగబడ్డారని, సరిగ్గా భోజనం కూడా పెట్టడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనకు రూ.5 లక్షల చొప్పున నెలకు భరణం ఇప్పించాలని ఆయన కోరారు. అయితే భార్య, కుమారులు మాత్రం ఈ ఆరోపణలను తోసిపుచ్చారు. తామే అసలైన బాధితులమని అంటున్నారు. నా నివాసం నుంచి కట్టుబట్టలతో బలవంతంగా గెంటేశారు. ఒకే జత బట్టలతో సంచారిగా జీవిస్తున్నాను. ఓసారి ప్రభుత్వ వసతి గృహం, కొన్నిసార్లు హోటళ్లలో దీనస్థితిలో గడుపుతున్నాను. భరత్‌పూర్‌కు వస్తే ఇంట్లోకి రానివ్వడం లేదు.

ఆస్తి మొత్తం సొంతం చేసుకోవడానికి నా భార్య, కుమారుడు కలిసి నన్ను చంపడానికి కుట్రలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. వారి ప్రవర్తనలో మార్పు వస్తుందని భావించాను కానీ అది కలని తేలిపోయింది. నేను ఉండే గదికి తాళం వేసి నన్ను బయటికి తోసేశారు. అని స్థానిక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హృద్రోగ బాధితుడిని రెండు స్టెంట్లు వేశారు. 2021, 2022లో రెండుసార్లు కరోనా బారినపడ్డాను. కానీ నా భార్య, కొడుకు ఎలాంటి శారీరక మానసిక ఆర్థిక సహకారం ఇవ్వలేదు. వారసత్వంగా మా నాన్నగారి నుంచి సంక్రమించిన ఆస్తులు నా సొంతం. నా భార్య, కొడుకు నా బట్టలు బావిలో పడేశారు. కాగితాలు, రికార్డులు తదితరాలను చించివేసి, గదుల్లోని వస్తువులను బయటకు విసిరేశారు.

# సన్న వడ్లకే బోనస్

>> కేబినెట్ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా కొనసాగేందుకు ఆ బాధ్యత కలెక్టర్లకే అప్పగిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రైతులకు నష్టం జరగకుండా చివరి గింజ వరకూ కొనాలని సిఎం ఆదేశించినట్లు వారు తెలిపారు. ఎక్కడ రైతులకు ఇబ్బంది తలెత్తినా, కొనుగోళ్ల ప్రక్రియకు అడ్డంకులు ఎదురైనా వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత కలెక్టర్లు నిర్వహించాలని కేబినెట్ స్పష్టం చేసింది. అకాల వర్షాలతో తడిచిన ధాన్యాన్ని, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రులు వెల్లడించారు. మంగళవారం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించాలని మంత్రులు ఆదేశించారు. కలెక్టర్లు పౌర సరఫరాల విభాగం అధికారులకు నివేదించి కొనుగోళ్లు జరిగేలా చూడాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 36లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని, గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు వేగంతో మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు కూడా చెల్లించిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఎక్కడ సమస్యలు తలెత్తినా, పిర్యాదులు వచ్చినా కలెక్టర్లు, ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారులు జవాబుదారీగా ఉండాలని కేబినెట్ పేర్కొందని తెలిపారు. అంతేకాకుండా ఖరీఫ్(వానాకాలం) సీజన్‌లో సన్న రకాల వరి సాగును పెంచేలా రైతులను ప్రోత్సహించాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రులు తెలిపారు. వచ్చే సీజన్ నుంచి సన్న ధాన్యానికి ఎమ్మెస్పీపై రూ.500 బోనస్ చెల్లించాలని కేబినెట్‌లో నిర్ణయం జరిగిందన్నారు. వానాకాలం పంటకు యాక్షన్ ప్లాన్‌పై కేబినెట్‌లో చర్చ జరిగింది. గత ఏడాది వానాకాలంలో 1.44 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. వర్షాలు బాగా పడుతాయనే అంచనాలతో పాటు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున వచ్చే ఖరీఫ్‌లో 1.50 లక్షల ఎకరాల పంటు సాగువుతాయని కేబినెట్ అంచనా వేసింది. వానాకాలం పంటకు కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం అధికారులకు సూచించింది.

ఇక నకిలీ విత్తనాల విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రులు తెలిపారు. నకిలీ విత్తనాల బారిన పడకుండా రైతులకు అవగాహన కల్పించే ప్రచారాన్ని ముమ్మరం చేయాలని, ఇందుకు సంబంధించి వీడియోలు తయారు చేయించి, వాటిని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రసారం చేయాలని, సినిమా థియేటర్లలోనూ ప్రకటనలు వేయించాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. విత్తనాల అమ్మకంపై ఖచ్చితమైన పర్యవేక్షణ ఉండాలని, ఏయే విత్తన కంపెనీలు ఏయే జిల్లాల్లో రైతులకు విత్తనాలు అమ్ముతున్నాయో, విత్తనాలు అమ్మే వ్యాపారులు ఏయే రైతులకు అమ్మారో వ్యవసాయ శాఖ రికార్డు చేయనుందన్నారు. విత్తనాల సేల్స్‌కు సంబంధించిన లిస్ట్ వ్యవసాయ శాఖ వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని, నకిలీ విత్తనాల అమ్మకం జరిగితే సంబంధిత కంపెనీలను జవాబుదారీగా చేయాలని కేబినెట్ సూచించిందన్నారు. రైతులు లూజ్ విత్తనాలు కొనొద్దని సిఎం రేవంత్ సూచించినట్లు తెలిపారు. విత్తనాలు కొంటే వాటి రసీదులు పంట పూర్తయ్యే వరకు రైతులు తమ వద్ద ఉంచుకోవాలని, నకిలీ విత్తనాలు అని తేలితే విక్రయదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్‌డిసిఎఎ ఇచ్చిన మధ్యంతర నివేదికపైనా ప్రత్యేకంగా చర్చించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిత తెలిపారు. ఎన్‌డిసిఎ సూచనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టులో మరమ్మతులు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు తాత్కాలికంగా మరమ్మతులు చేసినా తదుపరి ముప్పు ఉండదని చెప్పలేమని ఎన్‌డిఎస్‌ఎ ప్రస్తావించిందని, మూడు బ్యారేజీల్లో నీరు నిల్వ చేయకూడదని ఎన్‌డిఎస్‌ఎ చేసిన సిఫార్సును మంత్రివర్గం ప్రత్యేకంగా గుర్తించింది. అందుకే అత్యవసరంగా చేపట్టాల్సిన జియో ఫిజికల్, జియో టెక్నికల్ పరీక్షలు చేయించాలని, తాత్కాలికంగా ఏమైనా ఏర్పాటు చేసైనా సరే రైతులకు నీరు ఇవ్వాలని భావిస్తున్నామని మంత్రులు తెలిపారు. ఈ మేరకు ఎన్‌డిఎస్‌ఎ సూచించిన కేంద్ర సంస్థలకు వీటిని అప్పగించి నెల రోజుల్లో రిపోర్టులు అందేలా చూడాలని అధికారులను కోరినట్లు మంత్రులు తెలిపారు. ఈలోపు చేపట్టాల్సిన మరమ్మతులను సంబంధిత కాంట్రాక్టు కంపెనీలతో చేయించాలని మంత్రివర్గం భేటీలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మేడిగడ్డ వద్ద నీటి ప్రవాహం పెరిగిగే బ్యారేజీకి ఇబ్బంది లేకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, అవసరమైన తాత్కాలిక చర్యలు చేపట్టాలని కేబినెట్ సూచించినట్లు తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై నిపుణల కమిటీ ఏం చెప్తే అది చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఇక మేడిగడ్డ అంశంలో ఎన్‌డిసిఎ బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా ముందుకు వెళతామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కేవలం సాంకేతిక పరమైన నిర్ణయాలను మాత్రమే పరిగణలోకి తీసుకోకుండా అన్ని అంశాలను ఇంజనీర్లతో మాట్లాడి ముందుకు వెళతామని తెలిపారు. మరోసారి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లను సందర్శిస్తామని ఆయన తెలిపారు.

## కోవాగ్జిన్ సర్వే నివేదికపై ఐసిఎంఆర్ ఫైర్!

**న్యూఢిల్లీ, మే 20:** కరోనా ఔషధం కోవాగ్జిన్ మంచిచెడులపై చేసిన సర్వే తప్పుల తడకగా ఉందని దేశ అత్యున్నతసంస్థ భారతీయ వైద్యపరిశోధనా మండలి వెల్లడించింది. బిహెచ్‌యు ప్రొఫెసర్లు నాణ్యతాప్రమాణాలు లేని సర్వే విధానానిన అనుసరించారని ఈ సర్వేకు తీవ్ర అభ్యంతరం తెలిపింది. అంతేకాకుండా వెంటనే క్షమాపణలు చెప్పాలని హెచ్చరించింది. బిబి52 దీర్ఘకాలిక భద్రత విశ్లేషణ అంత సక్రమంగా లేదని, యుక్తవయస్కులు, యువకులు పరంగా ఈ వ్యాక్సిన్ తీసుకున్న ఏడాదికాలనికి ప్రామాణికంగా తీసుకున్నట్లు వివరించింది. ఐసిఎంఆర్ డైరెక్టర్‌జ నరల్ రాజీవ్‌బెహల్ మాట్లాడుతూ ఎఇఎస్‌ఐ లేదా యాడ్‌వర్స్ ఈవెంట్స్ ఆఫ్ స్పెషల్ ఇంట్రెస్టు పరంగా కూడా సర్వే సజావుగా లేదని వ్యాఖ్యానించింది. డేటా సేకరణ, అధ్యయనంలో పాల్గొన్న అభ్యర్థులను కేవలం టెలిఫోన్‌ద్వారానే మాత్రమే సంప్రదించిందని, వ్యాక్సినేషన్ తర్వాత వారి స్పందనను కూడా కేవలం ఫోన్‌ద్వారా మాత్రమే రికార్డుచేసిందని, అయితే అంతకు ముందు వారి మెడికల్ రికార్డులు, వైద్యులపరీక్షలను కూడా పరిశీలన చేయలేదని తీవ్రస్థాయిలో విమర్శలు చేసారు. ఐసిఎంఆర్‌కు ఈ అధ్యయనంతో ఎలాంటి సంబంధం లేదని అన్నారు. భారత్ తయారీ కోవాగ్జిన్ వ్యాక్సిన్ దుష్ఫలితాలు ఎక్కువని చెప్పడానికిఅవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన ఆధారాలు ఏవీ కనిపించలేదని ఐసిఎంఆర్ ధనుమాడింది. ఈ అధ్యయనంచేసిన రచయితలు, ప్రచురణ కర్తలు కూడా ఐసిఎంఆర్ పేరును తొలగించాలని సూచించారు. ఐసిఎంఆర్‌తోపాటుగా కోవాగ్జిన్ తయారీదారు భారత్ బయోటెక్ కూడా స్పందించింది. మార్కెట్‌లోకి వదిలేముందు అనేక సర్వేలు, అధ్యయనాలు చేసిన తర్వాత భద్రతా ట్రాక్‌రికార్డు భేష్ అన్న తర్వాత మాత్రమే వినియోగంలోకి తెచ్చామని ప్రకటించింది. కొవిన్ డ్యాష్‌బోర్డునుపరిశీలించినట్లయితే ఇప్పటివరకూ ప్రయోగించిన వ్యాక్సిన్‌లలో కోవాగ్జిన్ 17శాతం ఉందని తేలింది. తమ వ్యాక్సిన్‌కు వచ్చే దుష్ఫలితాలు ఏవీ ఇంతవరకూ వెలుగులోకి రాలేదని, బిహెచ్‌యు సర్వే సాంకేతికపరంగా, టెక్నాలజీ పరంగా శాస్త్రీయంగా జరగలేదన్న అనుమానాలను వ్యాక్సిన్ తయారీదారు వ్యక్తంచేసింది.

# 'రాజుయాదవ్' చిత్రం అందరినీ అలరిస్తుంది: మెగాస్టార్

బుల్లితెర కమల్‌హాసన్‌గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్‌శ్రీను హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'రాజుయాదవ్'తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై కె.ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. మే 24న రాజు యాదవ్ విడుదల కానుంది.

తాజాగా గెటప్ శ్రీను, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారిని కలిశారు. ఈ సందర్భంగా 'రాజు యాదవ్' టీంకు శుభాకాంక్షలు తెలియ



జేస్తూ ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు మెగాస్టార్ చిరంజీవి.

గెటప్ శ్రీను.. ఈ పేరు తలచుకోగానే జబర్దస్త్‌లో రకరకాల గెటప్పులు, హావభావాలు, గొంతులు, యాస మార్చి నటిస్తూ నవ్వించే నటుడు మన కళ్లముందు కనబడతాడు. వినోదం పంచుతుంది. మే 24న విడుదలయ్యే రాజు యాదవ్ చిత్రం మీ మెప్పు పొందుతుందని, తను హీరోగా మీ మన్నలని అందుకుంటాడని నేను ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా నిర్మాతలకు, దర్శకుడు కృష్ణమాచారికి, యూనిట్ అందరికీ నా అభినందనలు, శుభాకాంక్షలు. 'శ్రీను ఆల్ ది వెరీ బెస్ట్' అని తెలియజేశారు చిరంజీవి.

ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ ఏపీ, తెలంగాణలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.

స్టార్ కంపోజర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి అద్భుతమైన ఆల్బమ్ అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. రాజు యాదవ్.. లవ్, కామెడీతో పాటు హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాలతో అలరించనుంది.

సాయిరామ్ ఉదయ్ డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి బొంతల నాగేశ్వర రెడ్డి ఎడిటర్. నటీనటులు: గెటప్ శ్రీను, అంకిత ఖరత్, ఆనంద చక్రపాణి, రాకెట్ రాఘవ, మిర్చి హేమంత్, జబర్దస్త్ సన్నీ, సంతోష్ కల్వచెర్ల, కల్యాణ్ భూషణ్, శ్రీమణి, పవన్ రమేష్, ఉత్తర ప్రశాంత్ తదితరులు. రచన, దర్శకత్వం: కె.కృష్ణమాచారి, నిర్మాతలు: ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి, ఏపీ, తెలంగాణ రిలీజ్, బన్నీవాస్, బ్యానర్లు: సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, డీవోపీ: సాయిరామ్ ఉదయ్: డి.ఎఫ్.టెక్, సాహిత్యం: చంద్రబోస్, కాసర్ల శ్యామ్, ఎడిటర్ డిజైనర్: శ్రీనాగేంద్ర తంగేళా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: విప్లవ్, గాయకులు: చంద్రబోస్, రామ్ మిరియాల, రాహుల్ సిప్లిగంజ్, మంగ్లీ, యశస్వి కొండేపూడి.

## నిర్మాత బి.ఎ.రాజు 3వ వర్ధంతి

బి.ఎ.రాజు.. సినీ జర్నలిస్టుగా, పిఆర్‌ఒగా, పత్రిక వెబ్‌సైట్ అధినేతగా, నిర్మాతగా తనదైన స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి. తెలుగు సినీపరిశ్రమలో 40 యేళ్లపాటు నంబర్‌వన్ స్థానంలో చక్రం తిప్పటం ఆయనకే సాధ్యమైంది. సూపర్‌స్టార్ కృష్ణ నుంచి అందరి అగ్రహీరోలతో పనిచేసిన అనుభవం ఆయనకే సొంతం. అందరినీ కలుపుకునిపోతూ వివాదాలకు దూరంగా ఉంటూ అజాత శత్రువుగా తనదైన మార్క్



క్రియేట్ చేశారు. బి.ఎ.రాజు. సూపర్ స్టార్ కృష్ణ వద్ద పబ్లిసిటీ వ్యవహారాలను చూసే పిఆర్‌ఓగా సినీ కెరీర్‌ని ఆరంభించిన బి.ఎ.రాజు ఆ తర్వాత ఆయన ప్రోత్సహంతోనే సినీ పాత్రికేయుడిగా రాణించారు. చిత్రపరిశ్రమ ప్రముఖులందరితో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ, ముఖ్యంగా ఎవర్‌గ్రీన్ సూపర్ స్టార్ కృష్ణ, సూపర్‌స్టార్ మహేష్ బాబులతో మంచి అనుబంధం ఉండేది. మే 21న ఆయన 3వ వర్ధంతి. అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు.

# 'ఎన్టీఆర్ నీల్' మూవీ ఆగస్ట్ నుంచి షూటింగ్

ప్రపంచ వ్యాప్తంగా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు ఉండే క్రేజ్, ఫ్యాన్ బేస్ ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అంచనాలకు అనుగుణంగానే తారక్ భారీ, క్రేజీ సినిమాలను లైనప్ చేస్తున్నారు. 'ఎన్టీఆర్ నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీ ప్రారంభం కానుంది. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఎన్టీఆర్ నీల్ మూవీ షూటింగ్‌ను ఆగస్ట్ 2024 నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. తారక్ బర్త్‌డే రోజున ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్‌నిస్తూ మేకర్స్ ఇచ్చిన ఈ అప్‌డేట్ అందరికీ థ్రిల్లింగ్‌గా అనిపించింది. అభిమానులు, సినీ ప్రేమికులు అంచనాలను మించేలా సినిమాను రూపొందించనున్నారు. ఎన్టీఆర్‌కున్న మాస్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆన్ స్క్రీన్‌పై ప్రెజెంట్ చేస్తూ యూనిట్ మాస్ క్రేజ్ క్రియేట్ చేసి దాన్ని మరో రేంజ్‌కు తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు డైరెక్టర్ ప్రశాంత్ నీల్.



వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ సినీ ఇండస్ట్రీలో సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేస్తుందని అభిమానులు, ప్రేక్షకులు భావిస్తున్నారు. కె.జి.యఫ్ సినిమాకు ధీటుగా భారీ స్కేల్‌తో అద్భుతమై సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇచ్చేలా సినిమాను తెరకెక్కించటానికి ప్లానింగ్ జరుగుతోంది.

ఎన్టీఆర్ స్టార్ పవర్, ప్రశాంత్ నీల్ డైరెక్షన్ విజయనరీతో రూపొందనున్న ఎన్టీఆర్ నీల్ మూవీ ఇండియన్ సినిమాలోనే సరికొత్త సినిమా ఎలా ఉండబోతుందో చూడాలనే కుతూహలం అభిమానులతో పాటు అందరిలోనూ పెరిగిపోతుంది. ఎన్టీఆర్ ప్రస్తుతం, దేవర, వార్ 2సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్‌లో పాల్గొంటారు.




# 'గుడ్ బ్యాడ్ అగ్లీ' పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్

స్టార్ హీరో అజిత్ కుమార్‌తో భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నిర్మాణ సంస్థలతో ఒకటైన మైత్రీ ఈ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్‌లో మొదలైన ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.

తాజాగా మేకర్స్ ఫ్యాన్స్‌కి బిగ్‌సర్‌ప్రైజ్ ఇచ్చారు. 'గుడ్ బ్యాడ్ అగ్లీ'ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. టైటిల్‌కి తగ్గట్టు అజిత్‌ని మూడు డిఫరెంట్ వెరియేషన్స్‌లో పవర్‌ఫుల్‌గా ప్రజెంట్ చేసిన ఫస్ట్‌లుక్ అదిరిపోయింది. ఫస్ట్‌లుక్‌లో వైబ్రెంట్ అవుట్ ఫిట్స్, చేతినిండా టాటూస్, షెడ్స్ ధరించి ఎదురుగా వున్న వెషన్స్‌తో అమెజింగ్‌గా కనిపించారు. అజిత్. మూడు లుక్స్‌తో మూడు డిఫరెంట్ వేరియేషన్స్‌తో మెస్మరైజ్ చేశారు. సినిమాపై చాలా క్యురియాసిటీ పెంచిన ఈ పవర్ ఫుల్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ ప్రాజెక్టలలో ఒకటి రూపొందనున్న ఈ చిత్రానికి టాప్



టెక్నియన్స్ పని చేస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు. అభినందన్ రామానుజం డీవోపీగా పనిచేస్తుండడగా, విజయ్ వేలు కుట్టి ఎడిటర్. ఈ చిత్రం 2025 సంక్రాంతి విడుదల కానుంది.

**తారాగణం:**

సాంకేతిక సిబ్బంది: రచన అండ్ దర్శకత్వం: అధిక్ రవిచంద్రన్, డీవోపీ: అభినందన్ రామానుజం, సంగీతం: దేవీ శ్రీ ప్రసాద్, ఎడిటర్: విజయ్ వేలుకుట్టి,ప్రొడక్షన్ డిజైనర్: జిఎం శేఖర్, స్టంట్స్: సుప్రీం సుందర్, కలోయన్ వోడెనిచరోవ్, స్టైలిస్ట్: అనువర్ధన్/ రాజేష్ కమర్సు, పీఆర్వో: సురేష్ చంద్ర, పీఆర్వో(తెలుగు): వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్‌షో, మార్కెటింగ్ (తమిళం): డి.వన్, సౌండ్ డిజైన్: సురేన్, స్టిల్స్: జి.ఆనంద్ కుమార్, పబ్లిసిటీ డిజైన్స్: ఎడిఆఫ్‌ఎక్స్ స్టూడియో, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: దినేష్ నరసింహన్, సిఈవో: చెర్రీ, నిర్మాతలు: నవీన్ యెర్నేని-వై రవిశంకర్.

# 'యేవమ్' చిత్రంలో 'వశిష్ట ఎన్ సింహ'గా యుగంధర్

రీసెంట్‌గా మహిళలను ఉద్దేశించి 'ఆడపిల్లనే అయితే ఎంటా' అనే హుక్ లైన్‌తో చాందిని క్యారెక్టర్ పోస్టర్‌ను, అలాగే హాట్‌లుక్‌లో 'నాబాడీ సూపర్ డీలక్స్' అంటూ ఆషు రెడ్డి పోస్టర్‌ను అలానే అలాగే పోలీస్ ఆఫీసర్‌గా ఆక్టర్ భరత్‌తో 'ఇన్ ఏ క్రైమ్ దేర్ ఆర్ నో కోఇన్సిడెన్సేస్' అని పోస్టర్ రిలీజ్ చేశారు. ఆ పోస్టర్స్ అన్నింటికీ విశేష స్పందన లభించింది. ఇప్పుడు అదే తరహాలో మరో వైవిధ్యమైన క్యారెక్టర్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కన్నడ రాయల్ స్టార్ వశిష్ట ఎన్ సింహను 'యుగంధర్' లుక్‌లో పంచకట్టులో చేతిలో డమరుకం పట్టుకుని 'ఏం ? నేను సరిపోనా? అనే హుక్‌లైన్‌తో మరో పోస్టర్ లాంచ్ చేశారు. పిడిపి, సిస్పెస్ ఉమ్మడి బ్యానర్లలో నవదీప్, పవన్ గోపరాజు నిర్మాణంలో ఈ 'యేవమ్' జరుగుతుంది. ప్రకాష్ దంతులూరి యేవమ్‌కి దర్శకత్వం వహించారు. ఒక్క పక్క హీరోగా చేస్తూ కూడా మరో పక్క నవదీప్ ఇలా ఈ సినిమా నిర్మాణంలో భాగం అవ్వడం, ఈ 'యేవమ్' కథకి ఉన్న పోటెన్షియాలిటీని చెప్పకనే చెప్తుందా అనేది చూడాలి. తారాగణం: చాందిని చౌదరి, వశిష్ట సింహ, జై భరత్ రాజ్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవి ప్రసాద్, కల్పలత తదితరులు. నిర్మాతలు: నవదీప్, పవన్ గోపరాజు, కథ-స్క్రీన్‌ప్లే- దర్శకత్వం : ప్రకాష్ దంతులూరి, సినిమాటోగ్రాఫర్: ఎస్.వి. విశ్వేశ్వర్, సంగీత దర్శకుడు: కీర్తనశేష్, నీలైష్ మందలపు, ఎడిటర్: సుజనా అడుసుమిల్లి, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: రాజుపెనుమత్స, పీఆర్ఓ: ఏలూరు శ్రీను- మాడూరి మధు.



# 'డియర్ ఉమ' స్పెషల్ పోస్టర్, సాంగ్ విడుదల'

అనంతపురం నుంచి వచ్చిన అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగమ్మాయి సుమయా రెడ్డి నిర్మాతగా, హీరోయిన్‌గా కథా రచయితగా 'డియర్ ఉమ' చిత్రంతో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు.

సుమయా రెడ్డి, పృథ్వీ అంబర్ హీరో హీరోయిన్లుగా సుమ చిత్రం ఆర్ట్ బ్యానర్ మీద సుమయా రెడ్డి నిర్మించిన చిత్రం డియర్ ఉమ, ఈ చిత్రానికి సాయి రాజేష్ మహాదేవ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పోస్టర్, టీజర్, నవ్వుతుంటనే అనే సాంగ్ అందరినీ ఆకట్టుకున్నాయి.



సుమయా రెడ్డి పుట్టిన రోజు (మే 18) సందర్భంగా డియర్ ఉమ నుంచి స్పెషల్ పోస్టర్, సాంగ్ రిలీజ్ చేశారు. సుమయా రెడ్డి బర్త్‌డే సందర్భంగా రిలీజ్ చేసిన నీవెవ్వరో అనే మెలోడీ పాట శ్రోతలను ఆకట్టుకునేలా ఉంది. ఈ మూవీ నుంచి వస్తోన్న ప్రతీ అప్డేట్ ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేస్తోంది. మంచి పీల్ గుడ్ లవ్ స్టోరీని చూడబోతున్నా మనే హింట్‌ను చిత్రయూనిట్ ఇస్తోంది. ఈ మూవీతో కథా రచయితగా సమయా రెడ్డి తన అభిరుచిని చాటుకునేలా ఉన్నారు. నిర్మాతగా సుమయా రెడ్డికి ఇది మొదటి చిత్రమే అయినా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో రిచ్‌గా,భారీ స్థాయిలో సినిమాను నిర్మించారు. ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా వుంది. ఈ సినిమాకి సంగీత దర్శకుడు రథన్. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన విడుదల తేదీని ప్రకటించనున్నారు.

# మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సంతాన ప్రాప్తిరస్తు'

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా సంతాన ప్రాప్తిరస్తు సినిమా ఇవాళ హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సినిమాను మధుర ఎంటర్‌టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్‌ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా సంతాన ప్రాప్తిరస్తు సినిమా తెరకెక్కనుంది. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ, మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చిత్రమిది. ఇవాళ ఫ్యామిలీ ఆడియెన్స్‌కు రావడం లేదు. వాళ్లను రప్పించేలా మూవీ పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ నచ్చేలా ఉంటుంది. ఎంటర్ టైన్‌మెంట్ ఉంటూనే ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తున్నాం. నిర్మాతలు మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు మా సినిమా సంతాన ప్రాప్తిరస్తు లాంఛనంగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ముహూర్తపు సన్నివేశానికి కెమెరా స్విచ్చాన్ చేసిన అంబికా కృష్ణగారికి, క్లాప్ నిచ్చిన వసుధ ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన



వెంకట రామరాజుకి కృతజ్ఞతలు. వచ్చే నెల 8వ తేదీ నుంచి మా సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. హైదరాబాద్, వరంగల్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుపుతామన్నారు.

నటీనటులు- విక్రాంత్, చాందీనీ చౌదరి, వెన్నెల కిషోర్, అభినవ్ గోమటం, మురళీధర్‌గౌడ్, జీవన్ కుమార్, తాగుబోతు రమేష్, రచ్చ రవి తదితరులు.

టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్- అశ్వత్ భైరి, కె.ప్రతిభ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ - శివకుమార్ మచ్చ, సినిమాటోగ్రఫీ-మహి రెడ్డి పండుగుల, మ్యూజిక్ డైరెక్టర్ - సునీల్ కశ్యప్, డైలాగ్స్-కల్యాణ్ రాఘవ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్- ఎ.మధుసూదన్ రెడ్డి, స్టోరీ, స్క్రీన్‌ప్లే - సంజీవ్ రెడ్డి,షేక్‌దావూద్ జి, పబ్లిసిటీ డిజైన్-మాయాబజార్, పీఆర్ఓ- జీఎస్‌కే మీడియా (సురేష్-శ్రీనివాస్), ప్రొడ్యూసర్స్- మధుర శ్రీధర్ రెడ్డి, నిర్విహరిప్రసాద్ రెడ్డి, డైరెక్టర్- సంజీవ్‌రెడ్డి.

# రాలుతున్న 'సినీ' సుమాలు

## నెల రోజుల్లో ఆరుగురు మృతి ఆకస్మిక మరణాలే ఎక్కువ

సినీ, టివి పరిశ్రమల్లో జరుగుతున్న వరుస మరణాలు వారి కుటుంబాల్లోనూ, పరిశ్రమలోనూ విషాద ఛాయల్ని మిగులుస్తున్నాయి. మొన్న భోజ్‌పూరి నటి అమృతా పాండే, అనంతరం తెలుగు దర్శకుడు సూర్యకిరణ్, అటుపై మొగలిరేకులు నటుడు పవిత్ర నాథ్, తరువాత సీరియల్ నటి జయరామ్, నిన్న మెకప్‌మేన్ చుక్కా చెన్నయ్య, తాజాగా సీరియల్ నటుడు చంద్రకాంత్. ఇటీవలె వివిధ కారణాలతో చనిపోయిన వీరంతా సినిమా, టీవీ పరిశ్రమల్లో పని చేస్తున్న వారే. నెల రోజుల వ్యవధిలో ఈ ఆరు మరణాలు సంభవించడంతో సినిమా, సీరియల్ ఇండస్ట్రీలో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి. వీరందరూ ఆత్మహత్య, హత్య, రోడ్డు ప్రమాదం, అనారోగ్య సమస్యలు వంటి కారణాలతో కన్నుమూశారు. కాగా సినీ నటులు, ఇతర నిపుణుల ఆత్మహత్య వెనుక డిప్రెషన్, పని ఒత్తిడి వంటి కారణాలుంటాయని మానసిక వైద్యులు విశ్లేషిస్తున్నారు.

### ఆత్మహత్యకు పాల్పడ్డారు..

'త్రినయని' సీరియల్ ద్వారా ప్రేక్షకులలో బాగా పేరుగాంచిన నటుడు చంద్రకాంత్ ఆత్మహత్య టీవీపరిశ్రమలో విషాదచాయల్ని మిగిల్చింది. ఇటీవలె రోడ్డు ప్రమాదంలో చంద్రకాంత్ గాయపడగా, అతని సహనటి పవిత్రా జయరామ్ మరణించిన విషయం తెలిసిందే. కాగా అతనికి భార్యాపిల్లలు ఉన్నా గానీ పవిత్రా జయరామ్‌తో ఉన్న బంధం వల్లే చంద్రకాంత్ తన అపార్ట్‌మెంట్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. 'రాధమ్మ పెళ్లి', 'కార్తీక దీపం', వంటి సూపర్ హిట్ సీరియల్స్‌తో తన కెరీర్‌ని పటిష్టం చేసుకున్న చంద్రకాంత్ ఎంతో బిజీ ఆర్టిస్ట్ అయ్యాడు. కాగా ఇటువంటి సమయంలో అతడు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. తీవ్రమైన ఒత్తిడితో ప్రముఖ భోజ్‌పూరి నటి అమృతా పాండే ఆత్మహత్యకు పాల్పడింది. బీహార్‌లోని భగల్‌పూర్‌లో తన అపార్ట్‌మెంట్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని శవమై కనిపించింది. ముంబైలోతన భర్తతో కలిసి జీవిస్తున్న అమృతాపాండే బంధువుల వివాహానికి భగల్‌పూర్‌కి వెళ్లింది. ఐతే గత కొంతకాలంగా ఆమె డిప్రెషన్‌లో ఉన్నట్లు, మరికొన్ని మానసికసమస్యలతో బాధపడినట్లు తెలిసింది. భోజ్‌పురీ భాషలో ఆమె నటించిన తొలి చిత్రం 'దివానాపన్' మంచి విజయం సాధించడంతో ఆమె కెరీర్ పరంగా తారా స్థాయికి చేరింది.బోరబండలోని కార్మికనగర్ ప్రధాన రహదారి





వద్ద నిమ్స్ మైదానంలో గుర్తు తెలియని యువకుడు రక్తపు మడుగులో విగత జీవిగా పడున్నాడు. మే 15వ తేదీ ఉదయాన్నే అటుగా ద్విచక్రవాహనంపై వెళ్తున్న స్థానికులు అతడిని గమనించి పోలీసులకు సమాచారమందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఆర్ నగర్ పోలీసులు హత్యకు గురైనది సినిమా ఇండస్ట్రీలో మేకప్ ఆర్టిస్టుగా పని చేసే చుక్కా చెన్నయ్య(30)గా గుర్తించారు. కాగా అతడు ముందురోజు అర్ధరాత్రి హత్యకు గరైనట్లు తెలిసింది. గుర్తుతెలియని దుండుగలు కత్తులతో దాడి చేసినట్లు స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసు ట్రాకర్ డాగ్స్ వాసన పసిగడుతూ నిందితులు పరారయిన దిశగా వంద మీటర్ల మేరకు వెళ్లాయి. అనంతరం జనసంచారం వల్ల వారి ఆచూకీ కనుమరుగవ్వడంతో పోలీసు డాగ్ దిశని మార్చలేదు. కాగా ఇటీవలె నిందితులు పోలీసులకు చిక్కినట్లు సమాచారం. మరోపక్క అనారోగ్య సమస్యల కారణంగా మొగలి రేకులు సీరియల్ నటుడు పవిత్రనాథ్, దర్శకుడు సూర్యకిరణ్ మృతి చెందారు. శ్వాస పరమైన ఇబ్బందులతో అవస్థ పడిన పవిత్ర నాథ్ ఆరోగ్య పరిస్థితి కార్డిక్ అరెస్ట్‌కు దారితీయడంతో ప్రాణాలు విడిచాడు. పచ్చకామెర్ల వ్యాధి వల్ల లివర్ దెబ్బతినడంతో పాటూ గుండె పోటు రావడం వల్ల ప్రముఖ నటి కళ్యాణి మాజీ భర్త, హీరో సుమంత్‌తో 'సత్యం' వంటి సూపర్‌హిట్ ఇచ్చిన దర్శకుడు, బిగ్‌బాస్ నాలుగో సీజన్ కంటెస్టెంట్ సూర్యకిరణ్ అమరుడయ్యాడు.

# మండే ఎండల్లో సమస్యలు లేకుండా..



మండే ఎండల్లో ఉక్కపోతగా అనిపించడం, చెమటలు ఎక్కువగా పడుతూ ఉండడం, చర్మం కాస్త బంకగా అనిపించడం.. వంటి సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. వీటిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా చర్మ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ముందు నుంచే కొన్ని చిట్కాలు పాటించడం చాలా మంచిది.

**క్లెన్సింగ్....** వేసవిలో ఉంటే విపరీతమైన వేడి కారణంగా చెమట భరించలేక తరచూ మొహం కడుక్కోవడం మామూలే. కానీ తేమ అధికంగా ఉండే ఇలాంటి పరిస్థితుల్లో వీలైనంత తక్కువగా ఫేస్‌వాష్ చేసుకోవాలని సౌందర్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖం కడుక్కున్నప్పుడు చర్మం పై పొరల్లో ఉండే సహజసిద్ధమైన నూనెలు సైతం నీటితో పాటు తొలగిపోవడంతో చర్మం పూర్తిగా పొడిబారిపోయినట్లు కనిపించడమే ఇందుకు



కారణం. ఈ సమస్య నుంచి బయటపడి చర్మాన్ని శుభ్రం చేసుకునేందుకు వారానికి రెండుసార్ల చొప్పున క్రమం తప్పకుండా క్లెన్సింగ్ ప్రక్రియను అవలంబించడం చాలా ఉత్తమమట! దీని కోసం ఉపయోగించే ఉత్పత్తులు రసాయనాలు కలిగినవి కాకుండా సహజసిద్ధ మైనవైతే మరి మంచిదని అంటున్నారు నిపుణులు.

**చర్మానినన పొడిగా ఉంచండి...** బాగా ఉక్క పోతగా ఉన్నప్పుడు మెడ, చెవి వెనుక భాగం, ఛాతీ,చంకలు, మోకాళ్లు, మోచేతులు, పాదాలు, వేళ్ల మధ్య.. ఇలా కొన్ని ప్రదేశాల్లో చెమట ఎక్కువగా పడుతుంటుంది. అయితే ఆయా ప్రదేశాల్లో ఎక్కువ సమయం చెమట అలా నిలిచి ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ క్రమంలో యాంటీ ఫంగల్ సబ్బు ఉపయోగించి స్నానం చేయాలి. ఫలితంగా దుమ్ము, ధూళితో పాటు చర్మ సంబంధిత సమస్యలకు కారణమయ్యే బ్యాక్టీరియా సైతం సులభంగా తొలగిపోతుంది.

**తరచూ తలస్నానం వద్దు .. !**

కాస్త చిరాకుగా అనిపిస్తే చాలు. చాలామంది మొదటగా చేసే పని తలస్నానం. ఇది మంచిదే అయినప్పటికీ తరచూ ఇలా చేయడం కూడా సౌందర్యపరంగా నష్టం వాటిల్లేలా చేస్తుంది. ముఖ్యంగా కుదుళ్ల వద్ద ఉండే సహజసిద్ధమైన నూనెలు కోల్పోవడం వల్ల జుట్టు పొడిబారి కళావిహీనంగా కనిపిస్తుంది. అలాగే జుట్టు రాలిపోయే సమస్య కూడా ఎక్కువవుతుంది. కాబట్టి వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు కేశాలకు సంబంధించి కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వారానికి రెండుసార్లు షాంపూ చేసుకోవడం ద్వారా కేశాలను శుభ్రంగా ఉంచుకోవచ్చు. □

# ఎడారిలో 'వాటర్ మదర్ ఆఫ్ ఇండియా'గా..

వాళ్లది సంపన్న కుటుంబం.. భర్త టెక్స్‌టైల్ సామ్రాజ్యాన్ని ఏలుతున్నాడు. కోటలో రాణిలా కాలు కదపకుండా, వైభవంగా జీవితాన్ని వెళ్లదీయొచ్చు. కానీ ఎడారినేలలో తోటి మహిళల కష్టం తెలుసుకోవడం కోసం వాళ్లతోపాటు తనూ నెత్తిన కడవ పెట్టుకున్నారు. వాళ్ల కన్నీళ్ల తుడిచేందుకు వందలకొద్దీ చెక్ డ్యామ్‌లు కట్టారు.అందుకే వాళ్ల గుండెల్లో గగమ్మగా కొలువు తీరారు. 'వాటర్ మదర్ ఆఫ్ ఇండియా' అమలా రుయియా స్ఫూర్తి కథనమిది.

పుట్టింటికి కష్టమొస్తే ఏ ఆడబిడ్డైనా ఏమీ పట్టనట్టుగా మౌనంగా ఉండిపోతుందా? ఓ రోజు సాయంత్రం టివి ముందు కూర్చున్న అమల కూడా అలానే బాధపడ్డారు. రాజస్థాన్‌తో సహా అనేక ప్రాంతాలు చుక్క నీటికోసం అల్లాడిపోతూన్నాయి. తీవ్రమైన కరవుతో మనుషులూ, పశువులూ తేడా లేకుండా ప్రాణాలు పోతున్నాయి. ఆ కరువు ఊళ్లలో తన పుట్టిల్లు రామ్‌గఢ్ కూడా ఉంది. అప్పటికే అమల కుటుంబం ఆ కరవు ప్రాంతాలకు ట్యాంకర్ల కొద్దీ నీళ్లు, టన్నుల కొద్దీ ఆహారాన్ని లారీల్లో పంపించింది. అయినా అమలకి అవేమీ సంతృప్తినివ్వలేదు. దీనికో శాశ్వత పరిష్కారం ఇవ్వాలనుకున్నారామె. ఒకబిందెడు నీళ్ల కోసం రోజూ రోజూ కిలోమీటర్ల కొద్దీ నడుస్తున్న మహిళలకు సాయం చేద్దామని రాజస్థాన్ వెళ్లా. ఒక బిందె నెత్తిన పెట్టుకుని నిప్పులు చెరిగే ఎండలో రెండంటే రెండు నిమిషాలు నడిచేసరికి ప్రాణం పోయినంత పనైంది. అంతవరకూ నా ఫిట్‌నెస్‌పై ఉన్న భ్రమలన్నీ ఎగిరిపోయాయి. మరి అక్కడ ఆడవాళ్లకు ఏడాదిపొడవునా ఉన్న ఈ కష్టాన్ని, తొలగించాలంటే ఏదో ఒకటి చేయానుకున్నా. ఆ విషయాన్ని ఇంట్లో చెబితే..వద్దంటే వద్దన్నారు. అది చేయడానికి ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయని. ఆ ఎడారిలో నీకెందుకీ కష్టాలు.. తోచినంత డబ్బు సాయం చేసి వదిలేయ్ అన్నారు. నేనూ పట్టువదల్లేదు. బతిమాలాను, నా వల్ల కాకపోతే ఎనక్కి వచ్చేస్తా అని నచ్చజెప్పాను. అలా 1998లో 'ఆకార్ ట్రస్ట్' ప్రాణం పోసుకుంది అంటారు అమల.

**నాకేమైనా పర్లేదు అనుకున్నా...**

వాన నీటిని బడిసిపట్టుకోవడానికి సంప్రదాయ చెక్‌డ్యామ్ విధానాన్నే అనుసరించారు అమల. ఒక్కో చెక్‌డ్యామ్ నిర్మాణానికి అప్పట్లో రూ. 5 లక్షల వరకూ అయ్యేది. అందులో 30 శాతం స్థానికులు భరిస్తే.. తక్కిన సొమ్ము తమ ట్రస్ట్ నుంచి అందించాలనుకున్నారామె. ఇందుకోసం మొదట తీవ్రమైన కరువులో ఉన్న మండావర్ నగ్రామాన్ని ఎంచుకున్నా. డ్యామ్ నిర్మాణానికి అనువుగా ఉండే ప్రాంతాన్ని గుర్తించడానికి ఎడారి నేలలో వారాలు, రోజులు. మైళ్లకు మైళ్లు నడిచారు. రైతుల్లో నమ్మకం కలిగించడానికి ఎడారి నేలలో వారాలు, రోజులు.. మైళ్లకు మైళ్లు నడిచారు. రైతుల్లో నమ్మకం కలిగించడానికి ఇల్లిల్లూ తిరిగారు. మొదటి డ్యామ్ కట్టడానికి ఆర్నెల్లు పుట్టింది. ఈలోపు నాకు ఈ పనిలో కష్టనష్టాలు తెలిశాయి. ఒక సమయంలో కూలీల కొరత వెంటాడింది అక్కడి పెద్దలతో మాట్లాడి ఇంటికి ఒకరు వచ్చి పనిచేసేలా చేశా. ప్రజల్లో నమ్మకం వచ్చాక.. ఒక్కో చెక్‌డ్యామ్‌నీ వేగంగా నిర్మించుకుంటూ వెళ్లాం. మొదట్లో ఏడాదికి రెండు కడితే గొప్ప. ఆ తరవాత సంవత్సరంలో ఆరు వరకూ కట్టాం. మేం మొదట మండావర్‌లో నిర్మించిన చెక్‌డ్యామ్ కోటి లీటర్ల నీటిని నిల్వ చేస్తోంది. ఒకప్పుడు అక్కడ్నుంచి వలస వెళ్లిపోయిన రైతులు తిరిగొచ్చి ఇప్పుడు ఏటా మూడు పంటలు వేస్తూ.. రూ.12 కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. సాగుని విస్తరించారు. ఆదవాళ్లు కడవలు నెత్తిన పెట్టుకుని మైళ్ల కొద్దీ దూరం నడవాల్సిన పని లేదు. ప్రజల్లో వచ్చిన చైతన్యంవల్లే ఇదంతా సాధ్యమైంది. ఆ చైతన్యం ఇంకా పెరగాలని చక్కని నీటియాజమాన్య పద్ధతులు అనుసరించిన గ్రామాలకి 'ఆకార్ జల్ పురస్కార్' పేరుతో అవార్డు అందించి రూ.లక్ష అందించేవాళ్లం మొదట్లో ఇదంతా రాజకీయ ప్రయోజనాల కోసమనుకుని కొంతమంది బెదిరించారు కూడా. నాకేమైనా పర్వాలేదు అనుకొని మొండిగా ముందుకెళ్లా' అనే అమల ఇంతవరకూ 664 చెక్‌డ్యామ్‌లు నిర్మించారు. 128 చెరువులు తవ్వించారు. ఫలితంగా 883 గ్రామాల్లోని 13 లక్షలమంది ప్రజలు కరవునుంచి బయట పడ్డారు. జలసిరులతో తమ జీవితాలని దిద్దుకున్నారు. అందుకే ఆమెని 'వాటర్ మదర్ ఆఫ్ ఇండియా' అని ప్రేమగా పిలుచుకుంటారు అకనకడి జనం. □




# నచ్చింది తిందాం..



బరువు పెరిగిపోతామేమోనని నచ్చినవి తినడం మానేస్తుంటాం కొందరు. డైటింగ్ పేరుతోనోరు కట్టేసుకుంటారు మరికొందరు. లావైతే శరీరాన్ని అసహ్యించు కునే వారూ లేకపోలేదు. ఇవన్నీ ఆరోగ్యాన్నే కాదు.. మనసునూ దెబ్బతీస్తాయి. కోరి కోరి ఈ సమస్యల్ని కొనితెచ్చుకోవడం కంటే నిచ్చనవి తింటూ, ఎలా ఉన్నా శరీరాన్ని అంగీకిరస్తే అంతకంటే ఆరోగ్యం ఇంకే ముంటుంది? ఇదే పాజిటివిటీని చాటి చెబుతోంది.

- ✦ సరైన ఆహార నియమాలు పాటించేలా అందరిలో అవగాహన కల్పించడం
- ✦ వ్యక్తిగత అవసరాల రీత్యా ప్రత్యేకమైన ఆహార నియమాలు పాటించేవారు. ఈ రోజు మాత్రం ఇవన్నీ పక్కన పెట్టి నచ్చిన ఆహారం తీసుకునేలా ప్రోత్సహించడం.
- ✦ విభిన్న శరీరతత్వాలు, శరీరాకృతుల్ని ప్రోత్సహిస్తూ.. స్వీయ ప్రేమను పెంచుకునేలా వెన్నుతట్టడం.
- ✦ బాడీ షేమింగ్, ఫ్యాట్ షేమింగ్..వంటి వివక్షను అంతమొందించేలా చర్యలు తీసుకోవడం.
- ✦ వేగంగా బరువు తగ్గేందుకు ఉపయోగపడే క్రాష్ డైట్లతో తలెత్తే సమస్యలపై అవగాహన పెంచడం.
- ✦. వివిధ రకాల ఈటింగ్‌న డిజార్డర్లతో బాధపడుతోన్న వారిని చేరదీసి.. ఆయా సమస్యల నుంచి బయటపడేసేందుకు వారికి సహకరించడం.
- ✦ కార్యాలయాల్లో / పని ప్రదేశాల్లో.. సహోద్యోగుల్ని బాడీ షేమింగ్ చేయకుండా.. వాళ్లలో ఉన్న ప్రత్యేకమైన నైపుణ్యాల్ని, వాళ్లు సాధించే విజయాల్ని ప్రశంసించడం..

**స్వీయ ప్రేమను పెంపొందించుకోవాలంటే నియమాలు..**



- ✦.కొవ్వులు, క్యాలరీలు సంగతి పక్కన పెట్టి.. మనసుకు నచ్చిన ఆహారం తీసుకోవాలి. తద్వారా మనసు, జిహ్వ. రెండూ తృప్తి పడతాయి.
- ✦బరువు తూచుకోవడాలు, నడుం కొలుచుకోవడాలు, తమను తాము విమర్శించుకోవడం.. వంటివన్నీ పక్కన పెట్టి మిమ్మల్ని మీరు నిజాయితీగా స్వీకరించండి. ఆ క్షణం మనసు ఎంతసంతోష పడుతుందో స్వయంగా ఆస్వాదించచ్చు.
- ✦ ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక ప్రత్యేకత దాగుంటుంది. దాన్ని వెలికి తీయండి. మీకు మీరు కొత్తగా కనిపిస్తారు. పాజిటివిటీతో అడుగు ముందుకు వేయగలుగుతారు.
- ✦ వంట రాని వారు కూడా నచ్చిన రెసిపీ తయారు చేసుకోవడానికి ఆసక్తి చూపుతారు. ఈ రోజున మీరూ అలాంటి ప్రయత్నమే చేయచ్చు. ఇది మీకు కొత్త అనుభూతిని అందించడమే కాదు. మీలో ఉన్న పాకశాస్త్ర నైపున్యాలూ మీకు అవగతమవుతాయి. అయినా వంటను మించిన థెరపీ మరేముంది చెపనపండి? □

**చెలి చిట్కా**

ఏదైనా వంటకం మాడిపోయిగిన్నెకు అంటుకపోతే వెంటనే గిన్నెను బోర్లించి చల్లనినీరుపోసి గిన్నెకు అంటుకోకుండా ఊడిపోతుంది. □

# చెత్తబుట్ట దుర్వాసన రాకుండా..

కిచెన్‌లో వంట చేసే క్రమంలో కాయగూరలు వ్యర్థాలు, పాత్రలు శుభ్రం చేసేటప్పుడు మిగిలిపోయిన పదార్థాలు చెత్తబుట్టలో పడేయడం మనకు అలవాటే!



అయితే ఇలా రోజంతా పోగైన వ్యర్థాలతో అందులో నుంచి దుర్వాసన వెలు వడుతుంది. ఈ వాసన వంటగదిలోనూ విస్తరిస్తుంది. అలాగే ఒక్కోసారి చెత్తడబ్బాను శుభ్రం చేసినా ఆ వాసన పోదు. ఇలాంటప్పుడు కొనినన చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే కిచెన్‌లో చెత్తబుట్టను పరిశుభ్రంగా ఉంచుకోవచ్చు.

◆ చెత్త తొలగించిన ప్రతిసారీ చెత్తబుట్టను కడగడం చాలామందికి అలవాటు. అయితే ఆపై డబ్బా అడుగున పేపర్ లేక కవర్ వేస్తుంటాం. ఇవి వేసే ముందు కాస్త బేకింగ్ సోడా చల్లితే అందులో నుంచి దుర్వాసన రాకుండా ఉంటుంది.



◆కొంతమంది తడి చెత్త పొడి చెత్త ఒకే చెత్తడబ్బాలో వేస్తుంటారు. ఈ రెండూ కలిసి ఒక రకమైన దుర్వాసన వెలువడుతుంది. కాబట్టి తడి చెత్త పొడి చెత్త వేర్వేరు డబ్బాల్లో వేయడం మంచిది. అలాగే తడి చెత్త వేసేటప్పుడు చెత్త డబ్బా అడుగున మందపాటి పేపర్ వేయడం వల్ల తేమను ఆ పేపర్ పీల్చుకుంటుంది. లేదంటే తమేతో కూడిన వ్యర్థాల్ని ఒక పేపర్‌లో మడిచి డస్ట్‌బిన్‌లో పడేసినా ఫలితం ఉంటుంది.

◆ తడి చెత్త కోసం కిచెన్ లోపంల కాకుండా బయట ఒక డస్ట్‌బిన్ ఏర్పాటుచేసుకోవడం మంచిది. ఇందులో తడిచెత్త, మాంసం తెచ్చిన కవర్లు.. వంటివి పడేస్తే వంటగదిలో దుర్వాసన రాకుండా జాగ్రత్తపడచ్చు.



◆ కాఫీ గింజలకు దుర్వాసనను పీల్చుకునే గుణం ఉంది. కాబట్టి చెత్తబుట్ట అమర్చుకునే క్యాబినెట్ మూలతో కాఫీ గింజలతో నింపిన బౌల్‌ని ఉంచితే ఫలితం ఉంటుంది.

◆.చెత్తను తొల గించిన ప్రతిసారీ డబ్బాను యాంటీ బ్యాక్టీరియల్ స్ప్రే, బ్లీచ్, వెనిగర్, డిస్-ఇన్ఫెక్టెంట్ ద్రావణాలతో శుభ్రం చేయాలి. ఆపై కాసేపు చెత్తడబ్బాను ఎండలో ఆరబెడితే ఇందులో ఏవైనా క్రిములుండే నశిస్తాయి.

◆. పిల్లులు, కుక్కల్ని పెంచుకునే వారి ఇళ్లలో క్యాట్ లిట్టర్స్ (పెట్ బెడ్డింగ్ మెటీరియల్) ఉంటాయి. ఈ మట్టిని కొద్దిగా తీసుకొని చెత్తడబ్బా అడుగున వేసినా దుర్వాసనవెలువడకుండా జాగ్రత్తపడచ్చుట.



◆ నిమ్మకాయల్ని స్లైసుల్లా కట్ చేసి చెత్తడబ్బా అడుగున వేయాలి. నిమ్మ సహజసిద్ధమైన క్లీనింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. దీనివల్ల కూడా అందులో నుంచి దుర్వాసన వెలువడకుండా ఉంటుంది. □

# టీనేజీ పిల్లల్లో దుబారా ..



ఖర్చు నెలా తగ్గిం చాలో తెలియక తల్లిదండ్రులు సత మతమవు **తారు.** ప్రతి తల్లీ చిన్నప్పటి నుంచే పిల్లలకు ఆర్థిక క్రమశిక్షణ అలవరచాలి అంటారు నిపుణులు. ఆదాయాన్ని బట్టే ఖర్చులుండాలన్న విషయం పెద్దవాళ్లకే కాదు, పిల్లలకూ తెలిసుండాలి. యుక్త వయసుకొచ్చేసరికి దీనిపై వారికి అవగాహన తేగలగాలి. మీరిచ్చే పాకెట్‌మనీ మొత్తం ఖర్చు చేయడానికి కాదన మొదటేచెప్పాలి. అందులో సగ భాగాన్ని పొదుపు చేసేలా ప్రోత్సహించాలి. దానివల్ల ప్రయోజనాలేంటో, అత్యవసరానికి అదెలా ఉపయోగపడుతుందో వివరించాలి. ఈ అలవాటు ఖర్చులపై నియంత్రణ కోల్పోకుండా చేస్తుంది.

**.. బాధ్యతలు తెలిసేలా...** ఇంటి ఆర్థిక వ్యవహారాల్లో పిల్లలను భాగస్వాములను చేయాలి. అద్దె, నిత్యావసర వస్తువులు, కరెంటు.. ఇలా నెలకయ్యే మొత్తం ఖర్చును వివరంగా పుస్తకంలో పొందుపరిచి పిల్లల కివ్వాలి. మీకొచ్చే ఆదాయం, నెలవారీ ఖర్చులు పోగా మీరు చేసిన పొందుపు గురించి వారిని లెక్కించమనండి. మీరు వాటినెలా సమన్వయం చేస్తున్నారో చెప్పండి. సెలవు రోజుల్లో సరిపడినంత నగదు వారి చేతికిచ్చి.. ఒక నెల బడ్జెట్ బాధ్యత అప్పగించండి. కుటుంబ అవసరాలు సహా ఆ నెలలో వచ్చేపుట్టిన రోజులు లేదా పండుగలకమయ్యే అదనపు ఖర్చును వారెలా సమన్వయం చేస్తారో చూడాలి. ఎక్కడైనా తడబడుతుంటే సూచనల్వండి. ఇవన్నీ సర్దుబాట్లు తెలిసేలా చేస్తాయి.

**ఆ గీత దాటకుండా..** స్కూల్, కాలేజీ తెరుస్తున్నప్పుడు దుస్తులు, బూట్లు వంటివి కొనడానికెళ్లేటప్పుడు ముందుగానే వారికి బడ్జెట్ ఇవ్వండి. అందులోనేఅవసరాలన్నీ తీరేలా ప్రణాళిక వేసుకోమనండి. లెక్క దాటేస్తే.. ఆ డబ్బుల్ని వారి పొదుపు నుంచి తీసుకోమంటే సరి. జాగ్రత్తగా ఉంటారు. తమ కోసం దాచుకెఉన్న నగదును వినియోగించాలంటే వారిలో నియంత్రణ మొదలవుతుంది. వారి వద్ద పొదుపు చేసిన నగదు లేకపోతే తిరిగి తీర్చమని చెప్పి అప్పుగా ఇవ్వాలి. దాన్నెలా తీర్చాలో చెప్పాలి. మనీ మేనేజ్‌మెంట్ నైపుణ్యాల అలవరుస్తాయవి. అంతేకాదు. వారు చేసే ప్రతి ఖర్చూ రాయమంటే సరి. పునఃపరిశీలించుకోవడం ఎలానో తెలుస్తుంది. □

# దేవుడు



ఆధ్యాత్మికం

దేవుడు

**దేవుడు** ఉన్నాడా, ఉంటే నాకు కనపడలేదే అని ప్రతివారు అనుకుంటారు. కొందరు నాకు ఆయన స్వరం వినిపించింది. ఒక వెలుగు నా గదిలో కాంతి పుంజం వలే నాకు అగుపించింది అని అంటువుంటారు. అది నీ భ్రమ అని కొందరు కొట్టిపారేస్తుంటారు. మేము చూశాం అని చెప్పినా, దేవుడిని నమ్మని కొంత మంది వాదిస్తూ ఉంటారు. అటువంటి వాళ్ల మనం నిజం చెప్పినా నమ్మరు. వాళ్లకు దేవుని క్రమ శిక్షణ తెలియదు. విపత్కర, ఆపత్కాల సమయాలలో వాళ్ల దేవున్ని వేడుకుంటారు. వాళ్లల్లో మార్పు తేవాలానేమో దేవుడు వెంటనే వారికి సహాయ పడతాడు. అప్పుడే నాస్తికులు దేవుడి గురించి లోతుగా తెలుసుకుంటారు. వారి జీవితంలో కూడా దేవుడు ఒక భాగమై పోతాడు. నువ్వు ఏ దైవాన్ని నమ్మినా, దేవా సహాయం చేయి అని ఓ చిన్న ప్రార్థన చేయి దేవుడు మంచుకందవలే కరిగిపోతాడు. అయితే ప్రార్థన నీ జీవితంలో ఒక భాగమై ఉండాలి. క్రమ క్రమంగా అది నీకు అలవాటు అయిపోతుంది. ప్రార్థనతో అన్ని సమస్యలు జయించవచ్చు. కష్టాలు నీకే కాకుండ, ఇతరులకు కూడా ఉండవచ్చు. వారి కోసం నీవు ప్రార్థన చేయి అనంతమైన ఫలం ఉంటుంది. నీ ప్రార్థనా ఫలం వలన వారి సమసనయలు గట్టెక్కి దేవుని పట్ల భక్తి భావం అలవడుతుంది.

- కనుమ ఎల్లారెడ్డి

# క్యాలీఫ్లవర్ పచ్చడి



**కావలసినవి :**
క్యాలీఫ్లవర్ పువ్వులు- కప్పు, ఉప్పు-తగినంత, కారం-నాలుగు చెంచాలు, ఆవపిండి-చెంచా, నిమ్మరసం-రంఎడు చెంచాలు, నువ్వులనూనె-ఆరగ్లాసు, మెంతి పిండి-చెంచా, ఇంగువ, పసుపు-చిటికెడు చొప్పున.

**తయారీ :** ఒక పాత్రలో క్యాలీఫ్లవర్ పువ్వులు తప్ప మిగిలిన పదార్థాలన్నీ తీసుకుని అన్నింటినీ బాగా కలపాలి. తరవాత కడిగి తడి పూర్తిగా ఆరిన క్యాలీఫ్లవర్ పువ్వులు వేయాలి. ఇందులో ఇంగువ ఉంటుంది కాబట్టి.. అదనం గా తాలింపు వేయాల్సి అవసరం లేదు. □

# అమ్మాయిలూ ఇవి పాటిస్తున్నారా?

చదువు, ఇతర వ్యక్తిగత పనుల హడావిడిలో పడిపోయి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకపోతే ఇటు శారీరకంగా, అటు మానసికంగా వివిధ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. పైగా ఈ వేసవిలో నీటి ప్రభావం ఇంకాస్త ఎక్కువ ఉంటుంది. ఈ క్రమంలో కొన్ని టిప్స్ ఫాలో అయితే వేసవిలోనూ ఆరోగ్యంగా, ఉత్సాహంగా గడిపేయచ్చు. మరి అవేంటో చూద్దాం..



**ఆ నొప్పికి దూరంగా..** నెలసరి సమయంలో చాలామంది కడుపునొప్పి, నడుంనొప్పి, ఒత్తిడి, చికాకు, ఇలా పలు రకాల సమస్యలతో సతతమవుతుంటారు. అలాగని నీరస పడిపోతారు నడవవడం,పరిగెత్తడం, ఆటలాడడం. వంటి వాటికీ ప్రాధాన్యమివ్వాలి. తద్వారా ఈ నొప్పుల నుంచి కాస్త ఉపశమనం పొందచ్చు. ఉత్సాంగానూ గడిపేయచ్చు. అలాగే ఎముకలు, వెన్నెముక, కండరాలు.. దృఢంగా మారడానికి ఇవి చక్కగా ఉపయోగపడతాయి.

**. మచ్చలేని చర్మానికి...** వేసవి వచ్చిందంటే చాలామంది



చల్లటి పానీయాల్ని ఆశ్రయిస్తుంటారు. ఇందులోనూ ముఖ్యంగా బయటికి వెళ్లినప్పుడైతే ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందడానికి కూల్‌డ్రింక్స్ ఎక్కువగా తాగుతుంటారు. కానీ ఇవి శరీరానికి అస్సలు మంచివి కావు. కాబట్టి ఇంట్లో తయారు చేసుకొనే మజ్జిగ, పండ్ల రసాలు తాగడం ఇటు ఆరోగ్యానికి, అటు చర్మ ఆరోగ్యానకీ ఎంతో మంచిది. వీటితోపాటు కోకమ్ షర్బత్, ఆమ్ పన్నా, బెల్ షర్బతర్ వంటివి ఎక్కువగా తాగాలి. ఇవన్నీ శరీరంలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందేందుకు సహాయపడతాయి. అలాగే చక్కటి పోషణనందించి మచ్చలేని చర్మాన్ని సొంతం చేస్తాయి.

**లేటుగా వద్దు..** చక్కటి ఆరోగ్యాన్ని, సౌందర్యాన్ని సొంతం చేసుకోవాలంటే తగినంత నిద్ర కూడా ఎంతో అవసరం. కాబట్టి ఎలాంటి ఒత్తిడి లేకుండా కంటి నిండా నిద్రపోవాలి.



ఈ క్రమంలో ఎప్పుడూ లేట్ నైట్ పార్టీలంటూ నిద్రను త్యాగం చేయకుండా రోజూ రాత్రి పూట వీలైనంత త్వరగా పడుకోవాలి. దీనివల్ల హార్మోన్ల స్థాయులు అదుపులో ఉంటాయి. అలాగే మెదడు పనితీరు మరింతగా మెరుగుపడుతుంది. రోజూ కనీసం ఎనిమిది గంటలు నిద్రకు కేటాయించడం వల్ల ఒత్తిళ్లు, ఆందోళనలకు దూరంగా ఉండచ్చు. తద్వారా ఇటు శారీరకంగా, అటు మానసికంగా ఆరోగ్యంగా, దృఢంగా ఉండచ్చు. బరువునూ అదుపులో ఉంచుకోవచ్చు. □

# నేడు ప్లే ఆఫ్స్ రేస్

## నైట్ రైడర్స్‌తో సన్ రైజర్స్ ఢీ

## 22న రాజస్థాన్‌తో బెంగళూరు ఎలిమినేటర్ మ్యాచ్

## చివరి దశకు చేరుకున్న ఐపిఎల్, 17వ సీజన్




**ఢిల్లీ:** ఆద్యాంతం ఉత్కంఠ భరితంగా, ఊహించిన పరిణామాలతో, కొత్త రికార్డులతో కొనసాగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17 చివరి దశకు చేరుకుంది. ఇప్పటి వరకూ ప్లే ఆఫ్స్‌కు వచ్చే జట్లలో పూర్తి స్పష్టత రాకున్నా, దానికి వర్షం చెక్ పెట్టింది. ఐపీఎల్‌లో చివరి లీగ్ దశ మ్యాచ్ ఆదివారం వర్షం కారణంగా రద్దయింది. ఈ వర్షం రాజస్థాన్ రాయల్స్‌ను ముంచగా, సన్ రైజర్స్ హైదరాబాద్‌ను మురిపించింది. దీంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజనులో ప్లే ఆఫ్స్‌లో తలపడే ప్రత్యర్థ టీములు ఎవరో తేలిపోయింది. గువహటి వేదికగా జరగాల్సిన కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ వర్షంతో తుడిచిపెట్టుకుపోయింది. వాస్తవానికి వర్షంతో టాస్ ఆలస్యమైంది. కానీ వాన తగ్గినట్లు కనిపించడంతో అంపైర్లు ఏడు ఓవర్ల మ్యాచ్ ఆడించాలని నిర్ణయించారు. దీంతో టాస్ కూడా వేశారు. టాస్ గెలిచి కోల్‌కతా నైట్ రైడర్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అయితే మరికాసేపట్లో మ్యాచ్ ప్రారంభం అవుతుందనగా, మరోసారి వర్షం మొదలైంది, ఇక చేసేదేం లేక మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. ఫలితంగా ఇరు జట్లకూ చెరో పాయింట్ కేటాయించారు. ఈ మ్యాచ్ ఫలితంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024లో టాప్ 4 జట్ల స్థానాలు ఖరారయ్యాయి. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 9 విజయాలతో కోల్‌కతా నైట్ రైడర్స్ ఖాతాలో 20 పాయింట్లు చేరడంతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్‌తో పాటు, 17 పాయింట్లు కలిగి ఉన్న రాజస్థాన్ రాయల్స్ నెట్ రన్ రేట్ తక్కువగా ఉన్న కారణంగా మూడో స్థానానికి పడిపోయింది. దీంతో సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్ క్వాలిఫయర్-1కు అర్హత సాధించింది. ఈ నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ దశ మ్యాచ్‌లు ఆదివారంతో ముగియగా, ప్లే ఆఫ్స్ రేసు ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ తొలి క్వాలిఫయర్ మ్యాచ్‌లో కోలకతా నైట్ రైడర్స్ జట్టుతో సన్ రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. అలాగే ఈ నెల 22వ తేదీన జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఢీ కొట్టనుంది. క్వాలిఫయర్-1లో ఓడిన, ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టుకు మధ్య ఈ నెల 24న క్వాలిఫయర్-2 జరగనుంది. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది. క్వాలిఫయర్-2లో విజయం సాధించిన జట్టు మరో ఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంటుంది. ఈ నెల వాటి మధ్య 26న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. కాగా క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ మ్యాచ్‌లు గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా, క్వాలిఫయర్-2, ఫైనల్ మ్యాచ్‌లు చెన్నైలోని చెపాక్ మైదానంలో జరగనున్నాయి.



## వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ అథ్లెట్ నిషాద్‌కు సిల్వర్

**ఢిల్లీ:** వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఇండియా పారా అథ్లెట్ నిషాద్ కుమార్ సిల్వర్ మెడల్ గెలిచాడు. జపాన్‌లోని కోబెలో జరిగిన మెన్స్ టీ-47 హైజంప్‌లో నిషాద్ 1.99 మీటర్ల ఎత్తును క్లియర్ చేసి రెండో ప్లేస్‌లో నిలిచాడు. 2.05 మీటర్ల ఎత్తును అధిగమించిన అమెరికాకు చెందిన రోడెరిక్ టౌన్సెండ్‌కు గోల్డ్ మెడల్ దక్కింది. ఇక ఇండియాకే చెందిన రామ్ పాల్ 1.90 మీటర్లతో 6వ స్థానంలో నిలిచాడు. కాగా విమెన్స్ టీ-35లోని 200 మీటర్ల ఫైనల్లో ప్రీతి పాల్ 30.49 సెకన్ల టైమింగ్‌తో మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్‌ను సొంతం చేసుకుంది. దీప్తి జీవాంజి విమెన్స్ టీ-20లోని 400 మీటర్ల ఫైనల్‌కు అర్హత సాధించింది. హీట్స్‌లో దీప్తి 56.18 సెకన్ల టైమింగ్‌తో లక్ష్యాన్ని చేరింది. ఓవరాల్‌గా ఓ సిల్వర్, బ్రాంజ్ మెడల్‌తో ఇండియా 29వ ప్లేస్‌లో ఉంది.

# ఒకప్పటి హీరో నేడు జీరో

## నిరుడు గుజరాత్ విలన్, ఇప్పుడు బెంగళూరు హీరో



**ఢిల్లీ:** క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. ఒక మ్యాచ్‌లో హీరో ట్యాగ్ కొట్టిన వాళ్లు, జీరో అనిపించుకునే వాళ్లు ఇప్పుడు రివర్స్ అవుతోంది. అయితే ఒక్కసారి జీరో ముద్ర పడ్డాక హీరో అనిపించుకోవడం ఎంతో కష్టం. కానీ తమ శక్తిని నమ్ముకుని మ్యాచ్ విన్నర్లుగా నిలిచిన వాళ్ల జాబితాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు యువ పేసర్ యశ్ దయాల్ చేరాడు. చిన్నస్వామి స్టేడియంలో ఈ కుర్ర పేసర్ ఆఖరి ఓవర్లో ఒత్తిడిని అధిగమించి లెజెండ్ ఎంఎస్ ధోనీని ఔట్ చేసి 7 పరుగులే ఇచ్చి బెంగుళూరు ప్లే ఆఫ్స్‌కు చేర్చాడు. ఐపీఎల్ 16వ సీజన్‌లో కోల్‌కతా చిచ్చర పిడుగు రింకూ సింగ్ ఊచకోత నుండి తేరుకున్న దయాల్ ఈ ఏడాది సంచలన బౌలింగ్‌తో చెన్నై ప్లే ఆఫ్స్ ఆశలపై నీళ్లు చట్లాడు. అంతే అతడికి అందరూ హీరో అంటూ ఆకాశానికి ఎత్తేస్తున్నారు. రింకూ సైతం దయాల్‌ను అభినందిస్తూ దేవుడు ప్లాన్ చేసిన బేబీ అని పోస్ట్ పెట్టాడు. కాగా 16వ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఆడిన దయాల్ జీవితంలో అది మరచిపోలేని రోజు. కోల్‌కతా నైట్ రైడర్స్‌పై ఆఖరి ఓవర్ తన కెరీర్‌ను ప్రశ్నార్థకం చేస్తుందని అతడు ఎప్పుడూ అనుకొని ఉండడు. కోల్‌కతా నైట్ రైడర్స్ విజయానికి 25 రన్స్ అవసరమైన వేళ హిట్టర్ రింకూ సింగ్ అతడి ఓవర్లో వరుసగా 5 సిక్సర్లు బాదాడు. అంతే స్టేడియం అంతా రింకూ నినాదాలతో మార్మోగిపోయింది. కోల్‌కతా ప్లేయర్లు విజయతాండవం చేస్తున్న ఆ క్షణం దయాల్ ఉన్న చోటనే కూలబడి రెండు చెవులు మూసుకున్నాడు. ప్రపంచంలో ఏ బౌలర్‌కు ఇలాంటి రోజు రాకూడదనే బాధలో ఉన్న దయాల్ ఇక పనికి రాడని గుజరాత్ అతడిని వదలించుకుంది. అయితే తన శక్తిని నమ్ముకున్న దయాల్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు అక్కున చేర్చుకుంది. ఆ యంగ్ పేసర్‌పై ఎంతో నమ్మకం ఉంచింది. బెంగుళూరు ఫ్రాంచైజీ నమ్మకాన్ని నిలబెడుతూ దయాల్ తానెంటో చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌తో ప్రపంచానికి చాటాడు. 219 పరుగుల ఛేదనలో చెన్నై ప్లే ఆఫ్స్ చేరాలంటే 201 కొడితే సరిపోతుంది. ఆఖరి ఓవర్ వేసేందుకు బంతి అందుకున్న దయాల్ ఈ సారి తన టైమ్ అనుకున్నాడు. తొలి బంతిని ధోనీ సిక్సర్‌గా మలవడంతో మరో 11 పరులు చేస్తే చాలు బెంగుళూరు ఇంటికి వెళ్లడం ఖాయం. అంత ఒత్తిడి లోనూ ఈ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ఏ పొరపాటు చేయకుండా వ్యూహాత్మకంగా స్లో బాల్‌తో ధోనీని పెవిలియన్ పంపాడు. అంతే ఆ దెబ్బతో బెంగుళూరు ఊపిరి పీల్చుకుంది.

ఆ తర్వాత 4 బంతుల్లో రవీంద్ర జడేజా ఒక్క రన్ తీయలేకపోయాడు. ఇంకే ముంది నేను మ్యాచ్ విన్నర్‌ను అంటూ దయాల్ స్టేడియంలోనే ఉద్వేగభరింతో ఒక్కసారిగా సింహనాదం చేశాడు. తన సంచలన బౌలింగ్ ప్రదర్శనతో జట్టును గెలిపించిన దయాల్‌కు కెప్టెన్ డూప్లేసిస్ మర్చిపోలేని కానుక ఇచ్చాడు. తనకు వచ్చిన ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును దయాల్‌కు అంకితం చేశాడు.



## దక్షిణాఫ్రికా సిరీస్‌కు వెస్టిండీస్ ద్వితీయ శ్రేణి జట్టు

**ఢిల్లీ:** సొంత గడ్డపై జరగనున్న మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ కోసం క్రికెట్ వెస్టిండీస్ 15 మంది ఆటగాళ్లతో కూడిన జట్టును ప్రకటించింది. వరల్డ్ కప్‌కు ముందు ఇరు జట్లు ఆడుతున్న చివరి సిరీస్. విండీస్‌లోనే వరల్డ్ కప్ జరుగనుండడంతో ప్లేయర్లకు ఈ సిరీస్ ప్రాక్టీస్‌గా ఉపయోగపడుతుందని భావించిన వెస్టిండీస్ కీలక నిర్ణయం తీసుకుంది. స్టార్ ప్లేయర్లుకు రెస్ట్ ఇచ్చి, ద్వితీయ శ్రేణి జట్టును పంపనుంది. ప్రస్తుతం వెస్టిండీస్ స్టార్ ప్లేయర్లు రస్సెల్, హెట్ మేయర్, కెప్టెన్‌రోవ్ మన్ పావెల్ ఐపీఎల్‌లో ప్లే ఆఫ్ మ్యాచ్‌లు ఆడుతుండడంతో వెస్టిండీస్ క్రికెట్ బోర్డు వారి నిర్ణయాన్ని గౌరవించింది. ఈ జట్టుకు బ్రాడం కింగ్ కెప్టెన్సీ చేయనున్నాడు. హోప్, పూరన్, అల్జారీ జోసెఫ్ లాంటి స్టార్ ప్లేయర్లకు రెస్ట్ ఇచ్చారు. అంతకు ముందు క్రికెట్ సౌత్ ఆఫ్రికా సైతం విండీస్ టూరుకు ద్వితీయ శ్రేణి జట్టును ఎంపిక చేసింది. మార్క్రంకు రెస్ ఇవ్వడంతో రాస్సీ వాన్ డెర్ డుస్సెన్ ప్రొటీస్ జట్టు కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఈ జట్టులో ముగ్గురు స్టార్ ప్లేయర్లు డికాక్, నోకియా, కొయెట్జ్‌ను సెలక్ట్ చేసింది. కెప్టెన్ మార్క్రామ్, డేవిడ్ మిల్లర్, కగిసో రబాడ, ట్రిస్టన్ స్టబ్స్, హెన్రిచ్ క్లాసెన్, కేశవ్ మహారాజ్, మార్కో జాన్సెన్ లాంటటి స్టార్ ప్లేయర్లు ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండరు.

# వాణిజ్యం

## రిలయన్స్ చేతికి డిస్నీ స్టార్ ఇండియా

**ముంబై, మే 20:** 2016లో టెలికం వ్యాపారంలోకి అడుగుపెట్టిన ముఖేష్ అంబానీ రిలయన్స్ జియో అతిపెద్ద మ్యాజిక్ చేసింది. మార్కెట్లోకి ఇతర వ్యాపారులు కనుమరుగయ్యేలా చేసింది. ఉచితాలతో ఆకట్టుకుని కస్టమర్లను సముపార్జించింది. అయితే ప్రస్తుతం కంపెనీ ఇదే స్టాటజీనికి మీడియా వ్యాపారంలోనూ కొనసాగిస్తోంది. జియో దెబ్బకు ప్రపంచ దిగ్గజ సంస్థ డిస్నీ కూడా తన వ్యాపారాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితికి దిగజారింది. చాలాకాలంగా రిలయన్స్ మీడియా విభాగం వయాకామ్ 18, అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ మధ్య కొనుగోలుకు సంబంధించి చర్చలు కొనసాగు తున్న విషయం విదితమే. తాజాగా ఈ ఒప్పందానికి నేషనల్ లా ట్రిబ్యునల్ ముంబై శాఖ నుంచి కీలక అనుమతులు లభించాయి. దీంతో రిలయన్స్ వయాకామ్ 18, వాల్ట్ డిస్నీ స్టార్ ఇండియా కలయికకు పూర్తి స్థాయిలో లైన్ క్లియర్ అయింది. విలీన పథకానికి ఆమోదంపొందేందుకు వారి సురక్షితమైన, అసురక్షిత రుణదాతలతో సమావేశాలు నిర్వ హించమని కోరింది. విలీన ప్రక్రియ రెండు దశల్లో కొనసాగనుంది. మొదటగా వయాకామ్ 18 ఆస్తులను డిజిటల్ 18కి బదలాయింపు జరుగుతుంది. దీని తర్వాత వీటిని స్టార్ ఇండియా కోసం డీమెర్జర్ చేయబడతాయి. దీని తర్వాత ఏర్పడే కొత్త సంస్థకు ఏకంగా దేశంలో 100 టివి ఛానల్స్, రెండు స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు ఉండనున్నాయి. ప్రస్తుతం డిస్నీ ప్లస్ హాట్ స్టార్, జియో సినిమాలకు దాదాపు 750 మిలియన్ల మంది కస్టమర్లు ఉన్నారు. మెర్జర్ తర్వాత సంయుక్తంగా ఏర్పడే సంస్థ మార్కెట్ విలువ 70,352 కోట్ల రూపాయలు లేదా 8.5బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. కొత్తగా ఏర్పడే మీడియా దిగ్గజ సంస్థకు నీతా అంబానీ చైర్ పర్సన్, ఉదయ్ శంకర్ వైస్ చైర్ పర్సన్‌గా వ్యవహరించనున్నారు.




## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మే 20:** అంతర్జాతీయంగా అనేక కారణాలతో సోమవారం కూడా పసిడి ధరలు విపరీతమైన పెరుగుదలను నమోదు చేశాయి. వాస్తవానికి అమెరికా ఫెడ్ వడ్డీరేట్లపై సానుకూల సంకేతాలతో పాటు ఇతర కారణాలతో అక్షయ తృతీయ తర్వాత గోల్డ్ ధరలు మళ్లీ తిరిగి పుంజుకున్నాయి. వీటిని చూసి సామాన్యులు నోరెళ్లబెడుతున్నారు. ఇదే క్రమంలో వెండి ధర కేజీకి రూ.లక్ష మార్కును దాటింది. ఈక్రమంలో 22 క్యారెట్ల పసిడి ధర క్రితం ముగింపుతో పోలిస్తే సోమవారం 100 గ్రాములకు రూ.5వేలు పెరుగుదలను నమోదు చేసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో రిటైల్ విక్రయ ధరలు గ్రాముకు చెన్నైలో రూ.6,900, ముంబైలో రూ.6,890, ఢిల్లీ,



రూ6,905, కోల్‌కతాలో రూ.6,890, బెంగళూరులో రూ.6,8,90, కేరళలోరూ.6,890, పుణెలో రూ.6,890, జైపూర్‌లో రూ.6,905, సూరత్‌లో రూ.6,895, నాసిక్‌లో రూ.6,893, అయోధ్యలో రూ.6,905, బళ్లారిలో రూ.6,890, గురుగావ్‌లో రూ.6,905, నోయిడాలోరూ.6,950 వద్ద కొనసాగాయి. ఇదేక్రమంలో 24 క్యారెట్ల పసిడి ధరలు 100 గ్రాముల కు రూ.5,400 పెరుగుదలను నమోదు చేశాయి. దీంతో ప్రధాన నగరాల్లో గ్రాములకు రిటైల్ విక్రయ ధరలు చెన్నైలో రూ.7,528, ముంబైలో రూ.7,516,ఢిల్లీలో రూ.7,531, కోల్‌కతాలో రూ.7,516, బెంగళూరులో రూ.7,521,నాసిక్‌లోరూ.7,519, అయోధ్యలో రూ.7,531, బళ్లారిలో రూ.7,516,గురుగావ్‌లో రూ.7,531, నోయిడాలో రూ.7,531 వద్ద ఉన్నాయి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ,విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22క్యారెట్ల గ్రాము బంగారం రూ.6,890గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూ.7,516గా ఉంది. అలాగే వెండి ధర కేజీకి రూ.3,500 పెరిగి రూ.1,01,000 వద్ద కొనసాగింది.

## స్టాక్ మార్కెట్లకు పోలింగ్ సెలవు




**ముంబయి, మే 20:** ఐదో విడత సార్వత్రిక ఎన్నికలు జరుగుతుండటంతో బాంబే స్టాక్‌ఎక్ఛేంజీ, నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీలు మూతపడ్డాయి. మహారాష్ట్రలో ఆరు స్థానాలకు సోమవారం పోలింగ్ జరిగింది. దీనితో ఆర్థికరంగం వైపు నుంచి కూడా ఓటర్లు పాల్గొంటున్నందున ట్రేడింగ్‌ను సోమవారం నిలిపివేసారు. మంగళవారం మళ్లీ ట్రేడింగ్ పునరుద్ధరణ జరుగుతుందని సెన్సెక్స్, నిఫ్టీ ఎక్ఛేంజి అధికారులు ప్రకటించారు. అలాగే వచ్చే జూన్ 17వ తేదీ బక్రీద్ సందర్భంగా కూడా శెలవు ఉంటుందని ప్రకటించారు.

ముంబయి నార్త్, ముంబయి వాయవ్యం, ముంబయి ఈశాన్యం, ముంబయి సౌత్, ముంబయి దక్షిణమధ్య స్థానం, ఉత్తర మధ్య స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఇతర నియోజకవర్గాలు ఐదోదశలో ధూలే, దిండోరి, నాసిక్, కల్యాణ్, పాల్ఘర్, భివాండి, థాణెలున్నాయి. గత శనివారం స్టాక్ ఎక్ఛేంజీలు ఒక ప్రత్యేక సెషన్ కూడా నిర్వహించాయి. బిఎస్ఇ 73,959 పాయింట్ల వద్ద మూతపడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 22,052 పాయింట్ల వద్ద స్థిరపడింది. నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్, టాటా మోటార్స్, హిందాల్కో, ఒఎన్‌జిసి, దివిస్‌ల్యాబ్, టిసిఎస్‌ల షేర్లు పెరిగాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు భారత్ మార్కెట్లనుంచి తమతమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. అయినా కూడా దేశీ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా పెట్టుబడులు పెడుతున్నారు. వచ్చేనెల 4వ తేదీ తర్వాత మార్కెట్లు మళ్లీ ఒక్కసారిగా పుంజుకుంటాయని మార్కెట్ నిపుణులు అజయ్‌బగ్గా తెలిపారు. భారత్ మార్కెట్లలో విదేశీ ఇన్వెస్టర్లు పదిరోజుల్లోనే 28,242 కోట్లు విత్‌డ్రా చేసుకున్నారు.

## ఫలితాల తర్వాత స్టాక్ మార్కెట్లలపై మోడీ కామెంట్స్

**న్యూఢిల్లీ, మే 20:** గతంలో ఎన్నడూ లేని విధంగా రాజకీయ నాయకులు ఈ సారి ఎన్నికల వేళ స్టాక్ మార్కెట్లపై కామెంట్స్ చేస్తున్నారు. గతవారంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, హోం మంత్రి అమిత్ షా స్టాక్ మార్కెట్లలో ఆందోళనలపై స్పందించారు. విదేశీ ఇన్వెస్టర్లు భారతీయ స్టాక్ మార్కెట్లను వీడుతున్న వేళ వారి వ్యాఖ్యలు వచ్చాయి. ఎన్నికల ఫలితాలపై దేశీయ స్టాక్ మార్కెట్లలోని విశ్లేషకులు గందరగోళంలో ఉన్నప్పటికీ, దలాల్ స్ట్రీట్‌లోని ఒడుదుడుకులను ప్రధాని మోడీ పెద్దగా పట్టించుకోలేదు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మోడీ ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదలైన తర్వాత స్టాక్ మార్కెట్లుఎటువైపు మళ్లుతాయనే అంశంపై తన అంచనాలను వెల్లడించారు. దీనికి ముందు ఇతర మంత్రులు కూడా దీనిపై తమ స్పందనలు వెల్లడించిన విషయం విదితమే. ఎన్నికల ఫలితాల రోజున దేశీయ స్టాక్ మార్కెట్లు తమ పాత రికార్డులన్నింటిని బ్రేక్ చేస్తాయని మోడీ పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు విడుదలైన ఒక వారం తర్వాత భారతీయ స్టాక్ మార్కెట్ రికార్డు స్థాయిలను తాకుతుందని పేర్కొన్నారు.

ఈ భారీ తాకిడితో స్టాక్ మార్కెట్ ప్రోగ్రామర్లు అలసిపోతారని మోడీ చెప్పారు. తమ ప్రభుత్వం గరిష్టంగా ఆర్థిక సంస్కరణలు చేపట్టిందని, ఎంట్రప్రెన్యూర్ షిప్ విధానం మన ఆర్థిక వ్యవస్థకు భారీ ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. దశాబ్దకాల పాలనలో మార్కెట్లు 25వేల స్థాయి నుంచి 75వేల స్థాయికి చేరుకున్నాయని మోడీ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ క్రమంలో



సాధారణ పౌరులు దేశీయ స్టాక్ మార్కెట్లలో ఎంత పెట్టుబడులు పెడితే ఆర్థిక వ్యవస్థ మరింత పుంజుకుంటుందని అన్నారు. గతంలో ప్రభుత్వ కంపెనీల షేర్లు పడిపోయేవని, కానీ ఇప్పుడు మాత్రం స్టాక్ మార్కెట్లో వాటి విలువ చాలా రెట్లు పెరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు.

## వచ్చే నెల నుంచి గూగుల్ పే సేవలు బంద్!

**ముంబై, మే 20:** ప్రస్తుతం డిజిటల్ చెల్లింపు విధానం అనేది విపరీతంగా పెరిగిపోయింది. స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ ఫోన్ పే, గూగుల్ పే వాడుతున్నారు. ఏ చిన్న అవసరానికైనా వీటినే ఉపయోగిస్తున్నారు. రోజు రోజుకు ఈ ఫోన్ పే, గూగుల్ పే వాడే వారి సంఖ్య విపరీతంగా పెరిగిపోతుంది. మరీ ముఖ్యంగా మొదట్లో గుగూల్ పే స్క్రాచ్ కార్డులో క్యాష్ బ్యాక్ ఆఫర్ పెట్టి అందరినీ ఆకర్షించింది. ఇక ప్రస్తుతం స్క్రాచ్ కార్డులో ఓచర్స్, క్యాష్ బ్యాక్ లాంటివి వస్తుంటాయి. దీంతో దీనికి ఎట్రాక్ట్ అయిపోయి చాలా మంది గూగుల్ పే ను వాడుతున్నారు. అయితే ఈ గూగుల్ పే వాడే వినియోగదారులకు బిగ్ షాక్ తగలనుంది. జూన్ 4 నుంచి గూగుల్ పేను మూసి వేయబోతున్నట్లు ఆ సంస్థనే స్వయంగా తెలిపింది. కాగాదీనిని ఏయే దేశాలుమూడు వేయబోతున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. భారత్, సింగపూర్‌లో మాత్రమే పని చేస్తాయి. అమెరికాలో దీని సేవలు నిలిపి వేయబోతున్నట్లు గూగుల్‌తెలిపింది. కంపెనీప్రకారం వినియోగదారులందరూ గూగుల్ వాలెట్‌కి బదిలీ చేయబడుతారు. అందువల్ల గూగుల్ పే సేవలు బంద్ కానున్నాయి. గూగుల్ వాలెట్‌ను ప్రమోట్ చేసేందుకే కంపెనీఇలాంటి చర్య తీసుకుందని భావిస్తున్నారు. దాదాపు 180 దేశాల్లో గూగుల్ పేని గూగుల్ వ్యాలెట్ భర్తీ చేసిందని కంపెనీ తన బ్లాగ్‌లో పేర్కొంది.




## కేంద్రానికి ఆర్‌బిఐ రూ.లక్ష కోట్ల డివిడెండ్..

**న్యూఢిల్లీ, మే 20:** ఈ యేడాది రిజర్వ్ బ్యాంకు ప్రభుత్వానికి రూ.లక్ష కోట్లు డివిడెంట్ రూపంలో అందించనున్నట్లు అంచనాలు చెబుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ ప్రణాళికలకు ఇది కీలకమైనది. వాస్త వానికి గడచిన ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ డివిడెండ్ రూపంలో కేంద్ర ప్రభుత్వా నికి ఏకంగా రూ.87,416 కోట్లను ఇచ్చింది. ఇది ఆపరేటింగ్ ఖర్చులు, నిబంధనలను లెక్కించిన తర్వాత అంచనా వేసిన డివిడెండ్ ఆర్‌బిఐ బ్యాలెన్స్ షీట్ మిగులుపై ఆధారపడి ఉంటుంది. ఈ యేడాది అధిక ఆదాయానికి యుఎస్ ఫెడ్ రేట్ల పెంపుతో విదేశీ మారకపు ఆస్తులపై పెరిగిన వడ్డీ ఆదాయం దోహదపడనుంది. ఈ యేడాది మే చివరి నాటికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వార్షిక నివేదికప్రకారం 2023లో భారతదేశ బ్యాంకింగ్ రెగ్యులేటర్ మొత్తం ఆదాయం రూ.2.3 లక్షల కోట్లుగా ఉంది. ఈ సంఖ్య గతేడాది బడ్జెట్‌లో 5శాతానికిపైగాఉంది. అయితే ఇంత భారీస్థాయి



లో ఆర్‌బిఐ ఆదాయం ఎక్కడి నుంచి సంపాదిస్తుందని చాలా మందిలో ఉన్న అనుమానం. కరెన్సీ ముద్రణ, కరెన్సీ ధర నియంత్రణ వంటివి ఉన్నాయి. ఇక్కడ ఆర్‌బిఐ ఆదాయానికి మూలం కరెన్సీ ముద్రణ ద్వారా వచ్చే లాభం. ఆ కరెన్సీ విలువ కరెన్సీని ముద్రించడానికి ఆర్‌బిఐ ఖర్చు చేసే దానికంటే చాలా ఎక్కువ. అంటే ప్రింటింగ్ ఖర్చుకు ఎంత ఎక్కువ విలువ జోడించబడితే అంత లాభం. దీనికి తోడు దేశంలోని వాణిజ్య బ్యాంకులకు ఆర్‌బిఐ రుణాలను అందిస్తుంటుంది. అలాగే ఆర్‌బిఐ విదేశీ మారక నిల్వలు ఆదాయాన్ని ఆర్జించే విదేశీ ఆస్తులను కలిగి ఉంటాయి. ఆర్‌బిఐ బ్యాలెన్స్ షీట్‌లో 70శాతం విదేశీ కరెన్సీ ఆస్తుల రూపంలో ఉండగా, 20శాతం ప్రభుత్వ బాండ్ల రూపంలో ఉన్నాయి. ఈ సెక్యూరిటీల నుంచి ఆర్‌బిఐకి వచ్చే వడ్డీ ఆదాయం రూ.1.5 లక్షల కోట్ల నుంచి రూ.1.7 లక్షల కోట్ల మధ్య ఉండవచ్చని నివేదిక అంచనా వేసింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.